ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 27 మార్చి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 10 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్ ..



# ఉప ఎన్నికలు రావు



-బీఆర్ఎస్ హయాంలో రానివి ఇప్పుడెలా వస్తాయి?..
-అప్పుడున్న రాజ్యాంగమే ఇప్పుడుంది
-బెట్టింగ్ యాప్‌లు, ఆన్‌లైన్ గేమ్‌లపై కఠిన చర్యలు.. వాటి నిరోధానికి సిట్
-పెట్టుబడులను అడ్డుకునేందుకు యత్నిస్తున్నారు.. వారి పోటీ తలనొప్పిగా మారింది
-గచ్చిబౌలిలో ఓ వ్యక్తికి గతంలో ఇచ్చిన భూమిని సుప్రీంలో గెలిచి స్వాధీనం చేసుకున్నాం
-శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు
-ఉపాధ్యాయులతో కొట్లాడే శక్తి నాకు లేదు
-వ్యవస్థ బలోపేతానికి సహకరించాలి: సీఎం

**హైదరాబాద్, మార్చి 26 (అక్షరం న్యూస్):** రాష్ట్రంలో ఉప ఎన్నికలు వచ్చే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలెవరూ ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వచ్చే వారమే రాష్ట్రంలో ఉప ఎన్నికలు వస్తాయంటూ బీఆర్ఎస్ నేతలు ఊదరగొడుతున్నారని, కానీ.. ఎట్టి పరిస్థితుల్లోనూ రావని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో ఉన్న రాజ్యాంగమే ఇప్పుడు కూడా ఉందని, స్పీకర్ వ్యవస్థ, చట్టం అవే ఉన్నాయని, ఏవీ మారలేదని గుర్తు చేశారు. అలాంటిది.. బీఆర్ఎస్ హయాంలో పార్టీలు మారిన నేతల విషయంలో రాని ఉప ఎన్నికలు ఇప్పుడెలా వస్తాయని ప్రశ్నించారు. బుధవారం శాసనసభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇక బెట్టింగ్ యాప్‌లు, ఆన్‌లైన్ గేమ్‌లపై కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని సీఎం తెలిపారు. వీటి నిరోధానికి, నిషేధానికి ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఆన్‌లైన్ బెట్టింగ్, ఆన్‌లైన్ రమ్మీలకు ప్రచారం చేసినా, నిర్వహించినా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు. బీఆర్ఎస్ హయాంలో ఆన్‌లైన్ గేమ్స్ నిషేధానికి చట్టం చేసినప్పటికీ.. అమల్లో తీవ్ర నిర్లక్ష్యం జరిగిందని ఆరోపించారు. గుట్కా వంటి నిషేధిత పదార్థాల సరఫరా పెరిగిందన్నారు. గత చట్టంలో ఇటువంటి కేసులకు రెండేళ్ల వరకే జైలుశిక్ష ఉందని, దానిని సవరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఆన్‌లైన్ రమ్మీ, గేమ్స్‌కు ప్రచారం కల్పించిన వారిని విచారించామని తెలిపారు. అయితే కేవలం ప్రచారం కల్పించిన వారిని విచారించడం వల్ల సమస్య పరిష్కారం కాదని, అందుకే సిట్‌ను ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. ఆన్‌లైన్ బెట్టింగ్, నేరాల్లో ఏ రకమైన భాగస్వామ్యం ఉన్నా

# భద్రాచలంలో కుప్పకూలిన ఆరంతస్తుల భవనం

-శిథిలాల కింద ఇద్దరు మేస్త్రీలు.. పలువురు కూలీలూ ఉండే అవకాశం?
-కొనసాగుతున్న సహాయక చర్యలు.. కాపాడాలంటూ ఓ మేస్త్రీ ఆర్తనాదాలు
-స్లాబ్‌కు రంధ్రం చేసి ఆక్సిజన్, నీరు.. పర్యవేక్షిస్తున్న కలెక్టర్, అధికారులు
-పాత భవనంపై సామర్థ్యానికి మించి ఐదంతస్తుల నిర్మాణం వల్లే ప్రమాదం
-పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయిన భవన యజమాని!



భద్రాచలం మార్చి 26 (అక్షరం న్యూస్): భద్రాచలంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. నిర్మాణంలో ఉన్న ఓ ఆరు అంతస్తుల భవనం నిట్టనిలువునా కూలిపోయింది.. ఇద్దరు తాపీ మేస్త్రీలు శిథిలాల కింద చిక్కుకున్నారు. అయితే పలువురు కూలీలు కూడా ఉండే అవకాశముందని అనుమానిస్తున్నారు. బాధితులను కాపాడేందుకు సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. బుధవారం మధ్యాహ్నం భద్రాద్రి రామయ్య ఆలయానికి కూతవేటు దూరంలో (సూపర్ బజార్ సెంటర్‌లో) ఈ ఘటన చోటుచేసుకుంది. శ్రీపతి నేషనల్ సేవా ట్రస్టుకు చెందిన శ్రీ విజయ కనకదుర్గ భవానీ దేవస్థానం భద్రాద్రి భవానీ పేరుతో అక్కడ భవన (గుడి) నిర్మాణం చేపట్టింది. సుమారు 35 ఏళ్ల క్రితం నిర్మించిన పాత ఇంటిపైనే సామర్థ్యానికి (జీ౦1కు అనుమతి) మించి జీ5 నిర్మాణం చేపట్టడమే ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. ఒక్కసారిగా భవనం పేక మేడలా కూలి పెద్ద శబ్దాలు రావడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిలో స్థానిక జగదీశ్‌కాలనీకి చెందిన మేస్త్రీ పడిచాల ఉపేందర్‌రావు, లంబాడీ కాలనీకి చెందిన మేస్త్రీ కామేశ్ ఉన్నట్లు వారి కుటుంబీకుల ద్వారా తెలిసింది.

## తెలంగాణ ప్రభుత్వంతో సిస్కో

# కీలక ఒప్పందం..!



**హైదరాబాద్, మార్చి 26 (అక్షరం న్యూస్):** టెక్నాలజీ రంగంలో దిగ్గజం అయిన సిస్కో, తెలంగాణలోని ప్రతిష్టాత్మక యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో కలిసి నైపుణ్య శిక్షణను అందించనుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో స్కిల్స్ యూనివర్సిటీ, సిస్కో మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. అసెంబ్లీ కమిటీ హాలులో ముఖ్యమంత్రితో పాటు ఐటీ శాఖ మంత్రి శ్రీధన్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

# పోలీసులను రాజకీయాల్లోకి లాగొద్దు

## పల్లాకు పొన్నం కౌంటర్



**హైదరాబాద్, మార్చి 26 (అక్షరం న్యూస్):** రాష్ట్ర పోలీసులను రాజకీయాల్లోకి లాగొద్దని.. ఎవరైనా పోలీసులను ఉపయోగించుకొని ప్రభుత్వాన్ని నడిపితే.. గత బీఆర్ఎస్‌లా తాము ప్రతిపక్షంలో ఉండాల్సి

## రాజస్థాన్ టు హైదరాబాద్

# ఏటీఎం చోరీలు !






**హైదరాబాద్, మార్చి 26 (అక్షరం న్యూస్):** రాజస్థాన్ నుంచి వచ్చి హైదరాబాదులో రెక్కీ నిర్వహించి ఏటీఎంలను కొల్లగొడుతున్న పదిమందీ ఉన్న ముఠాను ఆదిభట్ల రాచకొండ పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుండి నాలుగు లక్షల నగదు గ్యాస్ సిలిండర్ కట్టర్స్, స్విఫ్ట్ కారు, ను స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది.రాచకొండ సిపి సుధీర్ బాబు ఆ చోరీలకు సంబంధించి వివరాలను సిపి క్యాంప్ కార్యాలయం ఎల్బీనగర్ లో మీడియా సమావేశంలో

## ఆన్ లైన్ బెట్టింగ్ నిరోధానికి

# సిట్ ఏర్పాటు

## అసెంబ్లీలో ప్రకటించిన రేవంత్



**హైదరాబాద్, మార్చి 26 (అక్షరం న్యూస్):** ఆన్ లైన్ బెట్టింగ్ అనేది అంతర్జాతీయ నేరంగా మారిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ ఆన్ లైన్ బెట్టింగ్, రమ్మీ పట్ల కఠినంగా వ్యవహరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. శాంతిభద్రతల అంశంపై శాసనసభలో ఆయన మాట్లాడుతూ%ౌ% ఆన్ లైన్ బెట్టింగ్ నిరోధానికి, నిషేధించేందుకు సిట్ వేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇలాంటి కేసుల్లో పడే శిక్షలను సైతం సవరించుకోవాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు.

## కేటీఆర్‌పై ఎస్సీ, ఎస్టీ

# అట్రాసిటీ కేసు

-నకిరేకల్‌లో మర్రూరు మాజీ సర్పంచ్ నరేందర్ ఫిర్యాదుతో నమోదు
-పదో తరగతి ప్రశ్నపత్రం లీకేజీ ఘటనలో తనపై కావాలనే దుష్ప్రచారం చేసి అవమానించారని ఆరోపణ
-నకిరేకల్ మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత, కాంగ్రెస్ నేత ఉగ్గిడి శ్రీనివాసల ఫిర్యాదులతో మరో 2 కేసులు
-మొత్తం 3 కేసుల్లో కేటీఆర్, కొణతం దిలీప్, మన్నె క్రిశాంక్, తెలుగు స్క్రైబ్, టీ న్యూస్, తెలుగు మిర్రర్‌పై ఫిర్యాదులు



# ఉప ఎన్నికలు రావు

చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆన్‌లైన్ బెట్టింగ్ అంతర్జాతీయ నేరంగా మారిందని సీఎం రేవంత్ అన్నారు. నేరం జరిగిన తర్వాత సర్కారు స్పందించే తీరే చాలా ముఖ్యమన్నారు. ఎంఎంటీఎస్ రైలు అత్యాచార ఘటన తెలియగానే అప్రమత్తమయ్యామన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవని కొందరు విమర్శలు చేస్తున్నారని తప్పుబట్టారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఓఆర్ఆర్ వద్ద వెటర్నరీ డాక్టర్ ఘటన, నడిరోడ్డుపై న్యాయవాద దంపతుల హత్య, సింగరేణి కాలనీలో చిన్నారిపై హత్యాచారం, జూబ్లీహిల్స్ పబ్‌లో ఓ యువతిపై రేప్ లాంటి ఘటనలు జరిగాయని సీఎం గుర్తు చేశారు. 2020లో అత్యాచారాల్లో దేశంలోనే తెలంగాణ నాలుగో స్థానంలో ఉందన్నారు. జూబ్లీహిల్స్ పబ్ రేప్ ఘటనలో ఓ బీఆర్ఎస్ నేత కొడుకు ఉన్నాడని, అలాగే ఓ మంత్రి కుమారుడి ప్రమేయం కూడా ఉన్నట్లు ప్రచారం జరిగిందని అన్నారు. తమ ప్రభుత్వం నేరగాళ్లపై కఠినంగా, బా?ధితులపై సానుభూతితో ఉంటుందని సీఎం చెప్పారు. రాష్ట్రంలో వ్యసనాలకు తావు లేదని, జూదం, గంజాయి, కోడి పందేలు ఇక్కడ ఇప్పుడు నడవవని స్పష్టం చేశారు. ఇక ఎమ్మెల్యేలు పార్టీ మార్పునకు సంబంధించి గతంలోని విధానాలే ఇప్పుడూ ఉన్నాయని, అదే సంప్రదాయాన్ని తామూ అనుసరిస్తామని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విపక్ష నేతలను చేర్చుకుని మంత్రి పదవులు కూడా ఇచ్చిందని, తాము అలా చేయలేదని అన్నారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సభ్యుడు హరీశ్‌రావు కల్పించుకుని, 'కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తారా..' అని అన్నారు. దీంతో.. కేసీఆర్ అడుగు జాడల్లో నడిస్తే తాము మడుగులో పడతామని సీఎం వ్యాఖ్యానించారు. ఉప ఎన్నికలు వస్తున్నట్లు, తానే అభ్యర్థినంటూ ఒకాయన ప్రచారం చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. గతంలో మంచి దుస్తులు వేసుకుంటే ఆయన ఉద్యోగం ఊడుతుందని చెప్పానని, తాను చెప్పినట్లుగానే ఆయన మంత్రి పదవి పోయిందని అన్నారు. తమ దృష్టి ఉప ఎన్నికలపై లేదని, ఉపాధి, ఉద్యోగాలు, శాంతిభద్రతలు, అభివృద్ధిపైనే ఉందని చెప్పారు. బీఆర్ఎసపై తమకు ద్వేషం లేదని, కానీ.. క్షణికావేశంలో యాసిడ్ దాడులకు తెగబడినట్లుగా మాట్లాడితే నియంత్రిస్తామని అన్నారు.

పెట్టుబడులను అడ్డుకునే ప్రయత్నం..

రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవని ప్రచారం చేస్తూ.. పెట్టుబడులు రాకుండా అడ్డుకుంటున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. రాష్ట్రం దివాళా తీస్తే బీఆర్ఎసకు సంతోషమా? అని ప్రశ్నించారు. శాంతిభద్రతల విషయంలో కఠినంగా ఉండడం వల్లే పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రతిష్ఠ మసకబారేలా బీఆర్ఎస్ వ్యవహరిస్తోందని, అభివృద్ధిపై ఆ పార్టీ యాసిడ్ దాడి చేస్తోందని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేతలకు రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమని, అధికార కాంక్షతో ఎలాంటి అసత్య ప్రచారాలకైనా తెగబడతారని ఆరోపించారు. అధికారం లేకపోతే బతకలేమన్న ధోరణిలో ఆ పార్టీ ఉందన్నారు. శాంతిభద్రతల విషయంలో ఎక్కడా రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. గతంలో ప్రతిపక్ష నేతగా జానారెడ్డి రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా అధికార పక్షానికి సలహాలు, సూచనలు ఇచ్చారని, ఆయన బాటలో బీఆర్ఎస్ నడవాలని సూచించారు. సాధారణ ఎన్నికలకు మరో నాలుగేళ్ల సమయం ఉన్నా.. ఇప్పుడే ఎన్నికలు వచ్చినట్లు, తాము అధికారంలోకి రాబోతున్నామన్నట్లు బీఆర్ఎస్ కలలు కంటోందని సీఎం రేవంత్ విమర్శించారు. బీఆర్ఎసలో ఒకాయన ఉదయం ప్రెస్‌మీట్ పెడితే, మరొకరు సాయంత్రం ట్విటర్‌లో పోస్టు చేస్తాడని, వారిద్దరి (కేటీఆర్, హరీశ్‌రావు) మధ్య పోటీ తమకు తలనొప్పిగా మారిందని రేవంత్ వ్యాఖ్యానించారు. సీఎంగా తాను అందరు ఎమ్మెల్యేలకూ అందుబాటులో ఉంటానని, గజ్వేల్ ఎమ్మెల్యే వచ్చినా ఆయన సమస్యను పరిష్కరిస్తానంటూ కేసీఆర్‌నుద్దేశించి వ్యాఖ్యానించారు. ఉత్తుత్తి, ఊదరగొట్టే బడ్జెట్ పెడితే రూ.4 లక్షల కోట్లు దాటేదని, కానీ.. తాము బీఆర్ఎస్ సర్కారులా కాకుండా వాస్తవికత ఆధారంగా బడ్జెట్ పెట్టామని అన్నారు.

గచ్చిబౌలి భూమి.. బిల్లీరావు నుంచి స్వాధీనం

గచ్చిబౌలిలోని భూములను ఉమ్మడి రాష్ట్రంలో బిల్లీరావు అనే వ్యక్తికి ఇచ్చారని, ఆ భూమిపై కేసు ఉంటే సుప్రీం కోర్టులో వాదించి తమ అధీనంలోకి తీసుకున్నామని సీఎం రేవంత్ తెలిపారు. దానిని అభివృద్ధి చేస్తామంటే బీఆర్ఎస్ అడ్డుకుంటోందని ఆరోపించారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్నవారు ఆ భూమిని ఎందుకు స్వాధీనం చేసుకోలేదని ప్రశ్నించారు. రూ.వేల కోట్ల భూమిని ప్రభుత్వం వెనక్కి తీసుకుందని, అర్ధరాత్రి అప్పనంగా ఎవరికీ కట్టబెట్టలేదని అన్నారు. అక్కడి భూములను అభివృద్ధి చేయాలనుకుంటే.. యూనివర్సిటీ పిల్లల్ని రెచ్చగొడుతున్నారని, కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. ఆ భూమిలో గుంటనక్కలున్నాయని, వాటికి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. గచ్చిబౌలిలోని భూములకు, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి ఏం సంబంధమని సీఎం ప్రశ్నించారు. ఎక్కడ భూసేకరణ చేయాలన్నా బీఆర్ఎస్ అడ్డుకుంటోందని మండిపడ్డారు. సీఎం అత్తగారి ఊరైన ఆమన్‌గల్‌కు రోడ్లు వేస్తున్నారంటూ హరీశ్‌రావు ఆరోపించారని, కానీ.. వారు 50 ఏళ్ల క్రితమే అక్కడి నుంచి వెళ్లిపోయారని తెలిపారు. ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్‌కు మధ్య 11 చోట్ల రేడియల్ రోడ్లు వేస్తున్నామని, అందులో భాగంగానే ఆమన్‌గల్ వరకు రేడియల్ రోడ్డు వస్తుందని అన్నారు. రోడ్లు, పరిశ్రమలు, ఫ్యూచర్ సిటీ, మూసీ ప్రక్షాళన వద్దా? అని నిలదీశారు. గత ప్రభుత్వాల హయాంలో చేసిన అభివృద్ధిని కొనసాగించే చరిత్ర కాంగ్రెసకు ఉందన్నారు.

బెట్టింగ్ యాప్స్ కేసులపై సీఎం ఆరా

తెలంగాణలో కలకలం సృష్టిస్తున్న బెట్టింగ్ యాప్స్ వ్యవహారంపై సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో పోలీసు ఉన్నతాధికారులతో బుధవారం చర్చించారు. బెట్టింగ్ యాప్స్ కేసుల స్వరూపం, అవి ఎక్కడి నుంచి ఆపరేట్ అవుతున్నాయి? ఏయే దేశాల్లో బెట్టింగ్ యాప్స్ మూలాలున్నాయి? దేశం నుంచి ఆపరేట్ చేస్తున్న బెట్టింగ్ యాప్స్ వివరాలను పోలీసు ఉన్నతాధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో బెట్టింగ్ యాప్స్ ప్రమోటర్లు అయిన సినీ రంగానికి చెందిన అగ్రనటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లపై నమోదైన కేసుల వివరాలను తెలియచేశారు. పదుల సంఖ్యలో నిందితులు ఉన్న నేపథ్యంలో కేసు నిలబడాలంటే.. నేరం చేసిన వాడిని పట్టుకోవాల్సి ఉంటుందని, ప్రమోట్ చేసిన వారిలో చాలామంది తెలియక చేశారని, వారిని అప్రూవర్లుగా మార్చుకోవడం వల్ల కేసు బలపడుతుందనే విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. దీంతోపాటు బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన వారికి ఎంతెంత డబ్బు అందింది? ఏయే విధంగా డబ్బు చేరింది? వీరికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసిన కొందరు పెద్దలకు ఎంతెంత ప్రొటెక్షన్ ఫండ్ అందిందనే వివరాలను పోలీసు అధికారులు సీఎంకు వివరించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో వివిధ జిల్లాల్లో కేసులు నమోదైన క్రమంలో వీటన్నింటిని ఒక దగ్గరకు చేర్చి దర్యాప్తు చేసే అంశంపై చర్చ జరిగినట్లు సమాచారం. ఈ సమావేశంలో డీజీపీ జితేందర్, నిఘా విభాగం డీజీ శివధర్‌రెడ్డి, హైదరాబాద్ పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్, సీఐడీ డీజీ షికా గోయల్ తదితరులు పాల్గొన్నట్లు తెలుస్తోంది. వీరితో మాట్లాడాకే బెట్టింగ్ యాప్స్ కేసులపై సిట్ ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు.

## రాజస్థాన్ టు హైదరాబాద్

# ఏటీఎం చోరీలు !

అదే రోజు ఉదయం కొర్రె శ్రీవాణి డిప్యూటీ మేనేజర్ ఎస్బిఐ బ్యాంక్ రవిరాల వారు ఆదిభట్ల పోలీస్ స్టేషన్లో ఏటీఎంలోని నగదు చోరీ అయినట్లు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న ఆదిభట్ల సీఐ రాఘవేందర్ రెడ్డి దర్యాప్తు ప్రారంభించారు. ఐదు టీములుగా ఏర్పడిన పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు.

దీనిలో భాగంగా నేరానికి ఉపయోగించిన కారు టోల్గేట్ ల వద్ద ఎంటరింగ్, ఎగ్జిట్ ల ఆధారంగా కేసు పురోగతి సాధించింది. దాని ఆధారంగా వీరు రాజస్థాన్ హర్యానా రాష్ట్రాల వారిగా గుర్తించారు. ఆ కారు పటాన్చెరువు కు తరచుగా వస్తుండేదని వారికి రాజస్థాన్ వాసులైన పటాన్చెరువు లో ఉన్న వాహిబ్ ఖాన్, షకీల్ ఇంకా గుర్తించారు.

వారిని విచారించగా నేరము కు ఉపయోగించిన కారు రాజస్థాన్ కు చెందిన జాహుల్ ఖాన్ దిగా ఒప్పుకున్నారు. ఈనెల 24న అదేకారులు రాజస్థాన్ నుంచి ఆ ముఠా మళ్ళీ హైదరాబాద్కు వచ్చి కొంగరకలాన్ ఏరియాలో తిరుగుతున్నట్టుగా విశ్వసనీయ సమాచారంతో రాఘవేందర్ రెడ్డి నిగా పెట్టారు. ఈ క్రమంలో ఈ నెల 25న కొంగరకలాన్ లో ఉన్నారని తెలుసుకున్న రాఘవేందర్ రెడ్డి బృందం వెళ్లి చాకచక్యంగా వారిని పట్టుకున్నారు. అనంతరం వారిని విచారించగా మళ్లీ రాజస్థాన్ నుంచి ఏదైనా ఏటీఎం దొంగలించడానికి నగరానికి వచ్చినట్టు విచారణ ఒప్పుకున్నారు. అన్ని శాస్త్రీయ ఆధారాల ఆధారంగా వారే చోరీకి పాల్పడినట్లు పోలీసులు నిరూపించారు. దీంతో పదిమందిని అదుపులోకి తీసుకున్నట్లు పూర్తి నగదును రికవరీ చేసినట్లు సి పి సుధీర్ బాబు పేర్కొన్నారు. వీరు ఇలానే దేశంలో చాలా చోట్ల ఏటీఎం చోరీలకు పాల్పడినట్లు వెల్లడించారు.

ఈ కేసును చేదించిన ఆదిభట్ల సిఐ రాఘవేందర్ రెడ్డిని అలాగే మహేశ్వరం డిసిపి సునీత రెడ్డిని సిపి సుధీర్ బాబు ప్రత్యేకంగా అభినందించారు. వెల్లడించారు. రాజస్థాన్ కు చెందిన రాహుల్ ఖాన్, ముస్తాకిం, సరుకు బషీర్ ఖాన్, సబ్ధిన్ ఖాన్, రఫీ ఖాన్, ఈ ఐదుగురు ముఠాలో కీలక సభ్యులు గా ఉన్నారు. వీరికి తోడు జహుల్ బదన్ ఖాన్, వాహిద్ ఖాన్, షకీల్ ఖాన్, పర్వేజ్, మహమ్మద్ సర్ఫరాజ్, సహాయకులుగా పనిచేస్తారు. ఈ క్రమంలో వీరు దేశంలో పలుచోట్ల ఏటీఎంల చోరీలకు పాల్పడుతున్నారు. వీరు ఒరిస్సా, బీహార్ ,తదితర రాష్ట్రాలలో చోరీలకు పాల్పడి జైలు జీవితం అనుభవించి బయటకు వచ్చారు. వీరు నిరుపేద కుటుంబాలకు చెందిన వారు. జల్సాలకు అలవాటు పడి ఈ చోరీలు చేస్తున్నట్లు విచారణ ఒప్పుకున్నారని సిపి తెలిపారు. అదేవిధంగా మరో చోరికి తెలంగాణలోని హైదరాబాదును వీరు ఎంచుకొని నెలరోజులు రిక్కి నిర్వహించారు. ఈ క్రమంలో వీరు రావిరాల లోని ఎస్బిఐ ఎటిఎం ను ఎంచుకున్నారు. ఈనెల 2న ఉదయం 1 గంటల 55 నిమిషాలకు గ్యాంగ్ లోని ఐదుగురు దుండగులు రావిరాల ఎస్బిఐ బ్యాంక్ బ్రాంచ్ వద్దకు చేరుకొని ఏటీఎంలోని సీసీ కెమెరాలకు నల్లని స్ప్రే చల్లారు. అనంతరం ఏటీఎం చెస్ట్ భాగాన్ని గ్యాస్ కట్టర్ తో కట్ చేసి దానిలోని రూ.29,69,900/-నగదును దోచుకొని వెళ్లారు.

# కేటీఆర్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు

**నల్గొండ, మార్చి 26 (అక్షరం న్యూస్):**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై నల్లగొండ జిల్లా నకిరేకల్ పోలీసస్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. మర్రూరు మాజీ సర్పంచ్ నకిరేకంటి నరేందర్ ఫిర్యాదుతో ఈ కేసు నమోదు చేశారు. ఈ నెల 21న పదో తరగతి తెలుగు-1 ప్రశ్నపత్రం లీక్ ఘటనలో బాధ్యులుగా ఇటీవల 12మందిని రిమాండ్ చేయగా, ఒకరు పరారీలో ఉన్నారు. అయితే, నిందితుల్లో ముగ్గురు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అనుచరులకు సన్నిహితులుగా పేర్కొంటూ తెలుగు స్క్రైబ్ యూట్యూబ్(వెబ్), టీ న్యూస్ ఛానెల్, తెలుగు మిర్రర్ ఛానల్స్‌లో అసత్యాలు ప్రచారం చేశారని, వాటిని కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా విభాగం కన్వీనర్ కొణతం దిలీప్, ఆ పార్టీ నేత మన్నె క్రిశాంక్ తమ సోషల్ మీడియా అకౌంట్లలో ఫార్వర్డ్ చేశారని, తనపై నిందలు వేసి అవమానించారని నరేందర్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో పాటు కేటీఆర్‌పై ఇదే పోలీస్ స్టేషన్‌లో మరో రెండు కేసులు నమోదయ్యాయి. మొత్తం మూడు కేసుల్లో కేటీఆర్‌తో పాటు దిలీప్, క్రిశాంక్, తెలుగు స్క్రైబ్, టీ న్యూస్ ఛానల్, తెలుగు మిర్రర్ ఛానల్స్, వాటి ఎండీలపైనా కేసులు నమోదు చేశారు. బాధ్యత గల పదవిలో ఉన్న తనకు కళంకం తెచ్చేలా దుష్ప్రచారం చేశారని నకిరేకల్ మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగాని రజిత ఒక కేసు పెట్టగా, కాంగ్రెస్ నాయకుడు ఉగ్గిడి శ్రీనివాస్ మరో కేసు పెట్టారు. ఈ మూడు ఫిర్యాదులను స్వీకరించి కేసులు నమోదు చేసినట్లు నకిరేకల్ సీఐ రాజశేఖర్ పేర్కొన్నారు.
బండి శ్రీను నా డ్రైవర్ కాదు: నరేందర్

ప్రశ్నపత్రం లీక్ కేసులో నిందితుడిగా ఉన్న బండి శ్రీను తనకు ఏ సమయంలోనూ డ్రైవర్‌గా పనిచేయలేదని నరేందర్ తన ఫిర్యాదులో తెలిపారు. కేవలం తనని అవమానపరచడానికే బీఆర్ఎస్ నాయకులు, వారి అనుకూల ఛానళ్లు సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారని ఆరోపించారు. "పదో తరగతి ప్రశ్నపత్రం లీక్ కేసులో పోలీసులు రిమాండ్ చేసిన బండి శ్రీను మర్రూరు మాజీ సర్పంచ్ నరేందర్ డ్రైవర్. బండి శ్రీనును నరేందరే ఉసిగొల్పి ప్రశ్నపత్రాన్ని లీక్ చేయించారని తెలుగు స్క్రైబ్, టీన్యూసలో అసత్యాన్ని ప్రసారం చేశాయి. వాటిని నిర్ధారించుకోకుండా కేటీఆర్, దిలీప్ ఫార్వర్డ్ చేశారు" అని నరేందర్ తెలిపారు. వీరిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని కోరారు. దీంతో, పోలీసులు కేటీఆర్‌ను ఏ-1గా, దిలీపను ఏ-2గా, టీ న్యూస్ ఛానల్ మేనేజ్‌మెంట్, తెలుగు స్క్రైబ్ యూట్యూబ్ ఛానల్ (వెబ్)ని ఏ-3గా కేసు నమోదు చేశారు. ప్రశ్నపత్రాల లీకేజీ కేసులో రిమాండ్ చేసిన చిట్ల ఆకాశ్‌ను తన డ్రైవర్‌గా పేర్కొన్నారని, ప్రశ్నపత్రాల లీకేజీలో తన ప్రమేయం ఉన్నట్లు అసత్య ప్రచారం చేశారని చౌగాని రజిత చేసిన ఫిర్యాదుతో రెండో కేసు నమోదైంది. ఆకాశ్ తమకు ఏనాడూ డ్రైవర్‌గా పనిచేయలేదని రజిత తెలిపారు. ఈ ఫిర్యాదులో ఏ-1గా క్రిశాంక్, ఏ-2గా కేటీఆర్, ఏ-3గా దిలీప్, టీన్యూస్, తెలుగు స్క్రైబ్ వెబ్ పైన కేసులు నమోదు చేశారు. కాంగ్రెస్ నాయకుడు ఉగ్గిడి శ్రీనివాస్ ఫిర్యాదులో ఏ-1గా దిలీప్, ఏ-2గా క్రిశాంక్, ఏ-3గా కేటీఆర్‌తోపాటు తప్పుడు ప్రసారాలు చేసినందుకు ఏ-4గా తెలుగు స్క్రైబ్ ఎండీ, ఏ-5గా మిర్రర్ టీవీ యూట్యూబ్ ఛానెల్ ఎండీతో పాటు ఇతర ఛానెల్స్ నిర్వాహకులపై కేసు నమోదు చేశారు. తాను నకిరేకల్‌లోని గౌతమి స్కూల్ యాజమాన్యంతో కుమ్మక్కై, వారి కోసం గుడుగుంట్ల శంకర్ ద్వారా పేపర్ లీక్ చేయించానని అసత్య ప్రచారం చేసినట్లు శ్రీనివాస్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

కామారెడ్డి జుక్కల్‌లో గణితం ప్రశ్నలు లీక్?

కామారెడ్డి జిల్లా జుక్కల్‌లోని పదోతరగతి పరీక్ష కేంద్రం నుంచి బుధవారం గణితం ప్రశ్నాపత్రంలోని 5ప్రశ్నలు(13,14,15,16,17) లీకైనట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. తెల్లకాగితంపై ఈ ప్రశ్నలు రాసి ఉన్న ఫొటోలు బుధవారం బయటకు వచ్చాయి. ఈ విషయమై జిల్లా అధికారులు సైతం విచారణ చేపట్టారు. ఈ వ్యవహారంలో ముగ్గురు సిబ్బందిపై డీఈవో రాజు సస్పెన్షన్ వేటు వేశారు. సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్ సునీల్, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ భీమ్, ఇన్విజిలేటర్ దీపికలను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. లీకేజీలో మరికొందరి పాత్రపైనా అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

## తెలంగాణ ప్రభుత్వంతో సిస్కో కీలక ఒప్పందం..!

వస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో నేడు జరిగిన ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో ఎంఎంటీఎస్‌లో యువతిపై అత్యాచారయత్నం ఘటనపై మాట్లాడుతూ%ళా% నగరంలో శాంతి భద్రతలు క్షీణించాయని అనడానికి ఈ ఘటన నిదర్శమన్నారు.. రాజధాని నగరంలో యువతిపై అత్యాచారయత్నం జరిగి రెండు రోజులు అవుతున్నా నిందితుడిని పట్టుకోలేదని, రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరోపించారు.
కాగా, పల్లా వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ.. హైదరాబాద్ లోక్ ట్రైన్ అయిన ఎమ్ఎమ్‌టీఎస్‌లో జరిగిన ఘటనలో నిందితుడిని పోలీసులు గుర్తించి అరెస్ట్ చేశారని సమాధానమిచ్చారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోలీసులకు సంబంధించి సంస్కరణలు చేసిందన్నారు. ప్రజలతో ఫ్రెండ్లీ పోలీస్ కొనసాగుతున్నదని, నేరస్తులపై ఉక్కుపాదం మోపుతున్నారన్నారు. రాష్ట్ర పోలీసులను రాజకీయాల్లోకి లాగొద్దని.. ఎవరైనా పోలీసులను ఉపయోగించుకొని ప్రభుత్వాన్ని నడపడం వల్ల బీఆర్ఎస్ ప్రతిపక్షంలో కూర్చున్నదని చురకలంటించారు.

## నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్ ..

ముంబై %-% గత కొన్ని రోజులుగా లాభాలను మూటగట్టుకున్న మార్కెట్లు ఈరోజు భారీ నష్టాలను చవిచూశాయి. భారత్ పై టారిఫ్ ల విషయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనే ఆందోళనతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. దీంతో, సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 728 పాయింట్లు కోల్పోయి 77,288కి పడిపోయింది. నిఫ్టీ 181 పాయింట్లు నష్టపోయి 23,486 వద్ద స్థిరపడింది. ఇండస్ ఇండ్ బ్యాంక్ (2.94%), హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ (0.43%), మహీంద్రా అండ్ మహీంద్రా (0.22%), టైటాన్ (0.07%), పవర్ గ్రిడ్ కార్పొరేషన్ (0.07%).
టాప్ లూజర్స్:
ఎన్టీపీసీ (-3.54%), జొమాటో (-3.10%), టెక్ మహీంద్రా (-2.85%), బజాజ్ ఫైనాన్స్ (-2.28%), యాక్సిస్ బ్యాంక్ (-2.14%).

## భద్రాచలంలో కుప్పకూలిన ఆరంతస్తుల భవనం

ప్రమాద విషయం తెలిసి ఇద్దరి కుటుంబీకులు అక్కడికి చేరుకొని బోరున విలపించారు. అయితే మేస్త్రీలకు సాయంగా కూలీలు కూడా అక్కడ ఉండే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు. ప్రమాదం ఘటనపై స్థానికుల సమాచారంతో రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక, విద్యుత్తు శాఖ అధికారులు అక్కడికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేశ్ వీ పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజ్, ఆర్డీవో దామోదర్‌రావు, ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్ తదితరులు హుటాహుటిన చేరుకున్నారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు సింగరేణి రెస్క్యూ బృందాన్ని రప్పించారు. సింగరేణి కార్మికులు సారపాక ఐటీసీ నుంచి తెప్పించిన యంత్రాలతో శిథిలాలు తొలగిస్తున్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్న నేపథ్యంలో గ్రౌండ్ ఫ్లోర్‌లో చిక్కుకుపోయిన మేస్త్రీ కామేశ్ తనను కాపాడాలంటూ అరుస్తున్నట్లు సహాయక సిబ్బంది గుర్తించారు. అతడున్న గ్రౌండ్ ఫ్లోర్ స్లాబ్‌కు రంధ్రం చేసి ఆక్సిజన్, నీరు అందిస్తున్నారు. కలెక్టర్ జితేశ్‌తో పాటు అధికారులు అక్కడే ఉండి పర్యవేక్షిస్తున్నారు. శిథిలాల కింద ఎంతమంది చిక్కుకుపోయారన్న దానిపై అధికారులు స్పష్టతనివ్వలేదు. ఇటు భవన యజమాని శ్రీపతి దంపతులు పోలీసుల ముందు లొంగిపోయినట్లు సమాచారం.

## ఆన్ లైన్ బెట్టింగ్ నిరోధానికి సిట్ ఏర్పాటు

బీఆర్ఎస్ వన్నీ అసత్యాలే..
రాష్ట్రంలోకి పెటుబడులు రాకుండా బీఆర్ఎస్ అసత్య ప్రచారాలు చేస్తున్నదని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవంటూ విషప్రచారం చేస్తుందంటూ విమర్శించారు.. గత కేసీఆర్ పాలనలో దిశ ఘటన జరిగిందని, వామనరావు దంపతులను నడిరోడ్డుపై నరికి హత్య చేశారని గుర్తు చేశారు. ఈ కేసుల విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. ఎంఎంటీఎస్ లో ఘటన జరిగిన వెంటనే తాము స్పందించామన్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నామన్నారు. భాదితురాలికి ప్రభుత్వం అండగా నిలబడిందన్నారు. మెరుగైన వైద్య సాయం అందిస్తున్నామన్నారు. తమ పాలనలోనే శాంతి భద్రతలు పటిష్టంగా ఉన్నాయన్నారు.

## తెలంగాణ ప్రభుత్వంతో సిస్కో కీలక ఒప్పందం..!

శాంతి కుమారి ఇతర ఉన్నతాధికారులు, సిస్కో సీనియర్ వైఎస్ ప్రసిడెంట్ డాక్టర్ గయ్ డీడ్రిక్ గ్రై డ్రైడ్రిచ్, ఆ సంస్థ ఇతర ప్రతినిధులతో కీలక సమావేశం జరిగింది.

నైపుణ్య శిక్షణ అందించే విషయంలో ఈ సందర్భంగా సిస్కోకు స్కిల్స్ యూనివర్సిటీకి, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ చ%యూూఖ% కు మధ్య వేర్వేరు ఒప్పందాలు కుదిరాయి. ఈ సమావేశంలో స్కిల్స్ యూనివర్సిటీ వైఎస్ ఛాన్సలర్ వీఎల్వీఎస్ఎస్ సుబ్బారావు గారు, టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సిన్హా పాల్గొన్నారు.

## అప్సర హత్య కేసులో సాయికృష్ణకు జీవిత ఖైదు

**రూ.10 లక్షల జరిమానా.. అందులో 9.75 లక్షలు మృతురాలి కుటుంబానికి..**
**సాక్ష్యాలను తారుమారు చేయాలని యత్నించినందుకు మరో ఏడేళ్ల జైలు**
**రంగారెడ్డి జిల్లా కోర్టు తీర్పు**
**2023 జూన్ 3న పథకం ప్రకారం అప్సరను చంపిన పూజారి సాయికృష్ణ**
**ఇద్దరి మధ్య వివాహేతర సంబంధం**
**పెళ్లికి అప్సర ఒత్తిడి చేయడంతో హత్య**

రంగారెడ్డి కోర్టు/శంషాబాద్ రూరల్, మార్చి 26:
నటి కురుగంటి అప్సర హత్య కేసులో నిందితుడు ఆలయ పూజారి వెంకట సూర్య సాయికృష్ణకు జీవిత ఖైదు విధిస్తూ రంగారెడ్డి జిల్లా కోర్టు తీర్పు ఇచ్చింది. ప్రేమిస్తున్నానంటూ అప్సరను నమ్మించిన సాయికృష్ణ... ఆమె పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేయడంతో ఈ ఘాతుకానికి ఒడిగట్టాడు. పథకం ప్రకారం ఆమెను హత్య చేసి.. మృతదేహాన్ని మ్యాన్‌హోల్ పడేసి సిమెంట్ పోశాడు. పీపీ వోద్యారపు రవికుమార్ కథనం ప్రకారం.. ఏపీలోని అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం నరేంద్రపురానికి చెందిన సాయికృష్ణ తన భార్య, కూతురితో కలిసి సరూర్‌నగర్ వెంకటేశ్వర కాలనీలో నివసించేవాడు. స్థానికంగా ఉన్న బంగారు మైసమ్మ దేవాలయంలో పూజారిగా పనిచేసేవాడు. చెన్నైకి చెందిన అప్సర తన తల్లితో కలిసి గుడి సమీపంలో నివసించేది. పలు చిత్రాలు, సీరియల్స్‌లో చిన్న చిన్న పాత్రల్లో నటిస్తూ ప్రైవేటు ఉద్యోగం చేస్తున్న అప్సర అప్పుడప్పుడు గుడికి వెళుతుండేది. ఈ క్రమంలో సాయికృష్ణ, అప్సర మధ్య పరిచయం ఏర్పడింది.

అది ప్రేమగా మారి వివాహేతర సంబంధానికి దారితీసింది. కొంతకాలం తర్వాత తనను పెళ్లి చేసుకోవాలని అప్సర... సాయికృష్ణపై ఒత్తిడి చేసింది. దీంతో ఆమెను వదిలించుకోవాలని సాయికృష్ణ పథకం పన్నాడు. దాని ప్రకారం 2023 జూన్ 3న కోయంబత్తూరు వెళదామని చెప్పి ఆమెను కారులో శంషాబాద్ తీసుకుని వెళ్లాడు. రాత్రి 11 గంటల సమయంలో శంషాబాద్ మండలం నర్కుడలో గోశాల సమీపంలోని నవరంగ్ వెంచర్‌లోకి తీసుకెళ్లి ఆమె ముఖంపైన కారు కవర్ చుట్టి ఊపిరాడకుండా చేయగా ఆమె ప్రతిఘటించింది. సాయికృష్ణ ఆమె ముఖంపై రాయితో బాదడంతో మృతిచెందింది. ఆమె మృతదేహాన్ని కవర్‌లో చుట్టి కారు డిక్కీలో పెట్టాడు. అలాగే ఇంటికొచ్చి రెండు రోజుల పాటు కారును పార్కింగ్ ప్రదేశంలో ఉంచాడు. తర్వాత సరూర్‌నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వెనక ఉన్న డ్రైనేజీ మ్యాన్‌హోల్‌లో వేసి ఎర్రమట్టితో కప్పెట్టి సిమెంట్ వేశాడు. జూన్ 5న అప్సర స్నేహితులతో కలిసి భద్రాచలం వెళ్లిందని ఆమె తల్లిని నమ్మబలికాడు. తర్వాత ఎన్నిసార్లు ఫోన్ చేసినా కలవడంలేదని చెప్పుకొచ్చాడు.

అప్సర తల్లితో కలిసి శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు మొదలుపెట్టిన పోలీసులకు సాయికృష్ణ మాట్లాడే తీరుతో అనుమానం వచ్చింది. అతన్ని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించాడు. రంగారెడ్డి జిల్లా 11వ అదనపు సెషన్స్ జడ్జి వై.జయప్రసాద్ నిందితుడు సాయికృష్ణకు జీవిత ఖైదుతో పాటు రూ.10 లక్షల జరిమానా విధించారు. అందులో రూ.9.75 లక్షలు మృతురాలి కుటుంబ సభ్యులకు నష్టపరిహారంగా చెల్లించాలని, రూ.25 వేలు ప్రభుత్వానికి జమ చేయాలని ఆదేశించారు. జమ చేయలేని పక్షంలో ఆరు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు. సాక్ష్యాలను తారుమారు చేయాలని ప్రయత్నించినందుకు మరో ఏడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా విధించారు. ఇది చెల్లించకపోతే మూడు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని తీర్పు చెప్పారు.




# పేద ముస్లిం కుటుంబాలను సంతోషంగా ఉంచేందుకే 'తోఫా' పంపిణీ..

**పేదల ఆకలిని గుర్తిస్తున్న టీఎన్ఆర్ ట్రస్టు, ఖాజీమ్ అలి అభినందనీయులు.**
**225 పేద ముస్లీం కుటుంబాలకు తోఫా పంపిణి.**
**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా.**






**భద్రాద్రి కొత్తగూడెం / సుజాతనగర్ / మార్చ్ 26/అక్షరం న్యూస్ –**
రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకునేందుకే పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండుగ తోఫాను అందిస్తున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా, ముస్లీం మైనార్టీ రాష్ట్ర నాయకులు నయిం ఖురేషి అన్నారు. సుజాతనగర్ మండలంల పరిధిలో 150 మంది, చుంచుపల్లి మండలం వుమ్మడి పెనగడప జీపీలోని 75 మంది పేద ముస్లీంలను గుర్తించి వారికి పండుగకు అవసరమయ్యే తోఫాను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో వారు మాట్లాడుతూ పేదల ఆకలిని గుర్తించి టీఎన్ఆర్ ట్రస్టు చైర్మన్ తాండ్ర వెంకటేశ్వర్రావు, ఆయన స్నేహితులు ఖాజీమ్ అలిలు తోఫా పంపిణికి తమ సహకారాన్ని అందించారని తెలిపారు. ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రతి ఒక్కరు కులమతాలకతీతంగా అన్ని పండుగలను జరుపుకొని ఆదర్శంగా నిలవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తోఫాలతో సరిపెట్టుకోకుండా ముస్లీం పేద కుటుంబాలకు అన్ని విధాలా ఆదుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడంతోపాటు నిరుద్యోగ యువతకు శాశ్వత ఉపాధి కల్పించాలని కోరారు. ప్రస్తుతం దేశాన్ని పాలిస్తున్న పాలకులు కులాలు, మతాల పేరుతో ప్రజల మధ్య చిచ్చుపెడుతూ రాజకీయ పబ్బంగడుపుకునేందుకు కుట్ర చేస్తున్నారని, ఈ కుట్రలను ప్రజలు గమనించి వారి కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నరాటి ప్రసాద్, టీఎన్ఆర్ భాద్యులు తాండ్ర బుచ్చిబాబు, కోదుమూరి పుల్లారావు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు భూక్యా దస్రు, కొమారి హనుమంత రావు, జక్కుల రాములు, తాళ్ల వెంకటేశ్వ రావు, హనీఫ్, అల్లాహ బక్షా, కృష్ణ, నీదాల సుధాకర్, తాజుద్ధిన్, మన్నే సంబశివరావు, బద్ధరావు, ఉదయ్, భాస్కర్, రవి, శ్రీను, ఖాసీం ఖాన్, రహీమ్ జానీ, జయచందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖరాగ్ గ్రామంలో 10 లక్షల నిధులతో సిసి రోడ్డు పనులు

**మద్నూర్ / మార్చ్ 26(అక్షరం న్యూస్ -కామారెడ్డి )**
మద్నూర్ మండలం రాష్ట్ర సరిహద్దు ఖరాగ్ గ్రామంలో 10 లక్షల నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది. బుధవారం రోజున ఖరాగ్ గ్రామంలో సిసి రోడ్డు పనులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దరస్వర్ సాయిలు, మీర్జాపూర్ ఆలయం చైర్మన్ రామ్ పటేల్, చౌలవార్ హన్మాండ్లు సిసి రోడ్డు పనులకు పూజలు నిర్వహించి సిసి రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది. గ్రామంలో ఉన్నటువంటి దేవాలయం పరిసరంలో నూతన బోర్ వేసి ప్రారంభించడం జరిగింది. గ్రామానికి వచ్చిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు మాధవ్ పటేల్ శాలువా పుష్పగుచ్చం అందించి వారికి గౌరవించడం జరిగింది. గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాదావ్ పటేల్ మాట్లాడుతూ జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు కృషి స్వభావం, గ్రామ అభివృద్ధి కొరకు 10 లక్షల రూపాయలు సిసి రోడ్డు నిర్మాణం కొరకు మంజూరు చేసి సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలు అభివృద్ధి చెందిన విషయాన్నీ తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామాలలో మౌలిక సదుయాలు గతంలో కాంగ్రెస్ పార్టీ రైతుల యొక్క రుణాలు మాఫీ చేసిన విషయాన్నీ తెలియకజేశారు. ఇప్పుడు కూడా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చడం జరుగుతుందని తెలిపారు. రైతన్నలకు 2 లక్షలా రూపాయలు మాఫీ, 200 వందల ఉచిత కరెంటు, 500 లా రూపాయలకే ప్రతి ఇంటికి గ్యాస్ సబ్సిడీ ద్వారా అందించడం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, విద్య, వైద్యం పై దృష్టి పెట్టి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ద్వారా అన్ని వర్గాల వారికి సమూచిత స్థానం కల్పించి కాంగ్రెస్ పార్టీ పాలన ద్వారా సంక్షేమ పథకలు అందించడం జరుగుతుందని తెలిపారు. సిసి



రోడ్డు పనుల ప్రారంభంలో రమేష్ వాటనల్ వార్ , విట్టల్ గురూజీ, కొండా గంగాధర్, అముల్, ఖరాగ్ గ్రామస్థులు పాల్గొన్నారు.

# భవన శిథిలాల కింద చిక్కుకున్న కార్మికులను రక్షించాలి


**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యంబి నర్సారెడ్డి**
**భవన శిథిలాల కింద చిక్కుకున్న కార్మికులను రక్షించాలి**
**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యంబి నర్సారెడ్డి**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 26 /అక్షరం న్యూస్ :**
పట్టణం నందు గల సలీం టీ స్టాల్ ఎదురు రోడ్డు నందు నూతనంగా నిర్మిస్తున్న ఆరంతస్తుల భవనం కుప్పకూలి ఆరుగురు కార్మికులు భవన శిథిలాల కింద చిక్కుకున్నారు ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ కూలిన భవనం దగ్గరకు వచ్చి పరిశీలించి న సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యంబి నర్సారెడ్డి కలెక్టర్ తో మాట్లాడుతూ తక్షణమే మీరు భవన శిథిలాల కింద చిక్కుకున్న కార్మికులను రక్షించాలని వారిని వెంటనే తరలించి చికిత్స అందించాలని ఒకవేళ చనిపోతే ఆ కుటుంబాలకు తగిన న్యాయం చేయాలని ముందు వారిని బయటికి తీయటానికి సరైన ప్రికాషన్స్ చేపట్టాలని వారిని అడగటం జరిగినది ఇప్పటికైనా ఇటువంటి భవనాలు నిర్మించేటప్పుడు సంబంధించిన అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాటి పర్మిషన్లు సక్రమంగా ఉన్నాయా లేదా అని తెలుసుకొని అవి ఇంజనీరింగ్ ప్లా న్ ప్రకారం నిర్మితమవుతున్నాయా లేదా అని పరిశీలించి పరిమిషన్స్ ఇవ్వాలని డిమాండ్ చేసినారు పాత భవనం 9 అంగుళాల పిల్లర్లుతో ఉన్నటువంటి భవనం మీద ఎటువంటి పర్మిషన్లు తీసుకోకుండా ఆరంతస్తులు నిర్మించడం వలన ఈ రోజు ఇటువంటి అనర్థాలు జరిగాయని దీనికి నైతికంగా ఎవరు బాధ్యత వహిస్తారు ఆ కుటుంబాలకు ఏమి న్యాయం చేస్తారని ఈ సందర్భంగా ప్రశ్నించారు భవిష్యత్తులో అయినా ఇటువంటి సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని కార్మికుల ప్రాణాలు కాపాడాలని కోరినారు ఈ కార్యక్రమంలో సిఐటి నాయకులు గడ్డం స్వామి, బండారు శరత్ బాబు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదానికి కారణమైన వారిని జైలుకు పంపించాలి.. పూనెం ప్రదీప్

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 26 /అక్షరం న్యూస్ :**
ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం పట్టణంలో విచ్చలవిడిగా చట్ట ఉల్లంఘన జరిపి వందలాది అక్రమ బహుళ అంతస్తులు నిర్మాణాలు చేపడుతున్నారని అనేకమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా నిమ్మక నీరెత్తినట్లు వ్యవహరించడం వల్లనే ఇంత ఘోర ప్రమాదం జరిగిందని మానవ హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీపతి శ్రీనివాస్ అనే వ్యక్తి భక్తి ముసుగులో ఎటువంటి అనుమతులు లేకుండా 35 సంవత్సరాల క్రితం నిర్మించిన ఇంటిపై 6 అంతస్తుల అక్రమ నిర్మాణం చేపడుతున్నాడని తక్షణమే నిర్మాణాన్ని నిలుపుదల చేసి కూల్చివేయాలని ఎంతమంది అధికారులకు ఫిర్యాదు చేసిన ఉపయోగం లేకుండా పోయిందన్నారు. భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి దృష్టికి తీసుకువెళ్లి సమస్య వివరించగా గ్రామపంచాయతీ కార్యదర్శి పిలిపించి తక్షణమే అక్రమంగా నిర్మించిన అంతస్తులనుకూల్చివేయాలని ఆదేశించిన గ్రామపంచాయతీ అధికారి పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి అధికారుల సూచనలను లెక్క చేయకపోవడం వల్లనే ఈరోజు ఇంతమంది చావుకు కారణమయ్యారని ఆయన అన్నారు. 9 అంగుళాల పిల్లర్ పై 6 అంతస్తులు ఎలా నిలబడతాయని అధికారులను ప్రశ్నించిన పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఐటీడీఏ పీవో, జిల్లా పంచాయతీ అధికారి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించమని వినతులు ఇచ్చిన పరిష్కారం జరగక ప్రాణాలు పోవడం జరిగిందన్నారు. దీనిపై గతంలోనే తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, జాతీయ మానవ హక్కుల కమిషన్ లో కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన



తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రాణాలు పోయేందుకు కారణమైన పంచాయతీ అధికారులపై కేసు నమోదు చేసి జైలుకు పంపించాలని ఆయన డిమాండ్ చేశారు. భద్రాచలంలో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై ఇప్పటికైనా కఠిన చర్యలు తీసుకొని ఎల్ టి ఆర్ కేసులు నమోదు చేసి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఆయన కోరారు.

## రాష్ట్ర స్థాయిలో జరిగే పవర్ లిఫ్టింగ్ పోటీలకు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ లో జిల్లాస్థాయి ఎంపిక పోటీలు

**జిల్లా అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జీవి రామిరెడ్డి.**

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 26/ అక్షరం న్యూస్ :**
హైదరాబాదులోని రామంతపూర్ లో ఏప్రిల్ నెల 18 19 తేదీలలో జరగబోయే క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు మరియు మే నెలలో జరగబోయే ఎక్విప్డ్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు, జిల్లాస్థాయి టీం కొరకు ఎంపిక పోటీలను భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ సెంటర్లో ఏప్రిల్ 1వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ మాస్టర్స్ అన్ని విభాగాలలో క్లాసిక్ మరియు ఎక్విప్డ్ ఎంపిక పోటీలను నిర్వహించడం జరుగుతుంది. పోటీలలో పాల్గొనే క్రీడాకారులు మీ యొక్క ఏజ్ ప్రూఫ్ కొరకు ఒరిజినల్ ఆధార్ కార్డును తీసుకొని రాగలరు ఈ యొక్క క్రీడా పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత భోజన సదుపాయం కలదు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి, ( భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ ) వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ ( జీవన్ హాస్పిటల్, భద్రాచలం) కోశాధికారి మహంతి వెంకటకృష్ణ జి ( సీనియర్ నేషనల్ పవర్ లిఫ్టర్ ) జాయింట్ సెక్రెటరీ గుగులోతు శోభ నాయక్ ( ఫారెస్ట్ డిప్యూటీ రేంజర్ ) తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగాపదవీ విరమణ సన్మాన కార్యక్రమం



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ మార్చి26/అక్షరం న్యూస్:**
ఎల్లారెడ్డి మండల విద్యాధి కారిగా విధులు నిర్వహిస్తున్న వెంకటేశంఈ నెల30న ఉద్యోగ పదవి విరమణ చేస్తున్న సందర్భంగా బుధవారం పట్టణ కేంద్రంలోని ముత్యపు రాఘువులు ఫంక్షన్ హాల్ లో స న్మాన కార్యక్రమం నిర్వహించారుఈ సంద ర్భంగాఏర్పాటుచేసినకార్యక్రమానికిముఖ్య అతిథులుగా జిల్లా విద్య శాఖ అధికారి రా జు ఎల్లారెడ్డి అర్డీఓ మన్నే ప్రభాకర్ హాజర య్యారు కార్యక్రమంలో భాగంగా విద్యార్థు లు పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేసి అలరించారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి రాజు మాట్లాడుతూ ఈ నెలలో ఉ ద్యోగ పదవీ విరమణ చేస్తున్నఎల్లారెడ్డి ఎం ఈఓ వెంకటేశం చాలా కాలం పాటు వివిధ పాఠశాలలో పని చేస్తూఎల్లారెడ్డి ఎంఈఓ గా విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు చేసి న సేవల గురించి కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగం చేసిన వారికి ఉద్యోగ విరణమ త ప్పదని తెలిపారువచ్చిన అతిథులుశాలువ పులమాలతో వెంకటేష్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లావిద్య శాఖాధికారు లు పిఆర్టియూ నాయకులు మండల కేం ద్రానికి చెందిన వివిధ పాఠశాలల ఉపాద్యా యులు విద్యార్థులు పాల్గొన్నారు

# ఉగాది ప్రతిభ పురస్కారం అందుకున్న గర్నేపల్లి సాయి రిషిత.


**భద్రాద్రి సంస్కృతిక వారధి తరపున చిన్నారి సాయి రిషిత కు దక్కిన ఫలితం.**

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /మార్చి 26/ అక్షరం న్యూస్ :**
భద్రాచలం కు చెందిన చిన్నారి గర్నేపల్లి సాయి రిషిత కు అతి చిన్న వయస్సు లోనే (ఆరవ సంవత్సర లోనే ) భద్రాద్రి సాంస్కృతిక వారధి తరుపున చిన్నారి కీ ఉగాది ప్రతిభ పురస్కారం అవార్డు ను ప్రముఖ నాట్య చార్యులు చల్లా కొండల రావు చేతుల మీదుగా అవార్డు తీసుకున్నారు. చిన్నతనం నుంచే అనేక ప్రదర్శనలు ఇచ్చిన సాయి రిషిత కు అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని తల్లి తండ్రులు గర్నేపల్లి విజయ్ కుమార్ అనిత తెలిపారు.




## భద్రాచలం ఘటనపై జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య తీవ్ర దిగ్భ్రాంతి

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 26/ అక్షరం న్యూస్ :**
చేపడుతున్న సహాయ చర్యలపై పూర్తి వివరాలు తెలుసుకున్నారుభద్రాచలం పట్టణములో నిర్మాణంలో ఉన్న భవనం కూలి పలువురు మృతి పట్ల పొదెం వీరయ్య తీవ్ర దిగ్బంతిని వ్యక్తం చేశారు, జరిగిన ఘటనపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు శిథిలాలు కింద చిక్కుకున్న కార్మికులను వెంటనే కాపాడేందుకు తక్షణ చెర్యలు తీసుకోవాలని, మెరుగైన వైద్య సహాయం అందించాలని వారు అధికారులను ఆదేశించారు దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలంలో ఇలాంటి ఘటనలు జరగటం దురదృష్టకరమని, చనిపోయిన కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు పరిస్థితి పూర్తిగా పర్యవేక్షించాలని అధికారులు ఆదేశించారు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా అధికారులు పగడ్బందీ చర్యలు తీసుకోవాలని కోరారు.



# భద్రాచలం గ్రామపంచాయతీ ఈఓపై చర్యలు తీసుకోవాలి.

**ఏజెన్సీ చట్టాల్ని తుంగలో తొక్కి ఇష్టనుసారంగా బిల్డింగులు కడుతున్న**
**వాటిపై చర్యలు తీసుకోకుండా వ్యవహరించిన ఈవో**
**మరణాలకి కారుకులైన ఈఓపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి.**
**సంబంధిత అధికారులు సహాయక చర్యలు చేపట్టాలి**

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /మార్చి 26 /అక్షరం న్యూస్ :**
గత కొంతకాలం నుండి భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా ఆఫ్టర్ బిల్డింగులు నిర్మాణాలు జరుగుతున్నాయని సంబంధిత అధికారులని కలిసి వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ చర్యలు శూన్యం గ్రామపంచాయతీ ఈవో కు అనేక సందర్భాల్లో దరఖాస్తులు చేసిన పై అధికారులు వచ్చినప్పుడు మొరపెట్టుకున్నప్పటికీ ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరించారు. ఆ ఫలితంగా భద్రాచలం పట్టణంలో ఈరోజు బిల్లింగ్ కుప్పకూలి ఏడుగురు మృతికి కారుకులైన గ్రామపంచాయతీ ఈఓపై సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని.కోరుకుంటున్నాం తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి సహాయక చర్యల్ని చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

## భవనంలో చిక్కుకున్న కార్మికులను రక్షించాలి.



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 26/ అక్షరం న్యూస్ :**
పట్టణం లోని బోనాల వారి వీధిలో ఆరు అంతస్తుల భవనం కూలిన ఘటనలో చిక్కుకున్న కార్మికులను యుద్ధ ప్రాతిపదిక అధికారులు కాపాడాలని. అట్టి భవనానికి అనుమతులు మంజూరు చేసిన అధికారులపై చర్యలు చేపట్టాలని బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ కోరారు..
నిరుపేద కుటుంబాలకు చెందిన కార్మిక వర్గం జీవనం కోసం పనికి వెళ్తే ఇలా జరగటం బాధాకరమని. దాదాపు పది నెలలుగా భవన నిర్మాణం జరుగుతున్న అధికారులు నోటీసులు ఇచ్చిన భవన యజమాని శ్రీపతి శ్రీనివాస్ గుట్టు చప్పుడు కాకుండా నిర్మాణ పనులు చేస్తున్నారని అధికారులు కూడా పనులు ఆపివేయడంలో విఫలమయ్యారని అన్నారు. యుద్ధ ప్రాతిపదిక అధికారులు చర్యలు చేపట్టి కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు

## ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ కు ప్రణాళికాబద్ధంగా చర్యలు.. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్..

**మండల కేంద్రంలో మోడల్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి..**
**నిరుపేదలకు లక్ష రూపాయలు మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించాలి..**
**వారం రోజులలో మంజూరైన ఇండ్ల మార్కింగ్ పూర్తి చేయాలి..**
**ఇందిరమ్మ ఇండ్లపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్..**





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 26 (అక్షరంన్యూస్)**

మండలాల్లోని పైలట్ గ్రామాలలో మంజూరు చేసిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ కు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ప్రతి మండల కేంద్రంలో చేపట్టిన మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పురోగతి, పైలెట్ గ్రామాలలో గ్రౌండ్ చేసిన ఇందిరమ్మ ఇండ్ల స్థితిగతుల వివరాలపై కలెక్టర్ మండలాల వారిగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పైలెట్ గ్రామాల్లో ఎంపిక చేసిన 850 లబ్ధిదారులలో ఇంటి నిర్మాణానికి ముందు డబ్బులు పెట్టుకోలేని 369 మంది నిరుపేదలు ఉంటే మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందించాలని నిర్ణయించామని అన్నారు. వారం రోజుల వ్యవధిలో వీరందరికీ రుణాలు అందించేలా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారితో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మండల కేంద్రాలలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌస్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అన్నారు. ఆరు మండల కేంద్రాలలో పనులు పురోగతి చాలా నెమ్మదిగా ఉందని, సంబంధిత కాంట్రాక్టర్ తో అధికారులు మాట్లాడాలని, వచ్చే బుధవారం నాటికి ఇక్కడ పనులలో వేగం పెరిగి రెండు వారాలలో పనులు పూర్తి చేయలేని పక్షంలో సంబంధిత కాంట్రాక్ట్ రద్దు చేసి ఇతరులకు కేటాయించడం జరుగుతుందని అన్నారు.ప్రతి సోమవారం మండల కేంద్రంలో జరుగుతున్న మోడల్ హౌస్ నిర్మాణం పనుల వద్ద లబ్ధిదారులతో సమావేశం నిర్వహించి తక్కువ ఖర్చుతో మంచి ఇంటిని ఎలా నిర్మించుకోవాలో అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి లబ్ధిదారుడికి ఇంటి నిర్మాణం ముందు సంపూర్ణ అవగాహన అందేలా చూడాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మమైన కార్యక్రమమని, ప్రారంభించిన ఇండ్లు ఎట్టి పరిస్థితుల్లో మధ్యలో ఆగిపోవడానికి వీలు లేదని, ప్రణాళిక ప్రకారం జాగ్రత్తగా మన జిల్లాకు మంజూరు చేసిన ఇంటి నిర్మాణ పనులు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉంటూ పర్యవేక్షించాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శి గ్రామాలలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ప్రతి దశలో అధికారులు లబ్ధిదారులకు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తూ నాణ్యతతో కూడిన ఇంటి నిర్మాణం జరిగేలా చూడాలని అన్నారు. గ్రామాలలో ఒంటరి మహిళలకు ఎవరికైనా ఇందిరమ్మ ఇండ్లు మంజూరైతే ఇంటికి సంబంధిత ఎంపీడీవో, ఎంపీఓ లేదా పంచాయతీ కార్యదర్శి బాధ్యతలు తీసుకొని నిర్మాణ పనులు జరిగేలా చూడాలని అన్నారు. మిగిలిన లబ్దిదారులు ఇంటి నిర్మాణానికి మార్కింగ్ చేసుకొని త్వరగా నిర్మాణ పనులు ప్రారంభించేలా చూడాలని అన్నారు.

జిల్లాలో మంజూరైన 850 ఇందిరమ్మ ఇండ్ల పనులు గ్రౌండ్ అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని, వారం రోజులలో వీరంతా తప్పనిసరిగా మార్క్ ఔట్ జరిగేలా చూడాలని కలెక్టర్ స్పష్టమైన సూచనలు జారీ చేశారు. ఎల్ 1, ఎల్ 2 విభాగాలలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పూర్తి వివరాలను అందించాలని అన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జెడ్పి సీఈవో దీక్ష రైనా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య ,ఈఈ హౌసింగ్ భూక్యా శ్రీనివాస్, ఈఈ పంచాయతీ రాజ్ వెంకటరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వడ్డీవ్యాపారుల ఇళ్లపై పోలీసుల దాడులు

**చెక్ బుక్కులు ప్రాంసరీనోటీసులు స్వాధీనం**
**నలుగురిపై కేసు నమోదు**
**ఎస్సై: బొజ్జ మహేష్**



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చ్ 26/అక్షరం న్యూస్:**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో అనుమతి లేని వడ్డీ వ్యాపారుల ఇండ్లపై బుధవారం సాయంత్రం ఎస్ఐ బొజ్జ మహే ష్ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వ హించారు విశ్వనీయ సమాచారం మేరకు ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ ఆధ్వర్యంలో నాలుగు బృందాలుగా ఏర్పడి గుట్టు చప్పు డు కాకుండా చీటీలతో పాటు వడ్డీ వ్యాపా రం నిర్వహిస్తున్న 8మంది వ్యాపారస్తులఇ ళ్లపై పోలీసులు మూకుమ్మడిగా సోదాలు నిర్వహించారు. వడ్డీ వ్యాపారులతో పాటు చిట్టి వ్యాపారుల వద్ద నుంచి ప్రామిసరీ నో ట్లు ఎంప్టి చెక్ లతో తోపాటువిలువైన పత్రా లను స్వాధీనం చేసుకున్నట్లు ఎల్లారెడ్డి ఎ స్ఐ బోజ్జ మహేష్ తెలిపారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పక్క సమా చారం మేరకుఎల్లారెడ్డి పట్టణంలో 8 మం ది వ్యాపారస్తుల ఇళ్లపై దాడులు నిర్వహిం చగా నలుగురి వద్ద విలువైనపత్రాలు లభిం చడంతో నలుగురిపై కే సు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్ర మంలో ఎస్సై బొజ్జమ హేష్ ఆధ్వర్యంలో పోలీసు బృందాలు పాల్గొన్నారు

## ప్రశాంతంగా జరుగుతున్న పదవ తరగతి పరీక్షలు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**10వ తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసినజిల్లా కలెక్టర్..**





**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 26 (అక్షరంన్యూస్)**

జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్, రిక్కా బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షా సెంటర్ ను తనిఖీ చేసి, పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి జిల్లాలో 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా విద్యార్థులకు చల్లని త్రాగు నీరు సరఫరా చేయాలని, పరీక్ష కేంద్రానికి వచ్చే ప్రతి విద్యార్థినీ క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించాలని తెలిపారు. ఈ సందర్భంగా జరుగుతున్న పరీక్ష వివరాలు అడిగి తెలుసుకున్నారు. రిక్కా బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం జరుగుతున్న మ్యాథ్స్ పరీక్షకు 250 మంది విద్యార్దులను కేటాయించగా, 100 శాతం విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, పరీక్షా కేంద్రాల్లో విద్యార్దులను చెక్ చేసి లోపలికి అనుమతిస్తున్నట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. జిల్లా కలెక్టర్ పరీక్షా కేంద్రం తనిఖీ సమయంలో చీఫ్ సూపరింటెండెంట్ కె. శేఖర్ రావు, డిపార్ట్మెంట్ అధికారి ఎన్. శ్రీనివాస చారీ, సిట్టింగ్ స్క్వాడ్ సురేందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఎంపిహెచ్ఏ (ఎం) సిహెచ్. శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# మహిళా మార్ట్ ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**ఓపెన్ స్పేస్ లో పార్కింగ్ తో పాటు రిటైల్ బిజినెస్ ఏర్పాటు..**
**మహిళా మార్ట్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్...**





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 26 (అక్షరంన్యూస్)**

మహిళా మార్ట్ ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ సీక్వెల్ రోడ్డులోని మహిళా మార్ట్ ఏర్పాటు చేయు భవనం వద్ద పనులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి పరిశీలించి, చేయవలసిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి మహిళా మార్ట్ ముందు భాగంలో ఉన్న ఓపెన్ స్పేస్ లో పార్కింగ్ సౌకర్యం కల్పించాలని, ఓపెన్ స్పేస్ లో టైల్స్ వేసి రిటైల్ బిజినెస్ క్రింద ఫుడ్, టీ స్టాల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.మహిళా మార్ట్ వద్ద గ్లాస్ ఎంట్రీ ఏర్పాటు చేయాలని అన్నారు. మహిళా మార్ట్ నిర్వహణ కట్టుదిట్టంగా ఉండాలని, నీట్ గా మెయింటైన్ చేయాలని కలెక్టర్ తెలిపారు. మహిళా మార్ట్ లో స్వశక్తి మహిళా సంఘాల చే తయారుచేసిన పదార్థాలు విక్రయించడం జరుగుతుందని, ఉత్పత్తుల వివరాలు, తయారీ విధానం, అమ్మే మహిళ గ్రూప్ స్టోరీ నీ డాక్యుమెంట్ చేస్తూ ప్రదర్శించాలని అన్నారు. మహిళ మార్ట్ మొదటి అంతస్తులో ఉన్న రూం లను మార్కెట్ డిమాండ్ ప్రకారం ఉపయోగంలోకి తీసుకొని రావాలని అన్నారు. మహిళా మార్ట్ లో పెట్టే వస్తువుల స్టాక్ నిల్వలు పకడ్బందీగా భద్రపరిచేందుకు ఏర్పాట్లు ఉండాలని అన్నారు. మహిళా మార్ట్ లో పనిచేసే సిబ్బందికి లంచ్ రూమ్, ఇతర వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు.మహిళా మార్ట్ లో బిల్లింగ్ విధానం, స్టాకింగ్ తదితర అంశాలపై మహిళలకు శిక్షణ అందించాలని, డి- మార్ట్ విధానంలో ఇక్కడ బిల్లింగ్ వ్యవస్థ ఉండేలా చూడాలని కలెక్టర్ సూచించారు. మహిళా మార్ట్ వద్ద ఎల్.ఈ.డి లైటింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లా బ్రాండింగ్ వచ్చేలా లోగో, స్టిక్కరింగ్ డిజైన్ తయారు చేయాలని, ప్రైవేట్ షాపింగ్ మాల్స్ లో అనుసరిస్తున్న మోడల్ లను పరిశీలించి మహిళ మార్ట్ ప్రత్యేకతగా ఉండేలా తయారు చేయాలని, మహిళా మార్ట్ ను వ్యాపార దృక్పథంతో లాభాలు వచ్చే విధంగా నడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సన్యాసయ్య, అడిషనల్ డి.ఆర్డీఓ నూరోద్దీన్, పంచాయతీ రాజ్ ఈఈ వెంకట్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## ఉన్నత స్థాయికి చేరుకోవడమే లక్ష్యంగా కృషి చేయాలి.. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఆర్థికంగా బలోపేతం కావడం మహిళలకు కీలకం**
**గిరిజన సంక్షేమ బాలికల గురుకుల డిగ్రీ కళాశాలలో**
**నిర్వహిస్తున్న జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 26 (అక్షరంన్యూస్)



మనం ఎన్నుకున్న రంగంలో అత్యున్నత స్థాయికి ఎదగడమే లక్ష్యంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం తనికెళ్ళలోని తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల డిగ్రీ కళాశాలలో జిల్లా ఉపాధి అధికారి కార్యాలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూలి ప్రపంచ వ్యాప్తంగా మహిళల పట్ల చిన్న చూపు ఉన్న దశలో ఎలాంటి చర్చ లేకుండానే మహిళలకు ఓటు హక్కును మన భారత దేశం కల్పించిందని అన్నారు. ఆర్థికంగా బలోపేతం కాక పోవడమే మహిళల పట్ల ఉన్న వివక్షకు కారణమని గమనించిన ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం అమలు ప్రారంభించిందని అన్నారు. చదువులో బాలుర కంటే అధికంగా బాలికలు రాణిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ఆడపిల్ల పుడితే గర్వ కారణం అని చాటి చెప్పేందుకు జిల్లాలో గర్ల్ ప్రైడ్లి అనే వినూత్న కార్యక్రమం ప్రారంభిస్తున్నామని, జిల్లాలో ఎక్కడ ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారి స్వీట్ బాక్స్ తో వెళ్ళి ఆ కుటుంబానికి శుభాకాంక్షలు తెలుపడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం సంక్షేమ హాస్టల్లో ఉన్న బాలికలకు అధిక బాధ్యత ఉందని, మిమ్మల్ని ఆదర్శంగా తీసుకునేందుకు చాలామంది ఎదురు చూస్తున్నారని, మీరు రాణించి అందుబాటులో ఉన్న అవకాశాలను వినియోగించుకొని ఉన్నత స్థాయికి చేరుకొని నలుగురికి ఆదర్శం కావాలని కలెక్టర్ తెలిపారు.గత తరాల మహిళలకు చదువుకునేందుకు అవకాశాలు లభించలేదని, తన అమ్మమ్మ పెళ్లి తర్వాత చదువుకున్నారని, ప్రస్తుతం తమ కుటుంబం అంతా చదువుకొని మంచి స్థానంలో ఉండేందుకు అమ్మమ్మ కారణమని, తన భార్య కూడా యూపిఎస్సి రాసి ఢిల్లీలో ఉన్నత బాధ్యతలో ఉన్నారని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సమయంలో మహిళలకు ధైర్యం కల్పించి ఎన్నికల విధులు కేటాయిస్తే చిత్తశుద్ధితో నిర్వహించి నాలుగు కోట్ల నగదు, మద్యం, బంగారం జప్తు చేసి పారదర్శకంగా ఎన్నికల నిర్వహణలో కీలకమైన పాత్ర పోషించారని కలెక్టర్ తెలిపారు. మహిళలకు చేయలేని పని అంటూ ఏదీ ఉండదని, మనలో ఉన్న సామర్థ్యంపై నమ్మకం పెంచుకోవాలని అన్నారు.మన జీవితంలో ధైర్యం చేస్తేనే పైకి ఎదుగుతామని, ఇతరుల మాటలు పట్టుకుంటే ఏమీ సాధించలేమని అన్నారు. ప్రతి రంగంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలనే లక్ష్యాన్ని ప్రతి మహిళ నిర్దేశించుకోవాలని అన్నారు.

ఖమ్మం జిల్లా ప్రభుత్వ విద్యా సంస్థలలో ఉత్తమమైన ప్రతిభ కలిగిన విద్యార్థినులు ఉన్నారని, వీరికి ప్రైవేట్ కంపెనీలోఅవకాశం కల్పిస్తే తప్పనిసరిగా రాణిస్తారని, కంపెనీలకు విశ్వాసంగా ఉంటూ వాటి అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తారని కలెక్టర్ తెలిపారు. చిన్నతనంలో 7వ తరగతి చదివే సమయంలో విజయలక్ష్మి మేడం అనే టీచర్ బోధన పద్ధతులు మార్చి తనపై తీసుకున్న శ్రద్ధ కారణంగానే తాను నేడు కలెక్టర్ స్థాయికి చేరుకున్నానని అన్నారు. టీచర్ల విలువ ఎప్పటికీ మర్చిపోవద్దని, వారి శ్రమ ఫలితం వృధా కాకుండా ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత మనం మరో నలుగురికి సహాయం చేయాలని, సమాజంలో ఇతరుల అభివృద్ధికి మనం తోడ్పాటు అందిస్తే వచ్చే సంతృప్తి మరో కార్యక్రమంలో ఉండదని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి మాట్లాడుతూలి మా పాప మా ఇంటి మణి దీపం అనే కార్యక్రమాన్ని జిల్లాలో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. చదువు మాత్రమే మనల్ని కాపాడుతుందని, ఈ అంశం ప్రతి మహిళ గుర్తుంచుకోవాలని అన్నారు.

ప్రస్తుత జాబ్ మేళాలో మనకు వచ్చేది మొదటి అవకాశం మాత్రమేనని, హైదరాబాద్, బేంగళూరు వంటి నగరాల్లో అనేక అవకాశాలు వస్తాయని, మన ప్రతిభను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ ఇంటర్వ్యూ ప్రక్రియను పరిశీలించారు.

అంతకు ముందు ప్రిన్సిపాల్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురుకులం నిర్వహణ, అభివృద్ధి పనులపై సమీక్షించారు. జాబ్ మేళాలో వచ్చిన కంపెనీలు, ఉపాధి అవకాశాల గురించి చర్చించారు. జాబ్ మేళాలో ఎంపికైన మహిళలకు ఫైనాన్షియల్ ప్లానింగ్ పై శిక్షణ అందించాలని అన్నారు.

మహిళలకు ఆర్థిక స్వావలంబన చాలా ముఖ్యమని అన్నారు. ప్రస్తుతం వచ్చే జాబ్స్ ఎలా ఉంటాయ్, భవిష్యత్తులో ఎటువంటి అవకాశాలు వస్తాయి, ఎటువంటి కోర్సులు నేర్చుకోవాలి, రాబోయే రోజుల్లో మరో డీగ్రీ ఎలా పొందాలి వంటి అంశాలను ప్లాన్ చేసుకునేలా మహిళలను సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు.

గురుకుల హాస్టల్ లో ఫర్నిచర్, బుక్స్ కోసం ప్రతిపాదనలు అందించాలని అన్నారు. మార్చి లోపు గ్రౌండ్ చేసేందుకు ఆస్కారం ఉన్న ప్రతిపాదనలు మాత్రమే పంపాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. రజిత, ఉపాధ్యాయులు, కంపెనీ ప్రతినిధులు, విద్యార్థినులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సన్నబియ్యం పంపిణితో

## మా పేదోళ్ల ఇంట ఉగాది పండుగ..

### - కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా 26 (అక్షరంన్యూస్)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న సన్న బియ్యంను ఉగాది పండుక్కి పంపిణీ చేస్తే మా పేదోళ్ల ఇంట్లో నిజమైన ఉగాది పండుగను జరుపుకుంటామని కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆయన బుధవారం మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీకి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోందని నిరుపేదలకు చెందాల్సిన రేషన్ షాపులోని దొడ్డు బియ్యం అక్రమార్కులు రాష్ట్రాలు దాటించి సొమ్ము చేసుకుంటున్నారని పేదల
నోటికి చెందాల్సిన అన్నం దొంగల పాలవుతుందని భావించి ఎలాగైనా నిరుపేదలకు న్యాయం చేయాలని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ముఖ్యమంత్రి తో పాటు పౌర సరఫరాల మంత్రి దృష్టికి తీసుకువెళ్లి సన్న బియ్యం పంపిణి చేస్తేనే బియ్యం దొంగలకు అడ్డుకట్ట వేయొచ్చని చర్చించి సన్న బియ్యం ప్రజలకు పంపిణి చేసేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు నిరుపేదల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అందుకు అనుగుణంగా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీకి ప్రజా ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని, ఇందులో భాగంగా పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సొంత నియోజకవర్గమై న హుజూర్ నగర్లో ఈ పథకాన్ని ఉగాది పండుగ పర్వదినమా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌర సరఫారల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించడం మా నిరుపేదలకు ఆనందంగా ఉన్నదనీ సన్న బియ్యం పంపిణి చేసి నిజమైన పెదలపార్టీ కాంగ్రెస్ పార్టీ అని నిరూపించిందని, రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ఏడాదిలో, రెండు సీజన్లలో సేకరించే సన్న ధాన్యాన్ని బియ్యంగా మార్చి ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు పంపిణీ చేసేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించడం, ప్రభుత్వ కృషికి నిదర్శనమని అన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులకు, నియోజకవర్గ ఎమ్మెల్యేకు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

## బయ్యారం చెక్ పోస్ట్ను

## సందర్శించిన డీఎస్పీ రవీందర్ రెడ్డి

### -అక్రమ ఇసుక లారీలను అరికట్టాలి..



**భద్రాద్రికొత్తగూడెం, పినపాక, మార్చి 26 (అక్షరంన్యూస్):**
మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి బి టి పి ఎస్,మరియు ఏడుళ్ల బయ్యారం చెక్ పోస్టులను బుధవారం సందర్శించారు. బొగ్గు టిప్పర్లు మరియు ఇసుక లారీలు రోడ్లపై నిలిపి ఉంచరాదని , భద్రతా నియమాలు పాటించాలని అన్నారు. అలాగే చెక్ పోస్ట్ లో నిత్యం లారీలను తనిఖీ చేస్తూ అక్రమ ఇసుకను అరికట్టాలని బి టి పి ఎస్ అధికారులకు ఏడుల్ల బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ కు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇ. బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు

## సింగపురం ఇందిర పరామర్శ



**జనగామజిల్లా /రఘునాథపల్లి/(అక్షరం న్యూస్)మార్చి 26:**
మండలంలో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర బుధవారం పరామర్శించారు. మండలంలోని నిడిగొండలో మృతి చెందిన నిడిగొండ పీఏసీఎస్ డైరెక్టర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు లింగాల జోగారెడ్డి, శ్రీమన్నారయణపురం మాజీ సర్పంచ్ గొల్లూరి అయిలయ్య, ఇబ్రహీంపూర్ మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి తండ్రి నరసింహా రెడ్డి, మండల కేంద్రానికి చెందిన కంచనపల్లి పీఏసీఎస్ చైర్మన్ చీమలపాటి రవిందర్ కుటుంబ సభ్యులను సింగపురం ఇందిర పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మేకల నరేందర్, లోనే శ్రావణ్ కుమార్, ఎండి. బాషుమియా. సుదర్శన్. శ్రీనివాస్, కడారి రవి, భాస్కర్ రెడ్డి, కో లిపాక మల్లేష్, అల్లిబిల్లి కృష్ణ, అబ్బాస్ మియా. కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు పూర్వ విద్యార్థులు ప్యూరిఫైడ్ వాటర్ప్లాంట్ బహూకరణ



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మార్చి -26(అక్షరం న్యూస్ )**
ముస్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు కు ఎస్ఎస్సి 1984-85 పూర్వవిద్యార్థులు రు 65000 వేల విలువ చేసేవాటర్ ప్యూరిఫైయర్ వితరణ చేసారు.ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి ప్రారంభించారు. విద్యను అభ్యసించిన పాఠశాల కు త్రాగు నీటి కోసం వితరణ పై అభినంధించి కృతజ్ఞతలు ఈ కార్యక్రమం లో 1984-85 ఎస్ఎస్ సి పూర్వ విద్యార్థుల బ్యాచ్ కన్వీనర్ నార్ల శ్రీనివాస్ ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్, డాక్టర్ కాజా నసీరుద్దీన్ మద్ది రవి ఎం శ్రీనివాసరావు సతీష్ మెంగని లింగన్న వెలుమల ప్రభాకర్ రెడ్డి బండారి మల్లేశం ఎన్ గోపాల్ రావు శ్రీనివాస్ రెడ్డి నరసింహారెడ్డి దూలం లక్ష్మీనారాయణ మీసా బుచ్చయ్యమాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## స్నేహితుడికి ఆర్థిక సహాయం



**కాల్వశ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, మార్చి 26 అక్షరం న్యూస్:**
స్నేహితుడికి ఆర్థిక సాయం అందించి తోటి స్నేహితులు మానవత్వం చాటుకున్నారు మండలంలోని చిన్నరాత్ పల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు బందెల రాజశేఖర్ కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తన కుడి కాలు కోల్పోయిన విషయం తెలిసిందే ఈ విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 1999 -2000 సంవత్సరంలో పదవ తరగతి వరకు చదివిన తోటి స్నేహితులు బుధవారం 18 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించి మానవత్వం చాటుకున్నారు ఇందులో పెద్దవేన రాజు, జాలిగం రమేష్, తనుగుల నవీన్, నాగుల మల్యాల కిషన్, ఎండి అహ్మద్ పాషా, కోట లింగమూర్తి పాల్గొన్నారు

## కేటీఆర్ సేన పై బీజేపీ ఫైర్



**రాజన్న సిరిసిల్ల/ మార్చి 26 అక్షరం న్యూస్:**
పేరుకే కేటీఆర్ సేన.. చేసేవాన్ని రియల్ ఎస్టేట్ దందాలు అని ముస్తాబాద్ బీజేపీ నాయకులు ఏద్దేవా చేశారు. కేటీఆర్ పేరు మీద సైన్యం, సేన, అనే టీమ్ లు ఎవి లేవు అని, అలాంటివి వాటితో నాకు సంబధం లేదు అని స్వయంగా కేటీఆర్ గతంలో ప్రకటించారని గుర్తు చేశారు.. ఒకప్పుడు కేకే సేన గా.. ఇప్పుడు కేటీఆర్ సేన పేరుతో కొందరు గుర్తింపు లేని వ్యక్తులు చలామణి అవుతున్నారని అన్నారు. వారి వ్యక్తిగత సంపాదన, దందాలకోసం ఇలాంటివి చేస్తున్నారని,గతం లో కేటీఆర్ ను గాడిద మీద ఊరేగింపు చేసి ప్రస్తుతం దేవుడు ఎలా అయ్యాడు? అని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ప్రశ్నించారు ? మీకు మీ పార్టీ బీ ఆర్ ఎస్ లేదా తెరాస అని చెప్పుకొని తిరిగే దమ్ము లేక ఇలా సేన ల పేరిట పబ్లిసిటీ కోసం, వెక్కిలి చేష్టలు చేస్తే అన్నీ రాజకీయ పార్టీలు మీ యొక్క వ్యవహార శైలిని గమనిస్తున్నాయి అని హెచ్చరించారు. దమ్ముంటే కేటీఆర్ సేన నిజమే అని కేటీఆర్ అంగీకరిస్తాడా అని ప్రశ్నించారు ? ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి మీస సంజీవ్ మండల ప్రధాన కార్యదర్శులు సౌల్ల క్రాంతి కుమార్,బాధ నరేష్, చిట్నేని శ్రీనివాస రావు, మేంగని మహేందర్, గుండవెని తిరుపతి లు పాల్గొన్నారు

## తాగునీటి కోసం రోడ్డెక్కిన మహిళలు



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మార్చి -26(అక్షరం న్యూస్ )**
ముస్తాబాద్ మండల కేంద్రం లోని హరిజన కాలనీ లో వారం రోజులుగా తాగునీటి సరఫరా సరిగ్గా ఉండడం లేదు. అధికారులకు మొర పెట్టుకున్నా పట్టించుకోకపోవడంతో బుధవారం సాయంత్రం మహిళలు ఖాళీ బిందెలు, బకెట్లు, నీళ్ల క్యాన్లతో ఆందోళనకు దిగారు
కొన్ని రోజుల నుండి తాగు నీటి ఎద్దడి నెలకొంది.గత 15 రోజులుగా తమ వీధిలో తాగునీటి సరఫరా జరగడం లేదని ఆందోళన చేపడుతూ బుధవారం రోజు కొందరు మహిళలు రోడ్డెక్కి ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. తమ కాలనీలో తాగు నీరు రావడం లేనందున ఇతర కాలనీలలో ఇండ్లలోకి వెళ్లి నీరు తెచ్చుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు కొన్ని రోజుల నుండి తాగునీరు సమస్య ఉందని, ఈ విషయాన్ని పట్టించుకునే వారే కరువయ్యారన్నారు. అధికారులు గానీ నాయకులు గానీ తగు చర్యలు తీసుకోవడం లేదని రోడ్డుపైకి వచ్చి ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజుల తరబడి తాగు నీటిని ఇతర కాలనీల నుండి ఎలా తెచ్చుకుంటామని ప్రశ్నించారు. ఇకనైనా అధికారులు పట్టించుకోకపోతే ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని తెలిపారు. తమ సమస్యలను పరిగణలోకి తీసుకుని తాగునీరు అందించే చర్యలను వెంటనే చేపట్టాలని స్థానికులు అధికారులను కోరారు

## రాజేష్ రెడ్డి ని సన్మానించిన


## పెద్దపెల్లి జిల్లా ఫోటోగ్రాఫర్స్



**ఓదెల/పెద్దపల్లి మార్చి 26 (అక్షరం న్యూస్)**
సౌత్ ఇండియా ఫోటో మరియు వీడియోగ్రఫీ ఫెడరేషన్ ఎస్ ఐ పి వి ఫ్ ప్రతినిధిగా నియామకమైన ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షులు, పూజ డిజి ప్రెస్ అధినేత పోతిపెద్ది రాజేష్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసి షాలోతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన పెద్దపల్లి జిల్లా అసోసియేషన్ సభ్యులు ఈ కార్యక్రమంలోపెద్దపల్లి జిల్లా ఫోటో మరియు వీడియోగ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఇర్ఫాన్, కోశాధికారి అల్లం సతీష్ పాల్గొన్నారు.

## పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకొని నిర్లక్ష్యంగా ఆటో నడిపిన డ్రైవర్ కి రు. 2000 వేల రూపాయల జరిమానా





**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మార్చి-26(అక్షరం న్యూస్)**
పరిమితికి మించి పాఠశాల విద్యార్థులను ఆటోలో ఎక్కించుకుని నిర్లక్ష్యంగా ఆటో నడిపిన గూడెం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కొమిరె అభిషేక్ కు రు 2000 వేల రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల మొదటి ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ మంగళవారం రోజున తీర్పు వెల్లడించినట్లు బుధవారం ముస్తాబద్ ఎస్.ఐ గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఎస్ ఐ తెలిపిన వివరాల ప్రకారంతేది.07.08.2024 రోజున బ్లూ కోల్ట్ కానిస్టేబుల్ ఖాసిం పెట్రోలింగ్ లో భాగంగా నామపూర్ గ్రామం ఎక్స్ రోడ్డు వద్దకు వచ్చేసరికి అతివేగంగా, నిర్లక్ష్యంగా గూడెం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కొమిరె అభిషేక్ అనే వ్యక్తి ఆటోలో పరిమితికి మించి (16 మంది విద్యార్థులు) ఎక్కించుకుని నడపడం వల్ల పాఠశాల పిల్లల ప్రాణాలకు హాని కలిగే ప్రమాదం ఉన్నదని ఆటో నడిపిన వ్యక్తి పై ,చట్ట ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని పిర్యాదు చేసాడు ముస్తాబద్ ఎస్సై గణేష్ కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీటు దాఖలు చేయగా కేసు పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి ప్రవీణ్ ఆటో డ్రైవర్ కు జరిమానా విధించినట్లు ముస్తాబద్ ఎస్.ఐ గణేష్ తెలిపారు.పరిమితికి మించి వాహనాల్లో ప్రయాణికులను ఎక్కించుకుంటే చట్టప్రకారం చర్యలు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను,విద్యార్థులను ఎక్కించుకోవద్దని, పరిమితి మించి ఎక్కించుకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ముస్తాబద్ ఎస్.ఐ తెలిపారు.

## బండి సంజయ్పై ముస్తాబాద్ ఠాణాలో ఫిర్యాదు...

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మార్చి-26(అక్షరం న్యూస్)**
హైదరాబాద్ లో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుపై నిరాధారమైన, వ్యక్తిగత ప్రతిష్టను, కుటుంబ విలువను దిగజార్చే అనుచిత వ్యాఖ్యలు చేయడంపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ముస్తాబాద్ ఎస్సై సీహెచ్. గణేష్ కు బీ ఆర్ ఎస్, కేటీఆర్ సేన శ్రేణులు పిర్యాదు చేశారు.ఈ సందర్భంగా కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, బీఆర్ఎస్ పార్టీ యూత్ జిల్లా నాయకులు శీలం స్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకులు కేసీఆర్ పై బీదర్ లో దొంగనోట్ల ముద్రణ ప్రింటింగ్ చేసినట్టు, ఆ నోట్లను ఎన్నికల్లో పంపిణీ చేశారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన నిరాధారమైన ఆరోపణలు కేసీఆర్ ప్రతిష్టను దిగజార్చేకుట్రలో భాగమని, ఈ మాటల వల్ల యావత్ తెలంగాణ ప్రజలంతా కూడా మనస్తాపానికి గురైనారని అన్నారు. ఉన్నత పదవులలో ఉన్నటువంటి వ్యక్తులు ఇలాంటి అసత్య ఆరోపణలు, నిరాధారమైనటువంటి ఆరోపణలు చేయడం చూస్తే బండి సంజయ్ గల్లీలో మాట్లాడే సిల్లీ లీడర్ లాగా మాట్లాడుతున్నాడని, ఈ అర్థంపర్థం లేని వికృతమైన మాటలు సరికాదని తను కేంద్ర మంత్రి అయినప్పటికీ కూడా ఇప్పటికీ తన మాట విధానంలో మార్పు రాలేదని ఇలాంటి తప్పుడు మాటలు మాట్లాడితే రానున్న రోజులలో తెలంగాణ ప్రజలు బండి సంజయ్ కి సరైన బుద్ధి చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు యండి. జహంగీర్, బైతి నవీన్, పుల్లూరి శ్రీనివాస్, కోడె శ్రీను, కేటీఆర్ సేన మండల అధ్యక్షుడు వంగూరి దిలీప్, ఉపాధ్యక్షుడు కరెడ్ల మల్లారెడ్డి, సురేష్, అనమేని వెంకటేష్, ఆంజనేయులు, మెంగని కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# రెవెన్యూ విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలి

**ప్రభుత్వ భూములలో ఆక్రమణల తొలగింపుకు కట్టుదిట్టమైన చర్యలు**

**పురపాలక భవన పనులు నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, మార్చి 26 అక్షరం న్యూస్:**

రెవెన్యూ విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని, ముత్తారం,కాల్వ శ్రీరాంపూర్ మండలాలలో విస్తృతంగా పర్యటించారు.మంథని మండలం లోని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం, నిర్మాణం అవుతున్న నూతన పురపాలక భవన పనులను, ముత్తారం మండలం ధర్యాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాలను, వసతి గృహం, అక్కడ ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు.మందని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్షిస్తూ,జాతీయ రహదారి 163 జీ క్రింద ముత్తారం మండలం లక్కారం గ్రామంలో సేకరించిన భూములలో ఉన్న నిర్మాణాలకు సంబంధించిన నగదు నిర్వాసితులకు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బోరు బావులు, చెట్లు, ఇతర నిర్మాణాలకు పరిహార నిధులు ప్రతిపాదనలను సంబంధిత అధికారులు వెంటనే జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్ కు పంపి త్వరగా మంజూరు అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. డివిజన్ పరిధిలో భూ శుద్దీకరణ సమయంలో జరిగిన తప్పుల సరి చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు.నీటిపారుదల శాఖ అధికారులు సర్వే రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ చెరువుల ఎఫ్టిఎల్ బఫర్ జోన్ పరిధి నిర్ధారించాలని కలెక్టర్ ఆదేశించారు. చెరువు భూములలో ఆక్రమణలు ఎక్కడైనా జరిగితే వెంటనే రికవరీ చేయాలని అన్నారు. ప్రభుత్వ భూముల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూములకు వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. మంథని పట్టణంలో నిర్మాణం అవుతున్న నూతన పురపాలక భవనం పనులు నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయానికి వచ్చే రోడ్డు అభివృద్ధి పనులను చేపట్టాలని, రోడ్డుకు ఇరువైపులా గ్రీనరీ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ధర్యాపూర్ ఆదర్శ పాఠశాల వసతి గృహాన్ని కలెక్టర్ సందర్శించి పిల్లల డార్మెంటరీ, భోజనశాల, వంటగది పరిశీలించారు.పిల్లలకు అందుతున్న భోజనం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆదర్శ పాఠశాలలో ఏర్పాటుచేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు.ముత్తారం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ భూ సేకరణ పెండింగ్ పనులను



వేగవంతంగా పూర్తి చేయాలని, ఆన్లైన్ దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కాల్వ శ్రీరాంపూర్ మండల హెడ్ క్వార్టర్ లో ఉన్న ప్రభుత్వ భూములను సందర్శించారు, ప్రభుత్వ భూములు ఎక్కడైనా కబ్జాకు గురైతే వెంటనే విడిపించాలని, కబ్జాదారుల చెర నుంచి భూమి తొలగించి ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకునే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తహసిల్దార్ ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, మంథని తహసిల్దార్ గిరి, ముత్తారం ఎంపీడీవో సురేష్, ఎంపీఓ గోవర్ధన్, కాల్వ శ్రీరాంపూర్ తహ సిల్దార్ జగదీశ్వర్ రావు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తారుపల్లిలో పశు వైద్య శిబిరం

**పశు సంపద పెంచడమే మా ధ్యేయం**

**మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి**



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా మార్చి 26 అక్షరం న్యూస్:**

మండలంలోని తారుపల్లి గ్రామంలో బుధవారం మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు పశువులకు సంబంధించినటు వంటి మందులకు మార్కెట్ కమిటీ తరపున 20వేల రూపాయలు ఇచ్చామని తెలిపారు ప్రతి గ్రామాలలో ప్రతి ఇంటికి పాడి పశువులు ఉండాలని పశు సంపద పెంచడమే వ్యవసాయ మార్కెట్ కమిటీ లక్ష్యమని పూర్వకాలంలో ఏ గ్రామంలోకి వెళ్లిన పాడినిచ్చే పశువులు, మేకలు గొర్రెలు ఎడ్లు ఉండేవని రాను రాను వాటి యొక్క సంపద పూర్తిగా తగ్గిపోతుందని కల్లాపి చల్లడానికి కూడా పేడ దొరకకుండా పోతుందని, ప్రతి ఒక్కరూ పశు సంపదను పెంచి వాటితో ఉపాధి పొందే మార్గాలు చాలా ఉన్నాయని మీకు తెలియకుంటే సంబంధిత పశుసంవర్ధక శాఖ వారి దగ్గరికి వెళ్తే అన్ని వివరాలు చెప్తారని ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే మా వద్దకు తీసుకువస్తే సత్వరమే పరిష్కరిస్తామని మార్కెట్ కంటి చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా డి ఎం ఓ ప్రవీణ్ కుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ డైరెక్టర్లు ఎనగంటి రవి , ధ్యాగేటి రామచంద్రం వెటర్నటీ డాక్టర్ పంజాల సురేష్ మూడెత్తుల సదయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గజనవేన సదయ్య, మండల యువజన సంఘం అధ్యక్షులు సొన్నాయి టెంకం శివరామకృష్ణ,మాజీ సర్పంచులు మాదాసు సతీష్, ఓరుగంటి కొమురయ్య గౌడ్, మరియు గోశాల సదానందం మొగిలి సదానందం, కొత్తూరు మొండయ్య, అటికమ్ శంకర్ గౌడ్, గూడెపుసాంబశివరెడ్డి, ఉయ్యాల శ్రీనివాస్, తారుపల్లి రైతులు, వెటర్నటి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దొంగ అరెస్ట్

**నగల దుకాణంలో తాళం పగలగొట్టి ప్రవేశం**

**100 గ్రాముల బంగారు నగలు, 40,000 నగదు దోపిడి**

**సిసి కెమెరా ఫుటేజీలా ఆధారంగా విచారణ**

**నేరం జరిగిన 24 గంటలలో దొంగతనం కేసుని చేందించిన పెద్దపల్లి పోలీసులు**



**పెద్దపల్లి ప్రతినిధి మార్చి 26 అక్షరం న్యూస్‌బీ**

సులభంగా డబ్బులు సంపాదించుకోవాలని దురాశతో ఉన్న ఓ మహిళ నగల దుకాణంలో చొరబడి దొంగతనానికి పాల్పడింది. సీసీ కెమెరాల ఆధారంతో దొంగతనం జరిగిన 24 గంటల వ్యవధిలోని పెద్దపల్లి పోలీసులు మహిళ దొంగను పట్టుకొని నగలతో పాటు నగదును స్వాధీనం చేసుకొని శభాష్ అనిపించుకున్నారు. పెద్దపల్లి ఏసీపి కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఏర్పాటు చసిన విలేకరుల సమావేశంలో దొంగతనం జరిగిన విధానం గురించి పెద్దపల్లి డిసిపి కర్ణాకర్ వివరాలు వెల్లడించారు. ఈ కేసులో పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ పర్యవేక్షణలో చాకచక్యంగా దొంగను పట్టుకున్న సీఐ ప్రవీణ్ కుమార్ తో పాటు ఎస్ఐలు లక్ష్మణరావు, బుద్దే మల్లేష్, సిబ్బందిని డిసిపి అభినందించారు. దొంగతనం జరిగిన తీరు అరెస్టుపై డిసిపి మాటల్లోనే ఈ నెల 24న రాత్రి పెద్దపల్లి పైడబజార్ లోగల బంగారు షాప్ షటర్ తాళంను గుర్తు తెలియని దొంగలు పగలగొట్టి షాప్ కౌంటర్ నందు గల బంగారు పుస్తెల తాడు, 330 బంగారు గుండ్లు, మొత్తంగా 2,50,000/- రూపాయల విలువ చేసే 100 గ్రాముల బంగారు వస్తువులు మరియు 40,000/- రూపాయల నగదును దొంగలించుకొని వెల్లినారని షాప్ ఓనర్ అయిన పైడ బజార్ కి చెందిన దేవరకొండ కరుణాకర్ గారి దరకాస్తు పై పెద్దపల్లి పోలిస్ వారు 147/2025, ఖ/సావషి 331(4), 305 గా కేసు నమోదు చేయనైనది. పై అధికారుల ఆదేశానుసారం, పెద్దపల్లి ఏ సి పి గజ్జి కృష్ణ పర్యవేక్షణలో 2 టీం లను ఏర్పాటు చేయడం జరిగినది. వారు సి సి కెమెరాల సహాయం తో మరియు సాంకేతికతను ఉపయోగించి ఈరోజు నిందుతురాలిని పట్టుకోవడం జరిగినది. నేరస్తురాలి వివరములు: లోకిని తిరుమల, భర్త పేరు గోపాల్, 38 సంవత్సరాలు, కులం:- ఎరుకల, స్వస్థలం: వీణవంక మండలం భేతిగల్ గ్రామం, ప్రస్తుతం కూనారం రోడ్, పెద్దపల్లి. రికవరీ:

1.బంగారు చైన్లు -( 26.05 గ్రా)
2.బంగారు గుండ్లు ( 75.25 గ్రా)
3, బంగారు గొట్టాలు ( 1.76 గ్రా)
4. నగదు (28,000/-

నేరం చేసిన విధానం: నిందుతురాలికి ఇద్దరు కూతుర్లు వారికీ వివాహాలు అయినాయి. భర్త 8 సంవత్సరాల క్రితం చనిపోయినాడు, నిందుతురాలు హొటల్ లో పనిచేసి గత 2 నెలలనుండి హొటల్ లో పని చేయడం ఇష్టం లేక కాలిగా ఇంటి వద్దనే ఉంటున్నది. ప్రస్తుతం తన ఖర్చులకు మరియు అవసరాలకు డబ్బులు లేక ఇబ్బంది పడుతుండడంతో ఎలాగైనా సులభంగా డబ్బులు సంపాదించాలని అనుకొని పెద్దపల్లి లోని ఏదైనా షాపు లో రాత్రి పూట దొంగతనం చెయ్యాలని నిర్ణయించుకున్నది. అలా తేది 24.03.2025 నాడు రాత్రి అందాద 11 గంటలకు తన ఇంటిలోని సుత్తెను ఒక సంచిలో పెట్టుకొని రోడ్ పై నుండి వెళ్తూ కమాన్, జెండా చౌరస్తా, అక్కడి నుండి బంగారు షాపులు ఉండే గల్లి లోకి నడుచుకుంటూ వెళ్ళి అక్కడే చౌరస్తా ప్రక్కనే ఉన్న బిల్డింగ్ మొదటి అంతస్తు లో ఉన్న బంగారు షాపు లో దొంగతనం చెయ్యాలని పైకి ఎక్కినది. అట్టి షాపు షేటర్ కు బయట ప్రక్క తాళం ను సుత్తె తో పగలగొట్టి, అట్టి షాపు లోకి వెళ్లి కౌంటర్ యొక్క తాలలను అక్కే ఉన్న స్క్రూల్ డ్రైవర్ లతో పగలగొట్టి అందులో నుండి బంగారు వస్తువులను మరియు నగదు డబ్బులను దొంగతనం చేసి అక్కడినుండి తను ఉంటున్న ఇంటికి వచ్చినది. బంగారాన్ని తరువాత ఎవరికైనా అమ్ముకుందామని తన ఇంట్లో దాచి పెట్టుకోని తను దొంగలించిన డబ్బులో నుండి 12000 రూపాయలను తన అవసరాలకు వాడుకున్నది. పెద్దపల్లి లోని నేరాలను అరికట్టే ఉద్దేశంతో ప్రతి ఇంటికో కెమెరా అనే నినాదం తో పెద్దపల్లి పోలిస్ వారు ప్రముఖ కూడళ్ళలో గత కొన్ని రోజుల నుండి కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగినది. అట్టి కెమెరాల సహాయం తో మరియు సాంకేతికతను ఉపయోగించి నిందుతురాలిని గుర్తించి పట్టుకోవడం జరిగినది. నేరం జరిగిన 24 గంటలలో కేసుని చెందించి నిందుతురాలిని పట్టుకొన్న పెద్దపల్లి ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి లక్ష్మణ్ రావు, మల్లేశం మరియు సిబ్బంది తిరుపతి, కానిస్టేబుల్స్ ప్రభాకర్, అనిల్ కుమార్, రాజు, రమేష్ లను పెద్దపల్లి కరుణాకర్ అభినందినచినారు.

# వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు



**పెద్దపల్లి టౌన్ మార్చి 26 అక్షరం న్యూస్**

ఒకే దేశం ఒకే ఎన్నిక పై పెద్దపల్లి లోని మదర్ థెరీసా ఇంజనీరింగ్ కాలేజ్ లో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కన్వీనర్ సోమారపు లావణ్య మరియు స్పీకర్ కాసిపేట శివాజీ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం దేశా అభివృధి మరియు ఆర్థికంగా దేశ బలోపేతానికి దోహదం చేస్తుందని అన్నారు దేశ భవిషత్తు భావితరాల భవిష్యత్తు కోసం మోదీ కృషి చేస్తున్నారని తెలిపారు మరియు దేశ ప్రజలకు కూడా ఇది మంచి అవకాశం అని యువత రాజకీయాలో భాగం కావాలని కోరారు తదనంతరం యూత్ పార్లమెంటరీ స్పీకర్స్ జిల్లా సెలక్షన్స్ లో ఎంపికైనా కాలేజ్ పిల్లలకీ సర్టిఫికెట్స్ ప్రదానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనువాస్ స్టేట్ కౌన్సిల్ మెంబెర్ సుల్వా లక్ష్మీనారాయణ పెద్దపల్లి మండల అధ్యక్షుడు వేల్పుల రమేష్ కన్వీనర్స్ కావేటి రాజగోపాల్ శ్రీధర్ కో కన్వీనర్ మామిడి ఉమేష్ స్వామి స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు వీహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరామర్శ



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం నియోజకవర్గం అంతర్గాం మండల పరిధిలోని పెద్దంపేట గ్రామంలో బండి ప్రసాద్ గౌడ్, మేరుగు కుమార్ గౌడ్, అనే ఇద్దరు గ్రామస్తులు, ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఇంటి పెద్దను కోల్పోయిన రెండు కుటుంబాల సభ్యులను కలిసి పరామర్శించి, వీహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్గాం మండల మాజీ జడ్పిటిసి ఆముల నారాయణ చేతుల మీదుగా ఒక్కొక్కరికి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. వాళ్ళ కుటుంబానికి భవిష్యత్తులో పూర్తి భరోసాను అందిస్తామని వీహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆముల నారాయణ మాట్లాడుతూ విషయాన్ని విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డికి తెలుపగానే వెంటనే స్పందించి, వారి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయంని అందించాల్సిందిగా తెలిపారని, వారికి పెద్దంపేట గ్రామ ప్రజలందరికీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానీ, భవిష్యత్తులో బాధిత కుటుంబాలకు పూర్తి భరోసాను వీహెచ్ఆర్ ఫౌండేషన్ అందిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దంపేట్ మాజీ సర్పంచ్ మేరుగు గురువయ్య, బీఆర్ఎస్ నాయకులు మధుకర్ రెడ్డి, పెద్దంపేట్, ఫౌండేషన్ సభ్యులు కోడిపుంజుల గురువేష్ తో పాటు, స్థానిక గ్రామ ప్రజలు, రామగుండం నియోజకవర్గ వివిధ డివిజన్ల వేహెచ్చర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు,

# గోదావరిఖని బార్ అసోసియేషన్ నిరాహార దీక్షలకు మద్దతు ప్రకటించిన బిజెపి నేత



**జ్యోతి నగర్ ఎన్ టి పి స మార్చి 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సీనియర్ లాయర్ ఇజ్రాయెల్‌పై జరిగిన కిరాతక దాడిని తీవ్రంగా ఖండిస్తూ, గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే నిరాహార దీక్షకు భారతీయ జనతా పార్టీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా లిసంధ్యారాణి మాట్లాడుతూ... "లాయర్ ఇజ్రాయెల్ " పై జరిగిన దాడి న్యాయ వ్యవస్థపై దాడి చేసినట్లే అన్నారు.ఇలాంటి ఘటనలు న్యాయ వృత్తిలో ఉన్నవారికి భద్రతపై అనేక సందేహాలను కలిగిస్తాయన్నారు.న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు అవసరం అని, ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకొని,న్యాయవాదుల సమాజానికి ప్రభుత్వం భరోసా కల్పించాలి" అని డిమాండ్ చేశారు.భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ బాధితుల పక్షాన ఉంటుందని, న్యాయవాదుల హక్కుల కోసం జరిగే ఏ పోరాటానికైనా సంపూర్ణ మద్దతు ఇస్తుందని వారు స్పష్టం చేశారు.ఇజ్రాయెల్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు బిజెపి పార్టీ వారి వెంట నిలబడుతుందని హామీ ఇచ్చారు.వారు ప్రభుత్వాన్ని ఉద్దేశించి లాయర్ ఇజ్రాయెల్‌పై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలన్నారు.. న్యాయవాదుల భద్రత కోసం ప్రత్యేక చట్టాలు అమలు చేయాలని,వారి కుటుంబానికి తక్షణ సాయం అందించాలన్నారు..భవిష్యత్తులో ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు...న్యాయవాదులకు పూర్తి మద్దతుగా భారతీయ జనతా పార్టీ ఉందని, ఇజ్రాయెల్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాడతామని ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి గారు స్పష్టం చేశారు.... ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోడూరి రమేష్, గుండబోయిన భూమయ్య నాయకులు అందెరాజుకుమార్ చారి,మామిడి వీరేశం పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ మార్చి 26(అక్షరం న్యూస్)**



గంగారం మండలంలోని మడగూడెం గ్రామానికి చెందినచుంచ సారయ్య అనారోగ్యం మృతి చెందగా వారి కుటుంబాలను పరామ ర్శించి వారి దశ దిన కర్మలకు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆర్థిక సాయం చేశారు బుధవారం గంగారం మండలం మడగూడెం గ్రామంలో ఇటీవల అనారోగ్యం కారణంగా చుంచ సమ్మయ్య గారు అనారోగ్యం కారణంగా మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క గారు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో మడ గూడెం గ్రామ పార్టీ అధ్యక్షుడు ఈసం సురేష్ మరియు గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# ఆస్తి పన్ను బకాయిలు మొత్తం చెల్లించండి 90% వడ్డీ రాయితీ పొందండి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

బకాయలతో సహా ఆస్తి పన్ను మొత్తం మార్చి 31 , 2025 లోగా ఒకే సారి చెల్లించి 90 శాతం వడ్డీ మినహాయింపు పొందే సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె, అరుణ శ్రీ ఒక ప్రకటనలో కోరారు. ఈ మేరకు జి ఓ ఆర్ టి నెం . 154 ఎం ఎ 2 తేదీ: 25.03.2025 ద్వారా ప్రభుత్వ ఉత్తర్వులు జారీ అయ్యాయని పేర్కొన్నారు. మార్చి 31 , 2025 నాటికి ఉన్న ఆస్తి పన్ను బకాయలన్నిటినీ ఏక మొత్తంలో ఒకే సారి చెల్లిస్తేనే వన్ టైమ్ సెటిల్మెంట్ కింద 90 శాతం వడ్డీ రాయితీ వర్తిస్తుందని తెలిపారు.

# దళితులకు న్యాయం సమగ్ర అభివృద్ధి జరగాలి..

## పార్లమెంటులో గళం విప్పిన పెద్దపల్లి ఎంపీ

**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా, మార్చి 26 అక్షరం న్యూస్:** పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ దేశంలోని చారిత్రాత్మకంగా అణచివేయబడిన, వ్యవస్థాపితంగా బహిష్కరిం చబడిన దళితుల గళంగా పార్లమెంట్‌లో గంభీరంగా మాట్లాడారు. సబ్‌కా వికాస్ అని చెప్పిన ప్రభుత్వం, దళితుల అభివృద్ధి కోసం నిధులు కేటాయించామన్న హామీ ఇచ్చినప్పటికీ, అసలు ఈ బడ్జెట్‌లో ఆ నిధులు ఎక్కడ ఉన్నాయిఅని ప్రశ్నించారు. దళితుల అభివృద్ధి ఎక్కడ కనిపిస్తోంది? మా హక్కైన వాటా ఎందుకు అందడం లేదు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 46 ప్రకారం ప్రభుత్వం దళితుల విద్యా, ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించాలి, సామాజిక అన్యాయాల నుండి రక్షించాలి. కానీ ఈ బడ్జెట్‌లో సంక్షేమ నిధుల కేటాయింపు కేవలం 1,65,000 కోట్లు ఇది మొత్తం బడ్జెట్‌లో కేవలం 3.25 శాతం మాత్రమేకానీదళితులు దేశ జనాభాలో 16 శాతం ఉన్నారు. మాకు తగిన వాటా ఎందుకు ఇవ్వడం లేదు. ఎంపీ గడ్డం వంశీకృష్ణ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లుదళిత వ్యాపారులకు ప్రత్యేక పన్ను రాయితీలు, విద్యా, ఉపాధి అవకాశాల పెంపు, సాంకేతిక అభివృద్ధి, పరిశ్రమల విస్తరణ కోసం ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించాలనీడిమాండ్ చేశారు.కర్ణాటక, తెలంగాణలో దళిత సమాజానికి ప్రత్యేకంగా దృష్టి సారించాలి.ఎస్సీ కాలనీల అభివృద్ధి, గృహ నిర్మాణం మెరుగుపరచాలి. తెలంగాణ దేశ జీడీపీ లో 36 శాతం కంటే ఎక్కువ వాటా ఇస్తుంటే, కేవలం 15 శాతం నిధులు మాత్రమే తిరిగి రావడం అన్యాయం%శ్రీ% అనిఎంపీకేంద్రాన్ని నిలదీశారు.ప్రధాన డిమాండ్లు: బీజేపీ కుంభ మేళా కి రైళ్లు కేటాయించినట్లుగా పెద్దపల్లి నుండి తిరుపతి,శబరిమలై కి ప్రయాణికులకు ప్రత్యేక రైలు కనెక్షన్లు కల్పించాలి.పెద్దపల్లిలో బీపీవో కేంద్రం ఏర్పాటు చేయాలి.చెన్నూరులో టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేయాలి.ఎన్‌టీపీసీ, సింగరేణి విస్తరణతో కొత్త ఉద్యోగాలు కల్పించాలి.ధర్మపురి మరియు రామగిరి దేవాలయాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలి. దళితుల కోసం కోల్డ్ స్టోరేజ్, గిడ్డంగి సదుపాయాలు అందించాలి.పెద్దపల్లి ,మంచిర్యాల లలో రైల్వే స్టేషన్ అభివృద్ధి చేయాలి.ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలంగాణకు, ముఖ్యంగా పెద్దపల్లికి తగిన నిధుల కేటాయింపులు జరగాలి అని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.దళితులకు న్యాయం జరగాలి, సమగ్ర అభివృద్ధి జరగాలి. ఇది నిజమైన వికాస్ కావాలి అని ఆయన స్పష్టం చేశారు.



# సీనియర్ ఉద్యమకారుడి తండ్రి వెంకటయ్య చిత్రపటానికి ఘన నివాళులు



**ఓదెల/ పెద్దపల్లి మార్చి 26 (అక్షరం న్యూస్)**
ఓదెల మండలంలోని కనగర్తి (కందులపల్లె) గ్రామానికి చెందిన సీనియర్ తెలంగాణ ఉద్యమ కారుడు. తెలంగాణ ఫోరం రాష్ట్ర కార్యదర్శి కందుల సదాశివ్, కందుల శ్రీనివాస్ తండ్రి కందుల వెంకటయ్య చిన్నకర్మ సందర్భంగా మృతుడు వెంకటయ్య కుటుంబ సభ్యులు లను కలిసి పరామర్శించి మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు పెద్దపల్లి జిల్లా మార్కెట్ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మరియు తెలంగాణ ఉద్యమకారులు. ఈ కార్యక్రమంలో దొడ్ల బాపూరావు, పెండం చేరాలు, మేక శ్రీనివాస్, పిట్టల శివకుమార్, కందుల అశోక్, దొడ్ల కోటేష్, గాన్ల శ్రీనివాస్, సాదినేని శ్రీధర్, కందుల అభిలాష్, కందుల రిషిత్ కుమార్, కందుల అనిల్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా ధాన్యం కొనుగోలు జరిగేలా

# పటిష్ట కార్యాచరణ రూపొందించాలి

**అదనపు కలెక్టర్ డి.వేణు**

**కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన**

**ధాన్యం రవాణా కు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేయాలి**

**ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన అదనపు కలెక్టర్**

**పెద్దపల్లి ప్రతినిధి, మార్చి -26 అక్షరం న్యూస్**
యాసంగి మార్కెటింగ్ సీజన్ జిల్లాలో సజావుగా ధాన్యం కొనుగోలు జరిగేలా పటిష్ట కార్యాచరణ రూపొందించాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో అదనపు కలెక్టర్ డి.వేణు ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,లి వరి ధాన్యం కొనుగోళ్ళు ప్రారంభించేందుకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు ఉండేటట్లుగా చూసుకోవాలని అన్నారు. నిర్దేశిత నాణ్యత ప్రమాణాలకు లోబడి కొనుగోళ్ళు నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం సరఫరా చేయాలని, ఎట్టి పరిస్థితులలో కేటాయించని రైస్ మిల్లులకు ధాన్యం సరఫరా చేయరాదని అలా చేసిన యెడల వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటి కప్పుడు ఆన్ లైన్ ఓపిఎంఎస్ లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఓపిఎంఎస్ ట్యాబ్ లను సీజన్ ప్రారంభం ముందే చెక్ చేసుకొని ఉంచుకోవాలని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వచ్చే ధాన్యం అంచనా ప్రకారం అవసరమైన వెయింగ్ యంత్రాలు,తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్, టార్పాలిన్, గన్ని సంచులు మొదలైన మౌలిక వసతులు ఉండేలా చూడాలని అన్నారు.వేయింగ్ యంత్రాలను తేమ యంత్రాల పని తీరు చెక్ చేసి సర్టిపై చేయాలని అన్నారు. త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. వేసవి దృష్ట్యా త్రాగునీటి సరఫరా ప్రత్యేక దృష్టి సారించాలని, చల్లని త్రాగు నీరు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకేట్లు పెట్టుకోవాలని అన్నారు. వడదెబ్బ తగిలితే వారికి ప్రాథమిక చికిత్స అందించే ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన టెంట్ల ను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్, జిల్లా మేనేజర్ పౌరసరఫరాలు శ్రీకాంత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు**

**ఎండల తీవ్రత దృష్ట్యా తి సుకోవాల్సిన చర్యలు, సీజనల్ వ్యాధులు నియంత్రణ ప్రణాళికపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన అదనపు కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 26 అక్షరం న్యూస్**
ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ దిశగా ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సంబంధిత అధికారులకు సూచించారు.బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎండల తీవ్రత దృష్ట్యా చేసుకోవాల్సిన చర్యలు, సీజనల్ వ్యాధులు నియంత్రణ ప్రణాళికపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ,లి రాష్ట్రం లోనే అత్యధికంగా ఉష్ణోగ్రతల నమోదు జిల్లాలలో పెద్దపల్లి మూడవ స్థానంలో ఉందని , ప్రజలు వడ గాల్పుల బారిన పడకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని అన్నారు.
ఎండ తీవ్రత వల్ల శరీరంలో నేటి శాతం తక్కువైతే ప్రజలకు వడ దెబ్బ తగిలే అవకాశం అధికంగా ఉంటుందని, మధ్యాహ్నా సమయంలో బయటకు వెళ్లకుండా ఉండడం ఉత్తమమని అదనపు కలెక్టర్ తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పనుల పని వేళలు మార్చాలని అన్నారు.ఆశా కార్యకర్తల నుంచి జిల్లా అధికారుల వరకు ప్రతి ఒక్కరి వద్ద అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. జిల్లాలో జరిగే వివిధ పంట కొనుగోలు నేపథ్యంలో రైతులకు, హమాలీ కూలీలకు, అక్కడి సిబ్బందికి వడదెబ్బ తగలకుండా ఏర్పాట్లు ఉండాలని, అవసరమైన టెంట్, త్రాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకేట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. నీటి పారుదల శాఖ, పంచాయతీ, వివిధ శాఖల కింద జరిగే పనులు దగ్గర కార్మికులకు వడదెబ్బ తగలకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకునేలా చూడాలని అన్నారు. జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలలో చల్లి వేంద్రం ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. వేసవి కాలంలో వడగాల్పుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. వడ గాల్పుల వల్ల వచ్చే ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల ను వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. వేసవి కాలంలో ప్రతి రోజు నీరు త్రాగడం, గొడుగు తీసుకుని బయటికి రావడం, వేడి గాల్పులు వచ్చే సమయంలో ఇంట్లో ఉండటం వంటి వివిధ అంశాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు.రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు అధికంగా ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో తీసుకోవాలని అదనపు సూచించారు. గతంలో అధికంగా ఫీవర్ కేసులు నమోదైన ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. నీరు నిల్వ ఉండకుండా గుంతలు పూడ్చి వేత కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. దోమలు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని, ప్రతి ఇంటిలో పాత కూలర్లు టైర్ల లో నీటి నిల్వలను తీసి వేయాలని అన్నారు. గ్రామాలలో రెగ్యులర్ ఫాగ్గింగ్ నిర్వహించేలా ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా గూడెపు జనార్దన్ రెడ్డి



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, మార్చి 26 అక్షరం న్యూస్:**
మండలంలోని మిర్జంపేట గ్రామానికి చెందిన బిజెపి నాయకులు, మాజీ ఎంపిటిసి గూడెపు జనార్దన్ రెడ్డిని బిజెపి పార్టీ మోర్చా జిల్లా అధ్యక్షునిగా నియమించారు ఈ అధ్యక్షునిగా నియామకానికి కృషిచేసిన జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ మరియు అతని అభిమాన నాయకులు మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి పార్టీ కిసాన్ మోర్చా అధ్యక్ష పదవి గూడెపు జనార్దన్ రెడ్డికి రావడంతో మిర్జంపేట గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు

## మార్చి 28న ఆర్మీ అభ్యర్థులకు

# ఉచిత శిక్షణకై ఎంపిక

### – జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి , ప్రతినిధి మార్చి – 26 అక్షరం న్యూస్**
మార్చి 28న ఆర్మీ రిక్రూట్మెంట్ లో రాత పరీక్షకు మరియు ఫిజికల్ టెస్టుకు ఉచిత శిక్షణ అందించేందుకు అర్హత కలిగిన అభ్యర్థులకు ఫిజికల్ %ఒ% మెడికల్ టెస్ట్ నిర్వహించ పడుతుందని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువత వరకు ఉద్దేశంలో పెట్టుకొని ఉద్యోగులుగా తీర్చిదిద్దాలని సంకల్పంతో సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి స్టేడియంలో ఆర్మీ అభ్యర్థులకు ఉచిత దేహదారుఢ్య, మెడికల్, వ్రాత పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఉచిత రాత పరీక్షకు సంబంధించిన మరియు శరీర దారుఢ్యము కి సంబంధించిన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మార్చి 28న అర్హత కలిగిన అభ్యర్థులకు ఉచితంగా ఫిజికల్ టెస్ట్, మెడికల్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉద్యోగం సాధించాలని, దీనికి 17 1/2 నుంచి 21 సంవత్సరాల మధ్య వయసు ఉన్న అభ్యర్థులు అర్హులని,ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు నేరుగా స్టేడియం కి వచ్చి పరీక్షలో పాల్గొనవచ్చును కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పెద్దపల్లి పట్టణ ప్రజలు

# మున్సిపల్ సిబ్బందికి సహకరించలి

### – మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్



**పెద్దపల్లి టౌన్ మార్చి 26 అక్షరం న్యూస్**
పెద్దపల్లి పట్టణంలో అన్ని వార్డులలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా కమిషనర్ పలు వార్డులో పర్యటించారు ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ప్రతిరోజు రెండు వార్డులో శానిటేషన్ డ్రైవ్ చెయ్యడం జరుగుతుంది అని ప్రతిరోజు వార్డులో మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది చెత్త ఆటో రిక్షా చెత్త ట్రాక్టర్లు వస్తున్నప్పటికీ వార్డు ప్రజలు చెత్తను ప్లాస్టిక్ కవర్లు సీసాలు మురికాలువలో పడివేస్తున్నారని వాటి వల్ల మురికినీరు వెళ్లకుండా మీఇంటి ముందే నీరు నిలిచి దోమలు ఏర్పడి రోగాల బారిన పడతారని అన్నారు దయచేసి పట్టణ ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించి చెత్త రిక్షాలకు చెత్తను ప్లాస్టిక్ కవర్లను సీసాలను వేరుచేసి అందజేయాలని అన్నారు అలాగే అమర్ నగర్ నుండి పెద్దమజిద్ వరకు జరుగుతున్న అమృత్ 2 పైప్ లైన్ పనులను ఏఈ సతీష్ తో కలిసి పరిశీలించారు పైప్ లికేజ్ పనులను త్వరగా పూర్తి చేసి పట్టణ ప్రజలకు ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాలని వాటర్ సప్లై అధికారులను ఆదేశించారు ఈకార్యక్రమంలో ఏఈ సతీష్ వార్డు ఆఫీసర్ సుధీర్ వర్క్ ఇన్స్పెక్టర్ బండి అనిల్ కుమార్ మున్సిపల్ సిబ్బంది బొంగోని అనిల్ వునుకొండ మధు పాల్గొన్నారు

# ఇటుక బట్టీల నిర్వహణలో నిబంధనలు పూజా తప్పకుండా పాటించాలి

### – పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య



**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 26 అక్షరం న్యూస్**
ఇటుక బట్టీల నిర్వహణలో నిబంధనలు పూజా తప్పకుండా పాటించాలని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య అన్నారు.బుధవారం పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య పెద్దపల్లి పట్టణంలోని అమర్ చంద్ కళ్యాణ మండపంలో ఇట్టుక బట్టిల ఓనర్లతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిపెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య మాట్లాడుతూలి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇటుక బట్టీల ఓనర్లతో సంబంధిత శాఖ అధికారులు అవగాహన సమావేశాన్ని నిర్వహించి ప్రభుత్వ నిబంధనలు, ఉత్తర్వులు, ఇటుక బట్టీల నిర్వహణలో పాటించాల్సిన విధి విధానాలపై అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. పెద్దపల్లి డివిజన్ లో ఉన్న ఇటుక బట్టీల ఓనర్లు ప్రభుత్వ నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా పరిశ్రమల అధికారి , మైనింగ్ శాఖ ఉప సంచాలకులు, లేబర్ అధికారి, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 400 ఎకరాలు ప్రభుత్వానివే

### కంచ గచ్చిబౌలి భూములపై మంత్రి శ్రీధర్‌బాబు

### కొంత మంది చెప్పేది అవాస్తవమని ప్రకటన



హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి

కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. ఆ భూమిపై కొంత మంది అవాస్తవాలు చెబుతూ వార్తలు ఇస్తున్నారని చెప్పారు. భూములపై గందరగోళ ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో స్పష్టత ఇస్తూ మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రంగారెడ్డి జిల్లా శేర్‌లింగంపల్లి మండలం కంచ గచ్చిబౌలిలోని సర్వే నం.25లో ఉన్న 400 ఎకరాల భూమిని 2003లో అప్పటి ఏపీ ప్రభుత్వం క్రీడా సౌకర్యాల అభివృద్ధి కోసం ఐఎంజీ అకాడమీకి కేటాయించిందని మంత్రి పేర్కొన్నారు. అయితే ఐఎంజీ భారత్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అకాడమీ ప్రాజెక్టును ప్రారంభించలేదని, దీంతో 2006లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు గుర్తించి కేటాయింపులు రద్దు చేసిందన్నారు. ఐఎంజీ సంస్థ కేటాయింపు రద్దును సవాలు చేస్తూ హైకోర్టును ఆశ్రయించగా.. 2024 మార్చి 7న ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థిస్తూ కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. దానిపై ఐఎంజీ సంస్థ సుప్రీం కోర్టును ఆశ్రయించగా 2024 మే 3న ఐఎంజీ వేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసిందని వివరించారు.

రెవెన్యూ రికార్డుల ప్రకారం..రెవెన్యూ రికార్డుల ప్రకారం శేర్‌లింగంపల్లి డిప్యూటీ కలెక్టర్, తహసీల్దార్‌లు 400 ఎకరాల భూమిని ప్రభుత్వ భూమిగా ధ్రువీకరించారని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. కొత్త భూ కేటాయింపు విధానం ప్రకారం 26-6-2024న తెలంగాణ పరిశ్రమల మౌలిక వసతుల సంస్థ(టీజీఐఐసీ)కు కేటాయిస్తూ రెవెన్యూ శాఖ ఉత్తర్వులిచ్చిందని తెలిపా రు. ఆతరువాత 1-7-2024న రెవెన్యూ అధికారులు టీజీఐఐసీకి భూమి ని అప్పగించారన్నారు. ఈ భూమిలోని రాతి నిర్మాణాలను, పుట్టగొడు గు ఆకారపు అపురూపమైన రాయిని గ్రీన్ జోన్‌గా ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రణాళికను కూడా సిద్ధం చేసి అమలు చేయనున్నట్లు తెలిపారు. టీజీఐఐసీ హైదరాబాద్ విశ్వవిద్యాలయం భూములను ఆక్రమించలేదన్నారు.

## విమానం ల్యాండయ్యేటప్పుడు ఎమర్జెన్సీ డోర్ తీయబోయాడు

### - ఇండిగో విమానంలో ఓ ప్రయాణికుడి నిర్వాకం



హైదరాబాద్: (అక్షరంన్యూస్)

విమానం ల్యాండ్ అవుతోన్న సమయంలో అత్యవసర ద్వారం తెరవడానికి యత్నించిన ఓ ప్రయాణికుడిపై కేసు నమోదైంది. ఈ ఘటన మంగళవారం శంషాబాద్ ఎయిర్‌పోర్టు ఔట్‌పోస్టు పోలీసస్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ బాల్‌రాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. సౌదీ అరేబియా(దామస్) నుంచి వస్తున్న 6ఈ 86 ఇండిగో విమానం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అవుతుండగా నగరంలోని చార్మినార్ కాలాపత్తర్ ప్రాంతానికి చెందిన మహ్మద్ ఖాద్రీ ఉస్మాన్(58) అత్యవసర ద్వారం తీయడానికి యత్నించాడు. దీంతో తోటి ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. గమనించిన విమాన సిబ్బంది ఉస్మాన్‌ని అడ్డుకున్నారు. దీంతో ఆయన వారితో వాగ్వాదానికి దిగారు. ఈలోగా విమానం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఉదయం 10 గంటలకు సురక్షితంగా ల్యాండైంది. పైలెట్లు ఈ ఘటనపై ఏటీసీ అధికారులకు సమాచారం అందించారు. దీంతో ఏవియేషన్ అసిస్టెంట్ మేనేజర్ ఔట్ పోస్టు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఉస్మాన్‌ని పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీసస్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు. విమానం డోర్ తెరుచుకుంటే పెను ప్రమాదం జరిగేదని ఎయిర్‌లైన్స్ అధికారులు వెల్లడించారు. అదృష్టవశాత్తు డోర్ తెరుచుకోకపోవడం వల్ల ముప్పుతప్పిందని చెప్పారు. నిందితుడిని రిమాండ్‌కు తరలిస్తామని పోలీసులు చెప్పారు.

## పరువు పోతుందని, ఆ వ్యాధి ఉన్నా కూడా బయటపెట్టలేదన్న సుహాసిని

హైదరాబాద్: (అక్షరంన్యూస్)



ఒకప్పటి అందాల నటి సుహాసిని గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. నాలుగు భాషల్లో ఎన్నో విజయాలు అందుకున్న సుహాసిని ఆరు పదుల వయసులోనూ భార్య, తల్లి, నటి, నిర్మాత, దర్శకురాలిగా ప్రేక్షకులని మెప్పించే ప్రయత్నం చేస్తుంది. అయితే సుహాసిని తాను చదువుకునే రోజుల్లో బ్యాంక్ మేనేజర్ కావాలని అనుకునేదట. ఆమె నాన్నేమో తనని ఇంజినీర్‌గానో, కలెక్టర్‌గానో చూడాలనుకున్నారు. అమ్మ తనని ఇంగ్లిష్ లెక్చరర్ చేయాలనుకునేది. కానీ అవేవీ కాకుండా.. బాబాయ్ ప్రోత్సాహంతో సినిమాటోగ్రఫీ కోర్సులో చేరిన ఆమె తర్వాత నటిగా మారింది.స్టార్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకుంది.సుమలత, ఖుష్బూ, రేవతి, లిజీ, రేఖ, పూర్ణిమ.. ఇలా పలువురు హీరోయిన్స్‌తో ఇప్పటికీ మంచి స్నేహం మెయింటైన్ చేస్తుంటుంది సుహాసిని. అయితే సుహాసని చూడడానికి చాలా అందంగా, పద్ధతిగా కనిపిస్తూ అందరి మనసులు దోచుకుంటుంది. 90వ దశకంలో స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగిన ఆమె ఇప్పుడు క్యారెక్టర్ ఆర్టిస్టుగా సపోర్టింగ్ రోల్స్ చేస్తూ అలరిస్తుంది. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో సుహాసిని ఆసక్తికర విషయాలు వెల్లడించి అందరికి పెద్ద షాక్ ఇచ్చింది. 'నాకు టీబీ సమస్య ఉంది. కానీ ఆ విషయం తెలిసిన తర్వాత కూడా భయంతో ఎవరికి తెలియకుండా జాగ్రత్త పడ్డారను. ఎవరికి ఈ విషయం తెలియకుండా ఆరు నెలల పాటు చికిత్స కూడా తీసుకున్నా అని సుహాసిని తెలిపింది. ఇక కొన్నాళ్ల తర్వాత ఈ విషయాన్ని సమాజానికి తెలియజేయాలని, అందరిలో టీబీ గురించి అవగాహన కల్పించాలని అనుకున్నట్టు సుహాసిని పేర్కొంది. అయితే ఆరేళ్ల వయస్సు ఉన్నప్పుడే సుహాసినికి టీబీ ఉన్న విషయం బయటపడిందట. కొన్నాళ్లకి అంతా సెట్ అయిన 36 ఏళ్ల వయసులో మళ్లీ టీబీ తిరగబెట్టిందట. ఈ కారణంగా సుహాసిని ఒక్కసారిగా బరువు తగ్గిపోవడం జరిగిందట. అంతేకాదు తనకు వినికిడి సమస్య కూడా మొదలయ్యిందట. అయితే చికిత్స తీసుకోవడంతో క్రమంగా సమస్య తగ్గుముఖం పట్టిందని సుహాసిని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం సుహాసిని కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# బెట్టింగ్ కేసులు సీఐడీకి

హైదరాబాద్: (అక్షరంన్యూస్)

సంచలనం సృష్టిస్తున్న బెట్టింగ్ యాప్ కేసులు సీఐడీకి బదిలీ కానున్నట్లు తెలుస్తోంది. పంజాగుట్ట పోలీసులు బెట్టింగ్ యాప్స్‌పై కేసు నమోదు చేశాక.. రాష్ట్రంలోని వివిధ జిల్లాలు, కమిషనరేట్ల పరిధుల్లోని ఠాణాలకు ఇదే అంశంపై ఫిర్యాదులు హోరెత్తుతున్నాయి. మియాపూర్ పోలీసులు కూడా మరో కేసులో దర్యాప్తు ప్రారంభించడంతో.. ఈ కేసులన్నింటినీ సీఐడీకి బదిలీ చేయాలని ఉన్నతాధికారులు భావిస్తున్నారు. బెట్టింగ్ యాప్స్ నిర్వాహకులు చాలా మంది విదేశీయులే..! చైనా కంపెనీల ప్రమేయం కూడా బయటపడుతోంది. నిర్వాహకులు రూ.వేల కోట్లను దేశం దాటించారు. యాప్స్ ప్రమోటర్లు సెలబ్రిటీలు, ఇన్‌ఫ్లూయెన్సర్లు, యూట్యూబర్లకు హవాలా మార్గాల్లో రెమ్యూనరేషన్ చెల్లించారనే ఆరోపణలున్నాయి. దీంతో.. మనీలాండరింగ్ కోణంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అధికారులు, సైబర్‌క్రైమ్ కోణంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో(సీఎస్‌బీ) ఇప్పటికే రంగంలోకి దిగగా.. ప్రభుత్వం అన్ని కేసులను కలిపి.. రాష్ట్ర స్థాయి అత్యున్నత దర్యాప్తు సంస్థ అయిన సీఐడీకి అప్పగించనున్నట్లు తెలుస్తోంది. అంతకంటే ముందే.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ అంశంపై పోలీసు ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహిస్తారని సమాచారం.సినీనటులకు ఇబ్బందులే?.. మియాపూర్ పోలీసులు నమోదు చేసిన బెట్టింగ్ యాప్స్ కేసులో పలువురు దిగ్గజ సినీ నటులు ఇబ్బందులను ఎదుర్కొనే సూచనలు కనిపిస్తున్నాయి. 19 బెట్టింగ్ యాప్స్‌నకు సంబంధించిన 25 మంది నిర్వాహకులపై ఎఫ్ఐఆర్ నమోదైన విషయం తెలిసిందే..! ఈ కేసులో పోలీసులు దూకుడు పెంచగా.. సైబరాబాద్ పోలీసు కమిషనర్, క్రైమ్స్ డీసీపీలు పక్కా ఆధారాలపై దృష్టిసారించాలని ఆదేశించినట్లు తెలిసింది. "తొందరపాటుతో చార్జ్‌షీట్ వేయొద్దు. కేసు నీరుకారకుండా.. పక్కా ఆధారాలను సేకరించి, పకడ్బందీగా ముందుకు సాగాలి. అవసరమైతే న్యాయ నిపుణుల సలహాలు తీసుకోవాలి" అని సూచించినట్లు సమాచారం. దీంతో దర్యాప్తు అధికారులు.. ఏయే యాప్‌లను ఎవరెవరు ప్రమోట్ చేశారు? అందుకోసం వారికి దక్కిన ప్రతిఫలం ఎంత? అగ్రిమెంట్ వివరాలేంటి? అనే కోణంపై దృష్టిసారించారు. ఇప్పటి వరకు జంగిల్ రమ్మీ అనే యాప్‌ను రానా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్ ప్రమోట్ చేశారని, ఏ23 యాప్‌నకు విజయ్ దేవరకొండ, యోలో 24/7 యాప్ కోసం మంచు లక్ష్మి ప్రచారం కల్పించారని నిర్ధారించారు. 19 యాప్‌లకు సంబంధించిన సమగ్ర సమాచారం సేకరించిన తర్వాత.. నిర్వాహకులు, ప్రమోటర్లను గుర్తించి, వారికి నోటీసులిచ్చి, విచారించాలని నిర్ణయించినట్లు తెలిసింది. హైకోర్టుకు విష్ణుప్రియ.. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్‌పై మియాపూర్, పంజాగుట్ట పోలీసస్టేషన్లలో తనపై నమోదైన కేసులను కొట్టివేయాలంటూ యాంకర్ బి.విష్ణుప్రియ మంగళవారం హైకోర్టులో రెండు క్వాష్ పిటిషన్లను దాఖలు చేశారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం కల్పించారంటూ వినయ్ అనే



వ్యక్తి ఫిర్యాదుతో పంజాగుట్ట పోలీసులు, ఫణీంద్రశర్మ ఫిర్యాదుతో మియాపూర్ పోలీసులు కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే..! ఈ రెండు కేసుల్లోనూ ఫిర్యాదుదారులు తనపై ఎలాంటి ఆరోపణలు చేయలేదని విష్ణుప్రియ తన పిటిషన్లలో గుర్తుచేశారు. పోలీసులకు ఫిర్యాదులు అందింది బెట్టింగ్ యాప్‌లపైనేనని, అయితే పోలీసులు సామాజిక మాధ్యమాల ప్రభావాన్ని ప్రస్తావిస్తూ తన పేరును చేర్చారని వివరించారు. పోలీసులు పెట్టిన సెక్షన్లేవీ తనకు వర్తించవని, ఈ నేపథ్యంలో ఆయా ఎఫ్ఐఆర్‌లను కొట్టివేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్లపై జస్టిస్ తుకారాంజీ ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టే అవకాశాలున్నాయి. కాగా.. విష్ణుప్రియ, రీతూ చౌదరి మంగళవారం పంజాగుట్ట పోలీసుల ఎదుట విచారణకు హాజరవ్వాల్సి ఉండగా.. వారిద్దరూ డుమ్మా కొట్టడం గమనార్హం..!

# ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ బియ్యం

### కాకినాడ ఓడ రేవుకు చేరిన బియ్యం బస్తాలు

### తొలుత 12,500 మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతి 4-5 రోజుల్లో ఫిలిప్పీన్స్‌కు బయలుదేరనున్న నౌక

హైదరాబాద్: (అక్షరంన్యూస్)

విదేశాలకు తెలంగాణ బియ్యాన్ని ఎగుమతి చేస్తామని ఆరు నెలల క్రితం ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం... తొలి అడుగు వేసింది. తొలిసారిగా 12,500 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సేకరించి... తెలంగాణ నుంచి ఏపీలోని కాకినాడ ఓడ రేవుకు పంపించింది. బియ్యం బస్తాలను ప్రస్తుతం ఓడలో లోడు చేస్తున్నారు. ఇది నాలుగైదు రోజుల్లో పూర్తి కాగానే ఫిలిప్పీన్స్‌కు పయనమవుతాయి. ఆ ఓడపై 'తెలంగాణ రైస్ టు ఫిలిప్పీన్స్' అని బ్యానర్ ఏర్పాటు చేశారు. రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ లోగోను కూడా ముద్రించారు. ఇండియా, ఫిలిప్పీన్స్ జాతీయ పతాకాలను కూడా ముద్రించారు. ఇప్పటివరకు రైస్ మిల్లర్లు, ట్రేడర్లు, ఎగుమతిదారులు మాత్రమే విదేశాలకు బియ్యం విక్రయించేవారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా బియ్యం ఎగుమతులు చేయటానికి శ్రీకారం చుట్టడం గమనార్హం. ఆరు నెలల క్రితం ఫిలిప్పీన్స్ ప్రభుత్వంతో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి జరిపిన చర్చలు ఫలప్రదం అయ్యాయి. తెలంగాణ నుంచి లక్ష మెట్రిక్ టన్నుల బియ్యం దిగుమతి చేసుకునేందుకు ఫిలిప్పీన్స్ ప్రభుత్వం అంగీకరించింది. ఈ మేరకు రాష్ట్రానికి డిమాండ్ లేఖను పంపింది. అయితే బియ్యంలో నూక శాతం 5 శాతానికి మించి ఉండకూడదని, 95 శాతం ప్రధాన బియ్యం (హెడ్ రైస్) ఉండాలని షరతు విధించింది. ఫిలిప్పీన్స్ షరతుతో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ అధికారులు రైస్ మిల్లర్లతో చర్చించారు. ముడి బియ్యం సరఫరా చేయాలని కోరారు. 25 శాతం నూకలకు బదులుగా, 5 శాతం నూకలతో బియ్యం సరఫరా చేస్తే... మిగిలిన 20 శాతానికి నష్టపరిహారం ప్రభుత్వం చెల్లిస్తుందని హామీ ఇచ్చారు. బియ్యం సరఫరా చేసిన రైస్ మిల్లర్లకు క్వింటాలుకు రూ.300 చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించేలా ఇరు వర్గాల మధ్య ఒప్పందం కుదిరినట్లు సమాచారం. మొత్తంమీద తెలంగాణ నుంచి విదేశాలకు బియ్యం ఎగుమతులకు మాత్రం అడుగుపడింది. రైస్ మిల్లర్ల నుంచి ఎప్పటికప్పుడు బియ్యాన్ని సేకరిస్తూ... విడతల వారీగా లక్ష మెట్రిక్ టన్నుల



లక్ష్యాన్ని చేరుకోవాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఉండటం గమనార్హం. ఇదిలాఉండగా కాకినాడ ఓడరేవు నుంచి ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ బియ్యంతో ఓడ బయలుదేరే రోజున మంత్రి ఉత్తమ్ కాకినాడకు వెళ్లే అవకాశాలు ఉన్నట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది. అయితే మంత్రి పర్యటన ఇంతవరకు ఖరారుకాలేదు.


### టన్నెల్ ప్రమాదం మల్లెల తీర్థం వల్లే టన్నెల్ నుంచి 20 కి.మీ లోపే ఉన్న జలపాతం..

# ఒత్తిడి పెరిగి టన్నెల్‌లోకి రావడంతో ప్రమాదం

హైదరాబాద్: (అక్షరంన్యూస్)

శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) టన్నెల్ ప్రమాదానికి దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలోని మల్లెల తీర్థం జలపాతమే కారణమా? ఆ జలపాతం నీరే టన్నెల్‌లోకి ఊటనీరుగా వెళ్లి సొరంగం పైకప్పును కూల్చిందా? అంటే.. నిపుణులు ఇదే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దేవాదుల మూడో దశ టన్నెల్‌ను చలివాగు కమ్మేసినట్లుగానే.. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను మల్లెల తీర్థం జలపాతం ముంచిందని అనుమానిస్తున్నారు. జలపాతం నుంచి వచ్చే ఊటనీటిని బయటకు పంపకుండా గ్రౌటింగ్ ద్వారా అడ్డుకోవడంతో.. ఆ నీరు అంతా ఒక్కచోటకు చేరి టన్నెల్ పైకప్పు కూలేందుకు కారణమయిందని అంటున్నారు. వాస్తవానికి ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులకు మొదటి నుంచీ ఏదో ఒక రూపంలో ఆటంకం ఎదురవుతూనే ఉంది. దాంతో 2005లో మొదలైన ఈ సొరంగ మార్గం పనులు నేటికీ పూర్తికాలేదు. ఎస్ఎల్‌బీసీ పథకంలో భాగంగా శ్రీశైలం రిజర్వాయర్ స మీపంలోని నాగర్‌కర్నూల్‌జిల్లా దోమలపెంట నుంచి అచ్చంపేట మండలం మన్నెవారిపల్లి దాకా 43.930 కిలోమీటర్ల సొరంగం తవ్వాల్సి ఉంది. దీనిని రెండు వైపుల నుంచి (ఇన్‌లెట్, ఔట్‌లెట్) తవ్వాలని నిర్ణయించారు. ఇందుకోసం రెండు టన్నెల్ బోరింగ్ మెషిన్ (టీబీఎం)లను వినియోగిస్తున్నారు. ఒకటి మన్నెవారిపల్లి నుంచి, ఇంకొకటి దోమలపెంట నుంచి తవ్వుకుంటూ వస్తున్నారు. తవ్వకం పూర్తయ్యాక ఈ యంత్రాలను టన్నెల్‌లోనే పక్కకు తరలించి.. అక్కడే మట్టితో కప్పేయాల్సి ఉంటుంది. ఇప్పటివరకు శ్రీశైలం రిజర్వాయర్‌లోని నీటిని తీసుకునే ప్రాంతం నుంచి చేపట్టిన ఇన్‌లెట్ టన్నెల్‌ను 13.936 కిలోమీటర్లు తవ్వగా, అచ్చంపేట మండలం మన్నెవారిపల్లి నుంచి 20.436 కిలోమీటర్ల వరకు తవ్వకం పూర్తిచేశారు. మరో 9.56 కిలోమీటర్ల మేర రెండువైపుల నుంచి తవ్వితే టన్నెల్ పూర్తవుతుంది.

2019 నుంచి ముందుకు సాగని పనులు.. 2019 నుంచి టన్నెల్‌లోకి ఊటనీరు వచ్చిచేరడమే కా కుండా.. మట్టి, రాళ్లు కూలుతుండటంతో సొరంగం తవ్వకం పనులు ముందుకు సాగలేదు. ఊటనీటిని తోడేస్తూ, మట్టిని తొలగించడంతో పాటు ఊటనీరు మళ్లీ రాకుండా, మట్టి, రాళ్లు పడకుండా సిమెంట్, పాలియేథిన్ గ్రౌటింగ్ చేయించారు. అయితే ఇటీవల చోటుచేసుకున్న ప్రమాదానికి ఇదే కారణమయిందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సీపేజీ (ఊటనీరు)ని గ్రౌటింగ్ చేయడంతో.. ఆ నీరు టన్నెల్ ఉదర భాగంలో ఒకే ప్రాంతంలో చేరి, ఒత్తిడితో టన్నెల్‌లోకి వచ్చిందని నిపుణులు పేర్కొంటున్నారు. వాస్తవానికి దోమలపెంటలోని టన్నెల్ నుంచి 20 కిలోమీటర్ల లోపే మల్లెల తీర్థం జలపాతం ఉంది. ఇది వటువర్లపల్లి నుంచి కొద్దిదూరం లోపలికి వెళ్లాక ఉండే సహ జ జలపాతం. ఇక్కడ ఏడాదిలో 365 రోజులూ జలపాతంలో నీళ్లుంటాయి. ఆ నీళ్లన్నీ క్రమంగా శ్రీశైలం బ్యాక్‌వాటర్‌లో కలుస్తాయి. అయితే దోమలపెంట నుంచి లోపలికి 13.95 కిలోమీటర్ల దాకా టన్నెల్ తవ్వగా.. అక్కడి నుంచి 4.7 కిలోమీటర్ల దూరంలోనే మల్లెల తీర్థం జలపాతం ఉంది. ఆ జలపాతంలో దూకే నీరే క్రమంగా టన్నెల్‌లోకి వస్తుందని, నిమిషానికి 3వేల లీటర్ల ఊటనీరు రావడం వెనుక కారణం ఇదేనని నిపుణులు గుర్తించారు. ఇప్పటిదాకా శ్రీశైలం జలాశయంలోని నీరే సీపేజీగా మారుతుందని అనుమానించగా.. తాజాగా ఆ నీరు మల్లెల తీర్థం జలపాతం నుంచి వస్తోందని నిర్ధారించారు.పరిష్కారానికి 3 మార్గాలు.. టన్నెల్ తవ్వకం ముందుకు సాగాలంటే.. మూడు పరిష్కార మార్గాలున్నాయని అధికారులు అంటున్నారు. ఇందులో ఒకటి.. వచ్చిన సీపేజీని వచ్చినట్లే తోడి శ్రీశైలం జలాశయంలోకి పంపడం, మరొకటి మల్లెల తీర్థం దిగువన ఒక చెక్‌డ్యామ్ లేదా హెడ్‌ను అభివృద్ధి చేసి, ఆ నీటిని ఎత్తిపోతల పథకం ద్వారా వటువర్లపల్లి పరిసర




ప్రాంతాల్లోని వ్యవసాయ భూములకు సాగునీరుగా అందించడం అని పేర్కొంటున్నారు. మరో ప్రత్యామ్నాయం.. టన్నెల్‌లోకి సీపేజీ దిగుతున్న ప్రదేశం నుంచే నీటిని దారిమళ్లించడమని చెబుతున్నారు. వాస్తవానికి ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో దోమలపెంట వైపునుంచి లోపలికి 13.6 కిలోమీటర్ల తర్వాత ముందుకెళ్లడం ఏమాత్రం సురక్షితం కాదని, ఏదైనా జరిగే అవకాశం ఉందని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా(జీఎస్ఐ) ఇప్పటికే హెచ్చరించింది. సరిగ్గా టన్నెల్ బోరింగ్ మెషిన్ 13.6 కిలోమీటర్ల వద్ద ఉన్నప్పుడే సొరంగం పైకప్పు కూలింది. కాగా, దేవాదుల ఎత్తిపోతల పథకంలో భాగంగా మూడో దశలో చలివాగు కిందినుంచి టన్నెల్ తవ్వుతుండగా.. చలివాగు నీరంతా టన్నెల్‌లోకి చేరి పలువురు గల్లంతయ్యారు. సరిగ్గా అదే పరిస్థితి శ్రీశైలం టన్నెల్‌లోనూ సంభవించింది.

## చిన్న, సన్న కారు రైతుల వ్యవసాయ యాంత్రీకరణ ప్రోత్సాహకానికి కేంద్రం ఏం చర్యలు చేపడుతోంది..?

- పూర్తిస్థాయి అమలుకు ప్రత్యేక విధానం అవలంబిస్తారా..?
- లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 26 (అక్షరంన్యూస్)

ఖమ్మం: రెండు హెక్టార్ల లోపు సాగు భూమి ఉన్న చిన్న, సన్న కారు రైతుల వ్యవసాయ యాంత్రీకరణ ప్రోత్సాహకానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపడుతోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. దేశంలో వ్యవసాయ యాంత్రీకరణ ప్రస్తుత స్థాయి వివరాలను కోరారు. దీనికి కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖల మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ లిఖితపూర్వక సమాధానమిచ్చారు.

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి తెలిపిన వివరాలు ఇలా..

చిన్న, సన్నకారు రైతుల వ్యవసాయ సాగుకు సంబంధించి.. యాంత్రీకరణ ప్రోత్సాహకానికి కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుంది. వ్యవసాయం మరియు రైతుల సంక్షేమ శాఖ(డీఏ%ఎ% ఎఫ్ డబ్ల్యూ), కేంద్రం ఆధ్వర్యంలో వ్యవసాయ యాంత్రీకరణ కోసం ఎస్ ఎంఏఎం సబ్ మిషన్ ద్వాం.. యంత్రాల కొనుగోలుకు రైతులకు ఆర్థిక సహాయం అందిస్తున్నాం.లి యంత్రాలు, పరికరాలను అందించేందుకు

కస్టమ్ హైరింగ్ సెంటర్ ( సీహెచ్ సీ)ల ఏర్పాటుకు ప్రోత్సాహకాలిస్తున్నాం.గ్రామస్థాయి వ్యవసాయ యంత్రాల బ్యాంక్ (ఎఫ్ఎంబీ) స్థాపనకు రూ.2.50 కోట్ల ప్రాజెక్టు వ్యయంలో 40% గ్రామీణ పారిశ్రామికవేత్తలకు అవకాశం కల్పిస్తున్నాం. గ్రామస్థాయి వ్యవసాయ యంత్రాల బ్యాంకు ప్రాజెక్టు వ్యయంలో 80% అనగా రూ.30 లక్షలు అందిస్తాం. యాంత్రీకరణ ప్రోత్సాహానికి 2025 నాటికి రూ. 8,110.24 కోట్లను వివిధ రాష్ట్రాలకు కేటాయించాం. 52,000లకు పైగా సీహెచ్ సీ, హైటెక్ హబ్, ఎఫ్ఎంబీ లు స్థాపించబడ్డాయి. 41,900కు పైగా కస్టమ్ హైరింగ్ సెంటర్లు ఏర్పాటు చేశాం. సీ ఆర్ఎం పథకం కింద 2018- 19 నుంచి 2025 ఫిబ్రవరి నాటికి రూ. 3,607 కోట్లు విడుదలయ్యాయి.బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) ద్వారా నాణ్యత, భద్రతను ప్రోత్సహించేందుకు 296 భారతీయ ప్రమాణాలను ఆచరిస్తున్నట్లు వివరించారు.

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..






**20 మందికి రూ. 5.25 లక్షల మేరకు లబ్ది ..**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 26 (అక్షరంన్యూస్)

ఖమ్మం: ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్లలో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్) చెక్కులు మంజూరయ్యాయి. ఈ మేరకు బుధవారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో వైరా, మధిర నియోజకవర్గాలకు చెందిన 20 మందికి చెక్కులను కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు, నాయకులు అందజేశారు. రూ. 5.25 లక్షల మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఎంపీ గారు ప్రత్యేక చొరవతో వేగంగా చెక్కులు మంజూరు చేయిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సర్కార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, ఓబీసీ కార్పొరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హారికా నాయుడు, నాయకులు స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, కన్నెబోయిన సీతారామయ్య, ఖమ్మం పాటి రమేష్, కృష్ణారెడ్డి, ఒంటికొమ్ము శ్రీనివాసరెడ్డి, ఉత్తేజ్ నాయక్, తాళ్లూరి రాము, తిరుమలి రెడ్డి, చింతమల్ల గురుమూర్తి, ఎయిర్టెల్ నరసింహారావు, జింగిపల్లి ప్రసాద్, మొగిలిచర్ల సైదులు, మందడపు నాగేశ్వరరావు, భాగం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థికి నవోదయ సీటు..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ వైరా 26 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా వైరా విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్లో లో చదువుతున్న సాత్విక్ రన్ అనే విద్యార్థి మునలపాడు గ్రామానికి చెందిన మేడిపల్లి రమేష్, రమ దంపతుల కుమారుడు నవోదయ సీటును సాధించారు.మంగళవారం విడుదల చేసిన నవోదయ విద్యాలయ ఆరో తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాల్లో విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ లో చదువుతున్న సాత్విక్ అనే విద్యార్థి సీట్ సాధించాడు. విద్యార్థిని అభినందిస్తూ స్కూల్ కరస్పాండెటెడ్ జయప్రకాష్, పాఠశాల ఉపాధ్యాయులు,మాజీ వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత విద్యార్థి నీ, తల్లిదండ్రులను అభినందించారు.

# వన్ నేషన్ వన్ ఎలక్షన్ దేశ అభివృద్ధికి కీలక అడుగు..

**బిజెపి పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 26(అక్షరంన్యూస్ )

పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలో పాలేరు బివిఆర్ ఫంక్షన్ హాల్లో మండల అధ్యక్షులు పుణ్యావతి అధ్యక్షతన జరిగిన మండల కార్యశాలకు ముఖ్యఅతిథిగా పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ నున్నా రవికుమార్ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు హాజరై ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ దేశ అభివృద్ధి కోసం ప్రజల సంపదను దుర్వినియోగం కాకుండా చూడటం కోసం అధికారుల సమయ పాలన వృధా కాకుండా ఉండటం కోసం దేశం ఆర్థికంగా బలపడటం పరిపాలనపై దృష్టి పెట్టడం కోసం భావితరాల భవిష్యత్తు కు బంగారు బాటలు వేయడం కోసం దేశంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే విధానాన్ని దేశంలో అమలు చేయడం కోసం మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీని వేయడం జరిగింది ఆ కమిటీ ఇచ్చిన సూచనల మేరకు దేశానికి దేశ భవిష్యత్తుకు వన్ నేషన్ వన్ ఎలక్షన్ చాలా అవసరం అని నిర్ధారించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం గ్రామాల్లో గ్రామ ప్రజల్లో విస్తృతంగా చర్చించాలని దానివల్ల జరిగే ప్రయోజనాలను ప్రజలందరికీ వివరించాలని భారతీయ జనతా పార్టీ నిర్ణయించింది నేషన్ ఫస్ట్ అనే నినాదంతోటి భారతీయ జనతా పార్టీ పాలన ఉంటుంది కావున దేశ ప్రయోజనాల దృష్ట్యా అమలు పరచాలని భారతీయ జనతా పార్టీ భావిస్తుందని దేశంలో ఎప్పుడు ఎక్కడ ఎన్నికలు జరిగినా భారతీయ జనతా పార్టీ విజయాన్ని ఎవరు ఆపలేరని గతంలో అనేక సందర్భాల్లో జరిగిన ఎన్నికల్లో స్పష్టం అయింది కానీ కొన్ని ప్రతిపక్ష పార్టీలు దీన్ని అడ్డుకోవాలని కుట్రలు పన్నుతున్నారని వారికి ప్రజలు సరైన గుణపాఠం చెప్పాలని ఈ విషయాలను గ్రామాల్లో విస్తృతంగా చర్చించాలని సమాజాన్ని చైతన్య పరచాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు నూతనంగా నియమించిన జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరావు ను కుసుమంచి మండల కమిటీ తరఫున ఘనంగా సన్మానించుకున్నారు. ఈ సందర్భంగా నెల్లూరు కోటేశ్వరావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో ముందుంటుందని దానికోసం పార్టీ నాయకత్వం అంతా కలిసికట్టుగా పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి హాట్య నాయక్ నల్లగట్టు ప్రవీణ్ మందడపు సుబ్బారావు బానోతు రవి రాథోడ్ బజ్జూరు మల్లారెడ్డి బెల్లం మురళి ఉపేందర్ రెడ్డి నరేష్ మహేందర్ వెంకట్ రెడ్డి మట్ట రాములు వెంకటేశ్వర్లు అనేకమందిని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలను కార్యకర్తలు ప్రజలకు వివరించాలి..

**బీఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తున్న అసత్య ఆరోపణలను తిప్పికొట్టాలి..**

**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సత్తా చాటాలి..**

**రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల..**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 26 (అక్షరంన్యూస్)

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలకు వివరించాలని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ పట్టణ పరిధి అయ్యప్ప నగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలోలి బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం, 200 యూనిట్లలోపు ఉచిత కరెంటు, సబ్సిడీపై గ్యాస్, రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్న ధాన్యం కొనుగోలుపై క్వింటాలుకు 500 రూపాయల బోనస్లి వంటి అనేక పథకాలు చేపడుతున్నదని, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి ప్రచారం గావించాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు తమ సత్తా చాటాలని కొత్వాల అన్నారు.

బీఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తున్న అసత్య ఆరోపణలను తిప్పికొట్టాలిలిఇటీవల బీఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై గోబెల్స్ ప్రచారాలతో ఆరోపణలు చేస్తున్నారని, కాంగ్రెస్ కార్యకర్తలు వారి అసత్య ఆరోపణలను తిప్పికొట్టాలని కొత్వాల కోరారు. రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి, రాష్ట్ర ప్రజలను తాకట్టు పెట్టిన ఘనత బీఆర్ ఎస్ ప్రభుత్వానిదే అని అన్నారు. తెలంగాణాను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు బీఆర్ ఎస్ వారికీ లేదనికొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జెడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, ఎల్ డిఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్, కాంగ్రెస్ నాయకులు ఎస్ విఆర్ కె ఆచార్యులు, కాల్వ భాస్కర్ రావు, దేవీలాల్, మిరియాల కమలాకర్, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, కొమర్రాజు విజయ్, డిష్ నాగేశ్వరరావు, సామా వెంకట రెడ్డి, పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, దారా చిరంజీవి, మస్నా శ్రీనివాస్, ఎస్ కే బాషా, డప్పు రాము, సందు ప్రభాకర్, ధర్మసోత్ ఉపేందర్, హెచ్ మధు, ఎండి షఫి, గణేష్, కొత్తపల్లి రవి, ఉండేటి శాంతివర్ధన్, తదితరులు పాల్గొన్నారు.





## పాల్వంచలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 26 (అక్షరంన్యూస్)

పాల్వంచ పట్టణంలో బుధవారం జరిగిన పలు కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల పాల్గొన్నారు.పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాస కాలనీలో సువ్వారపు వెంకటేశ్వరరావు సతీమణి మృతి చెందగా కొత్వాల పాల్గొని సంతాపం తెలిపారు.పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని కరకావాగు నివాసి భట్టు రాందాస్ కుమారుని దశదిన కర్మల్లో కొత్వాల పాల్గొని సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, రమణమూర్తి నాయుడు ( డిష్ నాయుడు), భట్టు మురళి, దారా చిరంజీవి, ఉండేటి శాంతి వర్ధన్, భట్టు వీరు, పులి సత్యనారాయణలి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంకు ఎర్త్ సైన్సెస్ మంజూరు చేయాలని సీఎంకు తుమ్మల వినతి..

- ఇప్పటికే పలుమార్లు వినతులు అందించిన మంత్రి తుమ్మల ..
- భవిష్యత్తులో జాతీయస్థాయి కార్యకలాపాలు
- విశ్వవిద్యాలయం ఏర్పాటుకు సీఎం రేవంత్ హామీ..
- సీఎం సానుకూల స్పందన పట్ల తుమ్మల హర్షం ..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 26 (అక్షరంన్యూస్)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మైనింగ్ ఇంజనీరింగ్ కళాశాలను యూనివర్సిటీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ గా అప్ గ్రేడ్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ఈ మేరకు అసెంబ్లీలోని సీఎం కార్యాలయంలో మంత్రి తుమ్మల కలిసి లేఖను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ సింగరేణి స్కూల్ ఆఫ్ మైన్స్ దేశంలోనే అత్యున్నత కళాశాల అని యూనివర్సిటీగా మారిస్తే అత్యంత ప్రయోజనం ఉంటుందన్నారు. దాదాపు 400 ఎకరాల విస్తీర్ణంలో కళాశాల ఉందని 800 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా మారిస్తే వేలాదిమంది శాస్త్రవేత్తలను తయారు చేయవచ్చు అన్నారు. నాగరికతతో పాటు పెరుగుతున్న జనాభా అవసరాలు తీర్చడంలో సహజ వనరులు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. విశ్వ విద్యాలయంగా రూపాంతరం చెందితే ఉపాధి అవకాశాలు మెరుగుపరచడంతో పాటు రాష్ట్రానికి దేశానికి ఖ్యాతిని తెచ్చిపెడుతుందన్నారు. ఎర్త్ సైన్సెస్ కు చెందిన వివిధ కోర్సులను అమలు చేస్తే పలు అంశాలలో జాతీయస్థాయిలో కార్యకలాపాలు విస్తరించే అవకాశం ఉందన్నారు. దీనికి స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల భవిష్యత్తు పర్యావరణహితం కోసం, శాస్త్రవేత్తలను తయారు చేయడం కోసం యూనివర్సిటీగా మార్చేందుకు చర్యలు తీసుకుంటానని మంత్రి తుమ్మలకు హామీ ఇచ్చారు. దీంతో మంత్రి తుమ్మల సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**ఉపాధి ఉద్యోగం......**

మైనింగ్ కళాశాలను యూనివర్సిటీగా మారిస్తే వేలాదిమంది విద్యార్థులు శాస్త్రవేత్తలు గాను పలువురికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

ఎర్త్ సైన్సెస్ వర్సిటీతో జియో కెమిస్ట్రీ, జియో ఫిజిక్స్, ప్లానెట్రీ జియాలజీ, జియో మేరపాలజీ, స్ట్రక్చర్ జియాలజీ, ఖనిజ శాస్త్రం, పర్యావరణ భూగర్భ శాస్త్రం వంటి విభిన్న కోర్సులు అందుబాటులోకి వస్తాయని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రవేశాలు కల్పించే వీలు ఉంటుందని రాష్ట్ర నలుమూలల నుంచి విద్యార్థులు చదువుతోపాటు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. భవిష్యత్తులో జాతీయస్థాయిలో కార్యకలాపాలు విస్తరించే అవకాశాలు అందిపుచ్చుకోవచ్చు అన్నారు.

# ఆడపిల్ల పుట్టడం అదృష్టం.... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





- ఆడపిల్ల పుట్టిన ప్రతి ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ ఇచ్చి శుభాకాంక్షలు అందజేయనున్న జిల్లా అధికారులు..
- అమ్మాయి పుట్టడం అదృష్టమనే భావన పెంచేలా కృషి
- మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ/మార్చి 26 (అక్షరంన్యూస్)

ఆడపిల్ల పుట్టడం అదృష్టమని, ఇంటిలో ఆడపిల్ల పుడితే స్వీట్ బాక్స్ అందించి శుభాకాంక్షలు తెలిపే విధంగా ఖమ్మం జిల్లాలో మా పాప - మా ఇంటి మణిదీపం కార్య క్రమాన్ని నేడు ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం తల్లాడ మండలం రామచంద్రపురం గ్రామంలో మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లాంఛనంగా ప్రారంభించారు. రామచంద్రాపురం గ్రామంలోని బానోతు కృష్ణవేణి-భరత్ నాయక్ దంపతులకు 2025 మార్చి 1న ఆడపిల్ల జన్మించిందని, ఈ సందర్భంగా ఈ కుటుంబానికి జిల్లా కలెక్టర్ స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శాలువాతో సన్మానించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ భగవంతుడు అవకాశం ఇస్తేతనకు ఆడపిల్ల పుట్టాలని కోరుకుంటానని, ఆడపిల్లలు చూపించే ప్రేమ మగ పిల్లలు చూపరని కలెక్టర్ తెలిపారు. చదువులలో అబ్బాయిల కంటే అమ్మాయిలు చాలా బాగా రాణిస్తున్నారని, ప్రతి తరగతిలో మొదటి మూడు స్థానాలలో అమ్మాయిలే ఉంటున్నారని కలెక్టర్ తెలిపారు. మన ఇంట్లో పుట్టిన ఆడపిల్లలకు మగ పిల్లలతో సమానంగా విద్య, వ్యాపార, ఆస్తి, అవకాశాలలో భాగం కల్పించాలని అన్నారు. అబ్బాయిలతో సమానంగా ఆడపిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, మంచి విద్య, ఇతర ప్రాంతాల కు వెళ్లి ఏదైనా సాధించేందుకు అవకాశం, ప్రోత్సాహకాలు అందజేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అమ్మాయి ఆశించిన మేరకు చదువుకున్న తర్వాత ఉద్యోగం లేదా వ్యాపారంలో స్థిరపడి సొంత ఆదాయ వనరులు సంపాదించుకున్న తర్వాత మాత్రమే పెళ్ళి గురించి ఆలోచించాలని, ఆడపిల్లల భావాలకు గౌరవం ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. సునీతా విలియమ్స్ అనే మహిళ విజయవంతంగా అంతరిక్షంలో ఉండి వచ్చారని, అంతరిక్షంలో మహిళలు అడుగుపెట్టిన నేటి హైటెక్ యుగంలోనూ కొంత మంది ఆడపిల్లలపై వివక్ష చూపడం



దురదృష్టకరమని అన్నారు. స్త్రీ పురుషుల మధ్య వ్యత్యాసం సమాజంలో తొలగించాలని, అమ్మాయి పుడితే అదృష్టంగా భావించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలిపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నేడు ప్రారంభిస్తున్నామని అన్నారు. ప్రతి రంగంలో మహిళలు రాణించి సత్తా చాటుతున్నారని అన్నారు. ఆడపిల్ల పుట్టిన వారి ఇంటికి అధికారులు వెళ్లి స్వీట్ బాక్స్ అందజేసి, ఇంట్లో అమ్మాయి పుడితే అదృష్టం అనే భావన ప్రజల్లోకి బలంగా వెళ్లేలా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం బానోతు కృష్ణవేణి, అత్తగారైన బాణోత్ ఇందిరా మాట్లాడుతూ, ఈరోజు మాకు చిరస్మరణీయమైన రోజు అని, జిల్లా కలెక్టర్ మా ఇంటికి వచ్చి మా అమ్మాయిని ఆశీర్వదించడం గొప్ప అనుభూతి అని, జిల్లా కలెక్టర్ చెప్పిన విధంగా అమ్మాయిని మంచిగా చదివించి ఉన్నత స్థానానికి ఎదిగేలా కృషి చేస్తామని, మా అమ్మాయి పెద్దైన తర్వాత కలెక్టర్ ఇచ్చిన సర్టిఫికెట్ చూపెట్టి ఈనాటి విషయాలు తెలుపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే. రామ్ గోపాల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి అయిన జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, డి. హెచ్. ఈ. డబ్ల్యూ సమ్రీన్, తహసిల్దార్, గ్రామస్తులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయత. మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్..





**పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ..**

**600 మందికి పైగా ముస్లిం సోదరులు హాజరు..**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 26 (అక్షరంన్యూస్)

పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు. ఆత్మీయత, మతసామరస్యానికి ప్రతీక అని పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ పేర్కొన్నారు. తిరుమలయపాలెం మండల పరిధిలోని జింకలగూడెం గ్రామంలో ముస్లిం సోదరులు బుధవారం ఇఫ్తార్ విందుని ఇచ్చారు. సుమారు 600 మందికి పైగా ముస్లిం సోదరులు, మత పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ%ౌ% ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. రంజాన్ పండుగ వారి జీవితాలలో సుఖసంతోషాలను నింపాలని ఆ అల్లాహ్ ను కోరుకుంటున్నట్లు శివరామకృష్ణ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ఐ కూచిపూడి జగదీష్ ఎంపీడీవో షేక్ సిలర్ ఎమ్మార్వో రామకృష్ణ మండలం మాజీ ఎంపీపీలో బోడ మంగీలాల్ కొప్పుల అశోక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బెల్లం శ్రీను యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్ సిరిగద్దె ఉపేందర్ గుగ్గిల అంబేద్కర్ షేక్ సైపుద్దీన్ షేక్ సైదా ఇమామ్ ఫయాజ్ కరీం సయ్యద్ ఇమామ్ షేక్ సప్పు షేఖ్ కరీం షేఖ్ ఇమామ్ సయ్యద్ ఉమర్ సయ్యద్ షారుక్ తదితరులు పాల్గొన్నారు.

## మానవ ఆక్రమ రవాణాను అరికట్టాలి

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మార్చి 26: మానవ అక్రమ రవాణాను అరికట్టడంలో మహిళా సంఘాల సభ్యులు ముఖ్యభూమిక పోషించాల్సిన అవసరం ఉందని వివోఏల యూనియన్ జేఏసి రాష్ట్ర అధ్యక్షురాలు మినుముల పద్మావతి అన్నారు. రఘునాథపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మానవ అక్రమ రవాణా. లైంగిక వ్యాపారం, సైబర్ ఆధారిత అక్రమ రవాణా తదితర అంశాలపై విద్యార్థులకు బుధవారం ఒక్క రోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ సైబర్ ఆధారిత అక్రమ రవాణా పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వివోఏలు అడ్డూరి లక్ష్మి, కోళ్ల కీర్తన, ఎండి. షరీఫా, కడారి శశికళ తదితరులు పాల్గొన్నారు.



# నవోదయ సీటు సాధించిన విద్యార్థిని అభినందించిన ప్రిన్సిపల్ కిషన్ గౌడ్




ఓదెల/పెద్దపల్లి మార్చి 26 (అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామంలో ప్రవేట్ వశిష్ట ఇంగ్లీష్ పాఠశాల విద్యార్థి సిరి శెట్టి వశీకర్ నవోదయ నవోదయ సీటు సాధించారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మ్యాడగొని కిషన్ గౌడ్ విద్యార్థిని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కిషన్ గౌడ్ మాట్లాడుతూగ్రామీణ విద్యార్థి ప్రతిభ - నవోదయకు ఎంపిక" స్థానికంగా ఉన్న "వశిష్ట ఇం. మీ. స్కూల్ లో"ఈ సంవత్సరం కూడా నవోదయ సీటు వచ్చిందని సిరిశేటి వశీకర్ చొప్పదండి నవోదయలో సీటు సాధించడమైనది. అని అదేవిధంగా గత "9" సంవత్సరాలలో 2016-17 నందు 1, 2018-19 నందు 1 సీటు, 2020-21 నందు ఏకంగా 5 సీట్లు, 2023-24 - 1 సీటు, 2024-25 నందు 1 సీటు సాధించి గ్రామీణ విద్యార్థుల ప్రతిభకు, వారి నైపుణ్యాలకు నిదర్శనంగా నిలుస్తుంది. ఈ వశిష్ట ఇం.మీ. స్కూల్ ప్రతి సంవత్సరం కూడా ఇలాగే సీటు సాధించడానికి గట్టి ప్రయత్నం చేస్తున్నామని పాఠశాల ప్రిన్సిపాల్ - మ్యాడగోని కిషన్ గౌడ్ మరియు అధ్యాపక బృందం తెలుపడమైనది. నవోదయ సాధించిన విద్యార్థి సిరిశేటి వసికర్ ను ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం అభినందించారు. ఈ విషయమై విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం...



**కరీంనగర్, తిమ్మాపూర్ మార్చి 26(అక్షరం న్యూస్)**

తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో సిసి రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్ మామిడి ప్రారంభించారు.. పోచమ్మ ఆలయం నుండి గ్రామానికి వెళ్లే రోడ్డుకు 20 లక్షల నిధులు మంజూరు కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.. గ్రామంలో మౌలిక సదుపాయాలకు కృషి చేస్తున్నా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుత్ అధ్యక్షులు మల్లెత్తుల తిరుపతి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేల్పుల మధు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొమ్మెర సుధాకర్ రెడ్డి, వెన్నం సుధాకర్ రెడ్డి,వెన్నం చంద్రశేఖర్ రెడ్డి, కొమ్మెర మల్లారెడ్డి, నీలం ఆది రెడ్డి,సాయిల్ల రజనీకాంత్,కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి, పోలం చంద్, తదితరులు పాల్గొన్నారు..

## గొడ్డేటి మాధవరావు జన్మదిన వేడుకలు..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 26 (అక్షరంన్యూస్)

ఖమ్మం: బిఆర్ఎస్ పార్టీ మరియు బీసీ సంఘం నాయకులు గొడ్డేటి మాధవరావు జన్మదినం సంధర్భంగా బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తదితరులు ఫోన్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం సాయంత్రం జూబ్లీపురా లో మాజీ ఎంపీ నామ క్యాంపు కార్యాలయంలో కార్యాలయ ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ ఆధ్వర్యంలో మాధవరావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవరావు తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం మాధవరావు ను శాలువ తో సన్మానించారు. ఆయన ప్రజా సేవలో చేసిన కృషిని కొనియాడుతూ, మరింత ప్రజాసేవా స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. నిత్యం ప్రజా సేవలో ఉంటూ బీసీ వర్గాల అభివృద్ధికి పాటుపడాలని ఆయనకు సూచించారు. మాధవరావు పుట్టిన రోజు సందర్భంగా వాకాదని కోటేశ్వరరావు, వేజెండ్ల సురేష్ లతో పాటు నామ సేవ సమితి సభ్యులు పాల్వంచ రాజేష్, రేగళ్ల ప్రసాద్ లు మాధవరావుకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నామ వ్యక్తిగత కార్యదర్శి నాగరాజు తో పాటు యువజన నాయకులు ఎండి షారుఖ్ అర్షాద్, వేణు, ననాబాల హరీష్, గుంటి రాజు, మానస్, ఈశ్వర్, రమణ, ఇతర ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మాధవరావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రజాసేవలో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## భద్రాచలం ఘటనపై మంత్రి తుమ్మల దిగ్భ్రాంతి..

**చేపడుతున్న సహాయ చర్యలపై. మంత్రి తుమ్మల ఆరా..**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 26 (అక్షరంన్యూస్)



భద్రాచలం పట్టణములో నిర్మాణంలో ఉన్న భవనం కూలి ఆరుగురు మృతి పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర దిగ్బ్రంతుని వ్యక్తం చేశారు. హైదరాబాదులో ఉన్న మంత్రి తుమ్మల భద్రాచలం లో జరిగిన ఘటనపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులతో ఫోన్లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు శిధిలాలు కింద చిక్కుకున్న కార్మికులను వెంటనే ఆసుపత్రికి చేర్పించి మెరుగైన వైద్య సహాయం అందించాలని మంత్రి తుమ్మల అధికారులు ఆదేశించారు. దక్షిణ అయోధ్యగా పేరు కావున భద్రాచలంలో

ఇలాంటి ఘటనలు జరగటం దురదృష్టకరమని చనిపోయిన కుటుంబాలకు మంత్రి తన తీవ్ర ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పరిస్థితి పూర్తిగా పర్యవేక్షించాలని మంత్రి తుమ్మల అధికారులు ఆదేశించారు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా అధికారులు పగడ్బందీ చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల ఆదేశించారు.

## 78వేలు పలికిన తైబజార్ వేలం

రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మార్చి-26(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలంలోని పోతుగల్ గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించిన తై బజార్ వేలంపాట రు. 78000 వేల రూపాయలు పలికింది. వేలం పాటలో తొమ్మిది మంది పోటీపడి అదే గ్రామానికి చెందిన కావటి మహిపాల్, తైబజార్ ను సొంతం చేసుకున్నట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు. ఈ తై బజార్ 2025 ఏప్రిల్ నుండి 2026 మార్చి 30 వరకు ఉంటుందని పంచాయతీ కార్యదర్శి తెలిపారు ఈ కార్యక్రమం లో గ్రామస్తులు పాల్గొన్నారు

## ఖరాగ్ గ్రామంలో 10 లక్షల నిధులతో సిసి రోడ్డు పనులు

మద్నూర్ / మార్చ్ 26(అక్షరం న్యూస్ -కామారెడ్డి )

మద్నూర్ మండలం రాష్ట్ర సరిహద్దు ఖరాగ్ గ్రామంలో 10 లక్షల నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది. బుధవారం రోజున ఖరాగ్ గ్రామంలో సిసి రోడ్డు పనులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దరస్వర్ సాయిలు, మీర్జాపూర్ ఆలయం చైర్మన్ రామ్ పటేల్, చౌలవార్ హన్మాండ్లు సిసి రోడ్డు పనులకు పూజలు నిర్వహించి సిసి రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది. గ్రామంలో ఉన్నటువంటి దేవాలయం పరిసరంలో నూతన బోర్ వేసి ప్రారంభించడం జరిగింది.

# చిత్రోదయం

## ఒక్క ఏడాదిలో భాగ్యశ్రీ బోర్సే మూడు సినిమాలు





మాస్ మాహారాజా రవితేజ నటించిన మిస్టర్ బచ్చన్ సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అయ్యింది. కానీ ఈ బ్యూటీ మాత్రం స్పెషల్ అట్రాక్షన్ అయ్యింది. తెలుగులో చేసిన ఒక్క సినిమా నిరాశపరిచింది కానీ... ఈ అమ్మడు స్పీడ్ మాత్రం మాములుగా లేదు. చేసింది తక్కువ సినిమాలే అయినప్పటికీ చూస్తుండగానే స్టార్ బ్యూటీలను వెనక్కు నెట్టేస్తోంది. ప్రస్తుతం ఇండస్ట్రీలో టాక్ ఆఫ్ ది టాలీవుడ్ అవుతోంది ఈ బ్యూటీ. ఫస్ట్ సినిమాతోనే యాక్టింగ్, గ్లామర్ పరంగా మంచి మార్కులే కొట్టేసిన ఈ వయ్యారి.. ప్రస్తుతం దుల్కర్ సల్మాన్ సరసన కాంత సినిమాలో నటిస్తుంది. అలాగే విజయ్ దేవరకొండ జోడిగా కింగ్ డమ్ మూవీ చేస్తుంది. ఇవే కాకుండా తెలుగులో మరిన్ని ఆఫర్స్ కొట్టేసింది. ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేనితో కలిసి కొత్త ప్రాజెక్ట్ చేయనున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి ఈ ఏడాదిలోనే ఏకంగా మూడు సినిమాలో అడియన్స్ ముందుకు రానుంది ఈ వ్యయారి. కింగ్ డమ్ సినిమాలో మేలో రిలీజ్ కానుంది. రామ్ పోతినేనితో చేస్తోన్న సినిమా షూటింగ్ వేగంగా జరుగుతుంది. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే నటిస్తోన్న కాంత మూవీ ఈ ఏడాది చివర్లో విడుదల కానున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాదిలోనే మూడు సినిమాలతో బాక్సాఫీస్ వద్ద సందడి చేయనుంది.

## మోహన్‌లాల్ పూజలపై ముస్లింలు ఆగ్రహం




ఇద్దరు దక్షిణాది సూపర్‌స్టార్లే. చాలామంది వాళ్లిద్దరు ఇండస్ట్రీలో ప్రత్యర్థులని పొరపడుతారు.. కాని ఇద్దరు ఆప్తమిత్రులు మమ్ముటి , మోహన్‌లాల్ ఫ్రెండ్‌షిప్ విషయంలో కొత్త వివాదం తెరపైకి వచ్చింది. అనారోగ్యంతో బాధపడుతున్న మమ్ముట్టి తొందరగా కోలు కోవాలని శబరిమల అయ్యప్ప ఆలయంలో మోహన్‌లాల్ పూజలు చేయడంపై వివాదం రాజుకుంది. శబరిమలలో మోహన్‌లాల్ పూజలు చేసిన వీడియో సామాజిక మాద్యమాల్లో వైరల్‌గా మారడంతో ఆయనపై ముస్లిం సంస్థలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మమ్ముటి ముస్లిం.. ఆయన అసలు పేరు మహ్మద్ కుట్టి.. అలాంటప్పుడు ఆయన వేగంగా కోలుకోవాలని అల్లానే ప్రార్థించాలి .. కాని అయ్యప్పస్వామిని ఎలా మోహన్‌లాల్ వేడుకుంటారని కొన్ని ముస్లిం సంస్థలు ప్రశ్నిస్తున్నాయి. శబరిమలలో మోహన్‌లాల్ ఆయన కోసం ప్రత్యేక పూజలు చేయడాన్ని తప్పుపడుతున్నాయి. వాస్తవానికి చాలామంది అభిమానులు మోహన్‌లాల్ తీరును ప్రశంసించారు. కాని కొంతమంది ఇస్లామిక్ పద్దతులను అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే తనపై విమర్శలు చేస్తున్న వాళ్ల తీరుపై మండిపడ్డారు మోహన్‌లాల్. మమ్ముట్టి తనకు ఆప్తమిత్రుడని , అలాంటప్పుడు ఆయన ఆరోగ్యం కోసం పూజలు చేస్తే ఎలా తప్పు అవుతుందని ప్రశ్నించారు. మమ్ముట్టి అనారోగ్యం నుంచి వేగంగా కోలుకుంటున్నారని తెలిపారు.. మమ్ముట్టి ఆరోగ్యంపై గత కొంతకా లంగా సంచలన వార్తలు వెలుగులోకి వస్తున్నాయి. మమ్ముట్టి క్యాన్సర్‌తో బాధపడు తున్నారని పుకార్లు షికార్లు చేశాయి. అయితే ఈ వార్తలు అవాస్తవమని వివరణ ఇచ్చారు మమ్ముట్టి.. ప్రస్తుతం తాను రంజాన్ ఉపవాస దీక్షలో ఉన్నట్టు స్టేట్‌మెంట్ ఇచ్చారు.

## ఓటీటీలో దుమ్మురేపుతున్న గేమ్‌ఛేంజర్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, కియార అద్వానీ జంటగా నటించిన చిత్రం గేమ్ ఛేంజర్. దిగ్గజ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద భారీ డిజాస్టార్‌ను అందుకుంది. ఆర్‌ఆర్‌ఆర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత రామ్ చరణ్ సినిమా కావడంతో మెగా అభిమానులు భారీ నమ్మకం పెట్టుకున్నారు. అయితే శంకర్ అదే పాత స్టోరీతో ప్రేక్షకుల ముందు రావడంతో భారీ నష్టాన్ని చవి చూసింది. రూ.450 కోట్ల బడ్జెట్‌తో ఈ సినిమా రాగా దాదాపు రూ.150 కోట్ల నష్టం వచ్చినట్లు సమాచారం. అయితే ఈ సినిమా ప్రస్తుతం ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతున్న విషయం తెలిసిందే. తెలుగుతో పాటు తమిళ, కన్నడ భాషల్లో ఈ సినిమా ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది. అయితే తాజాగా ఈ మూవీ హిందీ వెర్షన్‌ని జీ5 ఓటీటీ వేదిక మార్చి 07న విడుదల చేసింది. హిందీ వెర్షన్ ఓటీటీలోకి వచ్చిన తొలిరోజు నుంచే ఈ సినిమా టాప్ టెన్‌లో దూసుకుపోతుంది. ఈ చిత్రం హిందీలో ఇప్పటివరకూ 250 మిలియన్ మినిట్స్‌కు పైగా వ్యూస్ సాధించినట్లు జీ5 ఎక్స్ వేదికగా పంచుకుంది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. రామ్‌నందన్ (రామ్‌చరణ్) విశాఖ కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకుంటాడు. ఇదే సమయంలో అభ్యుదయ పార్టీ నాయకుడు, ముఖ్యమంత్రి సత్యమూర్తి (శ్రీకాంత్) పదవీకాలం మరో ఏడాదిలో ముగుస్తుంది. సత్యమూర్తి కొడుకు బొబ్బిలి మోపిదేవి (ఎస్.జె.సూర్య) ముఖ్యమంత్రి కుర్చీపై కన్నేస్తాడు. తండ్రిని అడ్డుతొలగించి పదవి కోసం ఓ పన్నాగం పన్నుతాడు. సరిగ్గా ఇదే సమయంలో రామ్‌నందన్‌కు సంబంధించిన ఓ రహస్యం బయటపడుతుంది. ఏమిటా రహస్యం..? రామ్‌నందన్‌కు సత్యమూర్తికి వున్న అనుబంధం ఏమిటి..? ఈ కథలో అప్పన్న (రామ్‌చరణ్) ఎవరు? ముఖ్యమంత్రి కుర్చీ కోసం మోపిదేవి చేసిన కుట్రలని రామ్‌నందన్ ఎలా తిప్పికొట్టాడు? ఇవన్నీ తెరపై చూడాలి.

## ఆ అందానికి ఎవరైనా ఫిదా అవ్వాలిందే..!



యంగ్ బ్యూటీ శ్రీలీల గురించి ఎంత చెప్పినా తక్కవే. ఈ నటి తన అందంతో ఎంతో మంది మదిని దోచింది. పెళ్లిసందడి సినిమాతో తెలుగు వెండితెరపైకి అడుగు పెట్టి తన గ్లామర్‌తో ఆకట్టుకుంది. అంతే కాకుండా మొదటి సినిమాతోనే మంచి ఫ్యాన్ బేస్ సొంతం చేసుకుంది ఈ నటి. ఈ మూవీ తర్వాత శ్రీలీలకు వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి. ముఖ్యంగా రవితేజ ధమాక సినిమాతో మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ సినిమాలో ఈ అమ్మడు డ్యాన్స్‌కు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. ఇక ఈ సినిమా తర్వాత శ్రీలీల గుంటూరు కారం, స్కంద, భగవంత్ కేసరి, ఎక్స్ టాఆర్డినరీ బ్యాన్ ఇలా వరస సినిమాలు చేసింది. కానీ ఈ ముద్దుగుమ్మకు అదృష్టం మాత్రం కలిసి రాలేదనే చెప్పాలి. వరసగా ఆఫర్స్ వచ్చినా అవి బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అవ్వడంతో ఒక్కసారిగా శ్రీలీల క్రేజ్ తగ్గిపోయింది. దీంతో అవకాశాలు కూడా అంతగా లేకపోవడంతో ఈ అమ్మడు కాస్త సైలెంట్ అయ్యింది. పుష్ప 2 సినిమాలో కిసక్కీ అంటూ తన డ్యాన్స్ గ్లామర్‌తో తెలుగు అభిమానులను పలకరించిన శ్రీలీల మరోసారి రాబిన్ హుడ్ మూవీ ద్వారా థియేటర్లో సందడి చేయడానికి రెడీ అయిపోయింది. అయితే తాజాగా ఈ సినిమా ప్రమోషన్స్‌లో పాల్గొన్న శ్రీలీల స్కైబ్లూ కలర్ చీరలో కనిపించి స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. ఈ శారీలో ఈ ముద్దుగుమ్మ అందాలను చూస్తే ఎవ్వరైనా సరే ఫిదా అవ్వాల్సిందే. అంతలా తన గ్లామర్‌తో ఆకట్టుకుంది కిసక్కీ బ్యూటీ. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఇక ఈ ఫొటోస్ చూసిన నెటిజన్స్ నీలిరంగు చీరలో చందమామలా చాలా అందంగా ఉన్నావంటూ కామెంట్స్ చేస్తున్నారు.

## మురుగదాస్‌ను ఎత్తుకున్న సల్మాన్, అమీర్‌ఖాన్



ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న టాప్ సెలబ్రిటీల్లో ముందు వరుసలో ఉంటారు బాలీవుడ్ స్టార్ యాక్టర్లు అమీర్ ఖాన్, సల్మాన్‌ఖాన్, కోలీవుడ్ డైరెక్టర్ ఏఆర్ మురుగదాస్. ఈ ముగ్గురూ ప్రస్తుతం తమ తమ ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్నారు. కాగా బిజీ షెడ్యూల్‌తో ఉన్న ఈ ముగ్గురూ ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తే ఎలా ఉంటుంది.. మూవీ లవర్స్, అభిమానులకు మాత్రం విజువల్ ఫీస్టే అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. కాగా ఓ వైపు అమీర్‌ఖాన్ మరోవైపు సల్మాన్ ఖాన్ ఏఆర్ మురుగదాస్‌ను ఎ త్తుకొని చిరునవ్వులు చిందిస్తున్న స్టిల్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. సల్మాన్‌ఖాన్–మురుగదాస్ కాంబోలో వస్తోన్న సికిందర్. ప్రపంచవ్యాప్తంగా 2025 ఈద్ కానుకగా మార్చి 30న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. సికిందర్ ప్రమోషన్స్‌లో భాగంగా ముగ్గురూ ఇలా సందడి చేశారు. ఇప్పుడీ ఫొటో నెట్టింట ట్రెండింగ్ అవుతోంది.

తమ అభిమాన నటీనటులు, దర్శకుడిని ఒకే ఫ్రేమ్‌లో చూసిన ఫాలోవర్లు ఆనందంలో మునిగితేలుతున్నారు. సికిందర్‌లో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. కాజల్ అగర్వాల్ మరో కీ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని నడియా ద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా నిర్మిస్తుండగా.. సత్యరాజ్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. సమాజంలోని అవినీతి, నేరాలకు వ్యతిరేకంగా పోరాడే వ్యక్తి కథ నేపథ్యంలో ఈ సినిమా రాబోతుందని ఇన్‌సైడ్ టాక్.

# క్రీడోదయం

## సన్ రైజర్స్ తో మ్యాచ్ లో అందుబాటులో అవేశ్



లక్నో సూపర్ జెయింట్స్ జట్టు కు శుభవార్త. ఆ జట్టు స్టార్ పేసర్ అవేశ్ ఖాన్ తిరిగి జట్టులోకి చేరనున్నాడు. మోకాలి నొప్పితో బాధపడుతున్న అవేశ్.. తాజాగా బీసీసీఐ నిర్వహించిన ఫిట్ నెస్ టెస్టులో పాస్ అయినట్లు తెలుస్తోంది. దీంతో అతడిని ఐపీఎల్లో ఆడటానికి అనుమతి లభించి ంది. నికార్సైన బౌలర్లు లేక వెలవెలబోతున్న లక్నోకు తాజాగా అవేశ్ తిరిగి రావడం చాలా పెద్ద ప్లస్ పాయింట్. ఐపీఎల్లో ఆడిన విశేష అనుభవం అతని సొంతం. ఇక జాతీయ జట్టు తరపున గత నవంబర్ లో ను బరిలోకి దిగాడు. సౌతాఫ్రికా పర్యటనలో తను ఆడాడు. ఆ తర్వాత గాయంతో బాధపడుతున్నాడు. ఈక్రమంలోనే రంజీ ట్రోఫీలో మధ్యప్రదేశ్ ఆడిన చివరి మ్యాచ్ కు కూడా తను దూరమయ్యాడు. కుడి మోకాలిలో గాయం తిరగ బెట్టడంతో తను క్రికెట్ కు కొంతకాలంగా దూరమయ్యాడు. ప్రస్తుతం తను తిరిగి రావడంతో లక్నో ఊపిరి పీల్చుకున్నట్లు అయింది. మెగావేలంలో లక్నో పిక్ చేసిన చాలామంది ఆటగాళ్లు గాయాలతో బాధపడుతున్నారు. ముఖ్యంగా బౌలర్లు దూరం కావడం పెద్ద మైనస్ పాయింట్ గా మారింది. స్పీడ్ స్టర్ మయాంక్ యాదవ్ మోకాలి గాయంతో బాధ పడుతూ చాలాకాలంగా క్రికెట్ దూరమయ్యాడు. ఈక్రమంలోనే అతనికి కాలి బొటనవేలికి గాయం అయింది. మరో పేసర్ ఆకాశ్ దీప్ ఆస్ట్రేలియా పర్యటనలో గాయపడ్డాడు. వెన్నునొప్పితో సతమతమవుతున్న అతడు, ఇంకా కోలుకోలేదు. మరో పేసర్ మోసిన్ ఖాన్ మోకాలి గాయంతో ఏకంగా ఐపీఎల్ కే దూరమయ్యాడు. అతని స్థానంలో శార్దూల్ ఠాకూర్ ని రీప్లేస్ మెంట్ గా టీమ్ యాజమాన్యం తీసుకుంది. ఇక ఐపీఎల్ ఈ సీజన్ లో లక్నో తొలి మ్యాచ్ లో ఓడిపోయింది. ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచ్ లో వికెట్ తేడాతో పరాజయం పాలైంది. 209 పరుగుల భారీ స్కోరు చేసినప్పటికీ, లక్కు కలిసి రాక ఓడిపోయింది. తమ జట్టులో సరిపడనన్ని బౌలింగ్ వనరులు లేకపోవడంతో ఓటమి చెందామని జట్టు సహాయక కోచ్ లాన్స్ క్లూజనర్ వ్యాఖ్యానించాడు. అవేశ్ రావడంతో జట్టు బౌలింగ్ లైనప్ కాస్త గాడిన పడుతుందని, రీప్లేస్ మెంట్ గా వచ్చిన శార్దూల్ ఆకట్టుకున్నాడని ప్రశంసించాడు. ఢిల్లీపై రెండు వికెట్లతో తను రాణించాడని పేర్కొన్నాడు. ఈనెల 27న సన్ రైజర్స్ హైదరాబాద్ తో హైదరాబాద్ లో లక్నో తలపడుంది. ఈ మ్యాచ్ లో అవేశ్ ఆడే చాన్స్ ఉంది. ఇక అవేశ్ ఎప్పుడు జట్టుతో చేరతాడో అనే దానిపై స్పష్టత లేదు. తొలి మ్యాచ్ లో సన్ బ్యాటింగ్ చూశామని వారిని అడ్డుకోవాలంటే, అటు బౌలర్లు మెరుగ్గా బౌలింగ్ చేయడంతోపాటు, ఇటు బ్యాటర్లు విశేషంగా రాణించాల్సి ఉంటుందని క్లూజనర్ తెలిపాడు. జట్టుకు ప్రధాన బౌలర్లు దూరమైనప్పటికీ, యువ ప్లేయర్లకు ఇది చక్కని అవకాశమని, తమను తాము నిరూపించుకునేందుకు వచ్చిన చాన్స్ ను ఉపయోగించుకోవాలని సూచించాడు.

## ద్రవిడ్ లాగా గంభీర్ ఆ డబ్బును వెనక్కి ఇచ్చేస్తాడా?

### సునీల్ గవాస్కర్ కీలక వ్యాఖ్యలు

ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకున్న భారత జట్టుకు బీసీసీఐ రూ.58 కోట్ల నగదు బహుమతిని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో ఆటగాళ్లు, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌కు చెరో రూ.3 కోట్లు లభిస్తాయి. బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా ప్రకారం.. అసిస్టెంట్ కోచ్‌లు, సహాయక సిబ్బందికి ఒక్కొక్కరికి రూ.50 లక్షలు, బీసీసీఐ అధికారులకు రూ.25 లక్షలు అందుతాయి. అయితే టీ20 ప్రపంచకప్ 2024 గెలిచినప్పుడు అప్పటి ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ తన ప్రైజ్ మనీని వెనక్కి ఇచ్చి సహచరులకు సమంగా పంచాలని కోరారు. ఈ అంశంపై స్పందించిన సునీల్ గవాస్కర్.. మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్ లాగా గౌతమ్ గంభీర్ తన సపోర్టు స్టాఫ్ కు పంచమని డబ్బులు తిరిగి వెనక్కి ఇచ్చేస్తాడా? అని ప్రశ్నించారు. 2024లో టీ20 ప్రపంచకప్ గెలిచిన అనంతరం ద్రవిడ్ తన మిగిలిన సహాయక సిబ్బందితో సమానమైన నగదు బహుమతిని తీసుకున్నాడు. అయితే గంభీర్ ఇంకా అలాంటి ప్రకటన చేయలేదు. "టీ20 ప్రపంచకప్ గెలిచిన అనంతరం టీమిండియాకు బీసీసీఐ నగదు బహుమతిని ప్రకటించింది. అప్పుడు భారత జట్టుకు ప్రధాన కోచ్ గా ఉన్న రాహుల్ ద్రవిడ్ కు ఇతర సిబ్బందితో పోలిస్తే భారీ రివార్డును ప్రకటించింది. కానీ ద్రవిడ్ ఆ మెత్తాన్ని వెనక్కి ఇచ్చేసి సహచరులకు సమానంగా పంచమన్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 విజేతగా టీమిండియా నిలిచిన తర్వాత కూడా బీసీసీఐ రివార్డును ప్రకటించింది. నగదు బహుమతులను ప్రకటించి పక్షం రోజులు అయింది. ప్రస్తుత కోచ్ గౌతమ్ గంభీర్ నుంచి ఎలాంటి ప్రకటన రాలేదు. ఈ విషయంలో ద్రవిడ్ మంచి రోల్ మోడల్ కాదా?" అంటు సునీల్ గవాస్కర్ స్పోర్ట్ స్టార్ కోసం కాలంలో ఇలా రాసుకొచ్చారు. ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకున్నందుకు క్రికెటర్లకు బహుమతులు ఇచ్చినందుకు గవాస్కర్ బీసీసీఐని ప్రశంసించారు. " భారత ఆటగాళఌ ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకున్న తర్వాత టీమిండియాకు, సహాయక సిబ్బంది, సెలక్షన్ కమిటీకి బీసీసీఐ రూ. 58 కోట్ల రూపాయల భారీ విరాళాన్ని ప్రకటించింది. గతేడాది జులైలో ఐసీసీ టీ20 ప్రపంచకప్ గెలిచిన తర్వాత జట్టు, సహాయక సిబ్బంది, సెలెక్టర్లకు రూ.125 కోట్లు ప్రకటించింది. ఆటగాళ్లు సాధించిన విజయాలను అభినందిస్తూ నజరానా ప్రకటించడం అభినందనీయం. ఉదారంగా బహుమతులు ఇవ్వడం అద్భుతం. విజేతల కోసం ఐసీసీ ప్రకటించిన ప్రైజ్ మనీని ఆటగాళ్లు ఉంచుకోవడానికి బీసీసీఐ అనుమతిస్తోంది. ఇలా చేయడం వల్ల ప్రతి ఒక్కరికీ భారీ మొత్తం లభిస్తోంది."అని సునీల్ గవాస్కర్ పేర్కొన్నారు.

## తొలి మ్యాచ్ లో నిరాశ పర్చిన మ్యాక్స్ వెల్



కోట్లాది రూపాయలు పెట్టి కొన్న ఆస్ట్రేలియాకు చెందిన గ్లెన్ మ్యాక్స్ వెల్ తొలి మ్యాచ్ లో పంజాబ్ కింగ్స్ తరపున నిరాశ జనక ప్రదర్శన చేశాడు. గోల్డెన్ డక్ తో అభిమానులను ఉస్సూరుమనిపించాడు. గత సీజన్ లో ఘోరంగా విఫలమై రెప్యుటేషన్ కొల్పోయిన మ్యాక్సీ.. ఈ సీజన్ లో శుభారంభం చేస్తాడనుకుంటే ఫ్లాప్ షో కొనసాగించాడు. సాయి రవికిశోర్ బౌలింగ్ లో తను ఆడిన తొలి బంతినే రివర్స్ స్వీప్ కు ప్రయత్నించి, వికెట్ల ముందు దొరికిపోయాడు. దీంతో గోల్డెన్ డకౌట్ అయ్యాడు. నిజానికి రివ్యూ చేస్తే తను బతికి పోయేవాడే, కానీ శ్రేయస్ సూచన్ తో నేరుగా పెవిలియన్ వైపు వెళ్లిపోయాడు. దీంతో ఐపీఎల్లో ఒక చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. టోర్నీలో అత్యధిక సార్లు డకౌట్ అయిన ప్లేయర్ గా నిలిచాడు. 130 ఇన్నింగ్స్ ఆడిన మ్యాడ్ మ్యాక్స్.. తాజాది కలిపి 19వ సారి డకౌట్ అయ్యాడు. దీంతో ఈ లిస్టులో అందరికంటే ముందు నిలిచాడు. భారత స్టార్ రోహిత్ శర్మ (234 ఇన్నింగ్స్ లో 18), దినేశ్ కార్తీక్ (253 ఇన్నింగ్స్ లో 18), పీయూష్ చావ్లా (92 ఇన్నింగ్స్ లో 16), సునీల్ నరైన్ (111 ఇన్నింగ్స్ లో 16) తర్వాతి స్థానాల్లో నిలిచారు. గతంతో విధ్వంసకరంగా ఆడుతాడని పదుల కోట్లలో తనను కొనుగోలు చేసిన ఫ్రాంచైజీలు.. 2024 సీజన్ ఫ్లాఫ్ షోతో అంతగా తనపై ఆసక్తి చూపించలేదు. దీంతో పంజాబ్ 4.2 కోట్లతో మ్యాక్సీని సొంతం చేసుకుంది. గతంలో కూడా పంజాబ్ తరపున మ్యాక్సీ ఆడాడు. మంగళవారం జరిగిన మ్యాచ్ లో ఆతిథ్య గుజరాత్ జెయింట్స్ పై పంజాబ్ కింగ్స్ 11 పరుగులతో విజయం సాధించింది. అయితే ఈ మ్యాచ్ చివరి దశలో ఇంపాక్ట్ ప్లేయర్ గా బరిలోకి దిగిన బౌలర్ విజయ్ కుమార్ వైశాక్ మ్యాచ్ ను పూర్తిగా టర్న్ చేశాడు. ఆఫ్ సైడ్ వైడ్ యార్కర్ ను టార్గెట్ చేసుకుని పదే పదే బంతులు విసురుతూ, గుజరాత్ బ్యాటర్లను అసహనానికి గురి చేశాడు. దీంతో పరుగుల రాక మందగించడంతో పంజాబ్ మ్యాచ్ లోకి వచ్చింది. తను వేసిన ఫస్ట్ రెండు ఓవర్లలో కేవలం 10 పరుగులు మాత్రమే ఇచ్చి సత్తా చాటాడు. దీంతో ఓడిపోతుందనుకున్న పంజాబ్ మ్యాచ్ ను గెలిచింది. టోర్నీలో చాలాకాలం నుంచి ఆడుతున్నప్పటికీ, సెంచరీ చేయలేదు. 17వ ఓవర్లోనే 90లోకి ప్రవేశించిన శ్రేయస్.. నిస్వార్థపూరిత బ్యాటింగ్ తో జట్టు గెలుపునకు కృషి చేశాడు. అతను కనుక సెంచరీ కోసం చూసి, కొన్ని బంతులు వేస్ట్ చేసినట్లయితే, పంజాబ్ 243 పరుగులు చేసి ఉండకపోయేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. తన తొలి ఐపీఎల్ సెంచరీని జట్టు కోసం త్యాగం చేసి శ్రేయస్ ను పొగుడుతున్నారు. ఏదేమైనా శ్రేయస్ నిజమైన కెప్టెన్స్ ఇన్నింగ్స్ ఆడాడని ప్రశంసిస్తున్నారు. ఈ విజయంతో ఈ సీజన్ లో వరుసగా నమోదైన మూడు ఆతిథ్య జట్ల విజయాల పరంపరకు బ్రేక్ వేసింది. పర్యాటక జట్టుగా గుజరాత్ లో ఆడిన పంజాబ్.. అక్కడ విజయం సాధించింది.

## పదవి విరమణ పొందిన ఎంఈఓ కు మాజీ ఎమ్మెల్యే సన్మానం

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 26/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి మండల విద్యాధి కారి ఏ వెంకటేశం పదవీ విరమణ మహెూ త్సవ కార్యక్రమం బుధవారంఎల్లారెడ్డి పట్ట ణ కేంద్రంలోని ముత్యపు రాఘవులు ఫంక్ష న్ హాల్ లో ఘనంగా నిర్వహించారు ఈ కా ర్యక్రమానికి ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జా జాల సురేందర్ హాజరయ్యారు ఈ సంద ర్భంగా ఆయన పదవీ విరమణ పొందుతు న్న ఏ వెంకటేశంను శాలువాతో ఘనంగాస న్మానించారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సతీష్ కుమార్ సొసైటీ చైర్మన్ ఎగుల నర్సింలు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సాయిలు శ్ర వణ్ కుమార్ ఇమ్రాన్ సాజిద్ తదితరులు పాల్గొన్నారు.



## జపాన్‌లో దేవర సెలబ్రేషన్స్‌లో ఎన్టీఆర్ సందడి



జూనియర్ ఎన్టీఆర్ టైటిల్ రోల్‌లో నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం దేవర. కొరటాల శివ దర్శకత్వం వహించిన ఈ మూవీ రెండు పార్టులుగా తెరకెక్కుతుండగా.. దేవర పార్టు 1 గతేడాది సెప్టెంబర్ 27న థియేటర్లలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలై సూపర్ హిట్ టాక్ తెచ్చుకోవడమే కాకుండా దాదాపు రూ.500 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఇప్పుడు ఇదే సినిమాను జపాన్‌లో విడుదల చేస్తున్నారు మేకర్స్. ఎన్టీఆర్ గత చిత్రాలకు జపాన్‌లో మంచి క్రేజ్ ఉందన్న విషయం తెలిసిందే. ఇప్పటికే అక్కడ విడుదలైన బాద్‌షాతో పాటు ఆర్ఆర్ఆర్ చిత్రాలు మంచి కలెక్షన్లు సాధించాయి. ఈ నేపథ్యంలోనే దేవర సినిమాను జపాన్‌లో మార్చి 28న గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా జపాన్‌కి వెళ్లిన ఎన్టీఆర్ దర్శకుడు కొరటాల శివ.. జపాన్ అభిమానులను కలవడంతో పాటు అక్కడి స్థానిక మీడియాలలో దేవర ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నారు. అయితే జపాన్ ప్రజల ప్రేమకు ఫిదా అయిన తారక్ తాజాగా వారితో ఉన్న ఒక వీడియోను ఎక్స్ వేదికగా పంచుకున్నాడు. మీ ప్రేమతో నా మనసు నిండిపోయింది. జపనీస్ ప్రేక్షకులు మార్చి 28 నుండి సినిమా హాళ్లలో "దేవర"ని అనుభవించడానికి నేను వేచి ఉండలేను అంటూ రాసుకోచ్చాడు.

## ప్రస్తుతం ఆమె కోటుకుంటున్నారు

### భార్య హెల్త్‌పై అప్‌డేట్ చెప్పిన సోనూసూద్



బాలీవుడ్ స్టార్ నటుడు, రియల్ హీరో సోనూ సూద్ భార్య సోనాలి సూద్ రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. ప్రస్తుతం నాగ్‌పూర్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో తన భార్య సోనాలిసూద్ ఆరోగ్యంపై సోనూసూద్ తాజాగా స్పందించారు. ఈ మేరకు హెల్త్ అప్‌డేట్ ఇచ్చారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన తన భార్య, మరో ఇద్దరు కుటుంబ సభ్యులు కోలుకుంటున్నట్లు చెప్పారు. వాళ్లు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థించిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా సోనూసూద్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. కాగా, సోనాలి సూద్ తన సోదరి, సోదరి కుమారుడితో కలిసి సోమవారం రాత్రి కారులో ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో ముంబై నాగ్‌పూర్ సమృద్ధి హైవేపై వీరి కారు ట్రక్కును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సోనాలి, ఆమె సోదరి కుమారుడికి తీవ్రంగా గాయాలయ్యాయి. ఆమె సోదరి మాత్రం స్వల్ప గాయాలతో బయటపడ్డారు. సోనాలి, ఆమె సోదరి కుమారుడు ప్రస్తుతం నాగ్‌పూర్‌లోని మ్యాక్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాదంలో వారి కారు పూర్తిగా దెబ్బతిన్నది.

## రెండు చేతులతో బౌలింగ్ చేస్తున్న కమిందు మెండీస్

ఐపీఎల్ 2025లో తొలి మ్యాచ్?లో భారీ విజయంతో సన్ రైజర్స్ హైదరాబాద్ జోరు మీదుంది. అదే ఉత్సాహంతో మార్చి 27న ఉప్పల్ వేదికగా లఖ్?నవూతో జరగనున్న మ్యాచ్ కోసం సిద్ధమవుతోంది. ఈ క్రమంలో సన్?రైజర్స్? ప్రాక్టీస్ కూడా షురూ చేసేసింది. రెండో మ్యాచ్?లోనూ విజయమే లక్ష్యంగా బరిలోకి దిగనుంది. అయితే సన్?రైజర్స్ ప్లేయర్ల ప్రాక్టీస్ సెషన్?లో ఓ ఆల్?రౌండర్? స్పెషల్ టాలెంట్?తో ఆకట్టుకున్నాడు.సన్?రైజర్స్ ఆల్?రౌండర్ కమిందు మెండీస్ తన మల్టీటాలెంట్?తో స్పెషల్ అట్రాక్షన్?గా నిలిచాడు. సాధారణంగా కుడి చేతితో బౌలింగ్? చేసే కమిందు ప్రాక్టీస్? సెషన్?లో రెండు చేతులతోనూ స్పిన్ బౌలింగ్ చేస్తూ ఆకట్టుకున్నాడు. అతడు రెండు చేతులతో బౌలింగ్ ప్రాక్టీస్ చేస్తున్న వీడియోను సన్?రైజర్స్? తమ అధికారక సోషల్ మీడియా అకౌంట్? ఎక్స్?లో పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ వీడియో వైరల్?గా మారింది. ఈ వీడియో చూసిన అభిమానులు 'కమిందు టాలెంట్ సూపర్', 'రెండో మ్యాచ్?లో ఛాన్స్ ఇవ్వండి' అంటూ కామెంట్లు పెడుతున్నారు. కాగా, శ్రీలంక ఆటగాడు కమిందు మెండిస్?ను గతేడాది జరిగిన మెగావేలంలో సన్?రైజర్స్? రూ.75లక్షలకు దక్కించుకుంది. అతడికి ఇదే తొలి ఐపీఎల్ సీజన్. 26 ఏళ్ల కమిందు శ్రీలంక తరపున 23 టీ20ల్లో ప్రాతినిధ్యం వహించాడు. అందులో 381 పరుగులు, 2 వికెట్లు పడగొట్టాడు. ఇక లంక ప్రీమియర్ లీగ్?లో(ఎల్ పీఎల్) 39 మ్యాచ్‌ల్లో 782 రన్స్ బాదాడు. బ్యాటింగ్?లో ఐదు అర్ధ సెంచరీ చేయగా, బౌలింగ్ లో 8 వికెట్లు తీశాడు.టైటిల్ ఫేవరెట్ జట్లలో ఒకటి?గా బరిలో దిగిన సన్ రైజర్స్ మార్చి 23న రాజస్థాన్ రాయల్స్?తో తలపడింది. ఆ మ్యాచ్?లో తొలుత బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ ఐపీఎల్ చరిత్రలో రెండో అత్యధిక స్కోరు(286) చేసింది. ఇషాన్ కిషన్ సెంచరీతో చెలరేగాడు. 47 బంతుల్లో 106 పరుగులు బాదాడు. ఓపెనర్ హెడ్ (67) రాణించాడు. నితీశ్ కుమార్ రెడ్డి (30), క్లాసెన్ (34) ఫర్వాలేదనిపించారు. 287 పరుగుల లక్ష్యఛేదనకు దిగిన రాజస్థాన్ నిర్ణీత ఓవర్లలో 242 పరుగుల మాత్రమే చేయగలిగింది. 44 పరుగుల తేడాతో ఓడిపోయింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609